

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 235 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, నవంబర్, 28, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## ఇథనాల్ పరిశ్రమ పనుల నిలిపివేతకు ఆదేశాలు



నిర్మల్, నవంబర్ 27 ఇథనాల్ పరిశ్రమ రద్దు డిమాండ్‌కు ప్రభుత్వం స్పందించింది. రైతుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం దిగి వచ్చింది. తక్షణమే పనులు నిలిపివేయాలపి జిల్లా కలెక్టర్ అభినవ్ సంబంధిత అధికారులను, పరిశ్రమ యాజ మాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. ఇథనాల్ పరిశ్రమ వల్ల తమ పంట భూములు పనికిరాకుండా పోతాయని, గ్రామస్థులు అనారోగ్యం బారిన పడుతా రని ఆందోళన వ్యక్తం చేస్తూ నాలుగు గ్రామాలకు చెందిన వేలాది మంది రైతులు ఆందోళన నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా నిన్నటి నుంచి ప్రారంభిం చిన మహాధర్నా ఉద్రిక్త పరిస్థితులకు దారితీయడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. నిన్న రైతుల వద్దకు చర్చలకు వెళ్లిన ఆర్డీవోను రైతులు నిర్బందించడంతో పాటు వాహనాన్ని దహనం చేయడంతో సమస్య మరింత జఠిలం అయ్యింది. దీంతో కొంతమంది రైతులను పోలీసులు అరెస్టు చేయడంతో బుధవారం జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహించారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో పోలీసులపైకి ఆందో ళనకారులు రాళ్లురువ్వారు. పరిస్థితి తీవ్రరూపం దాలుస్తుండడంతో కలెక్టర్ అభినవ్ గ్రామస్థులతో చర్చలు జరిపారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు వారికి వివరించారు. పరిశ్రమ పనులు నిలిపి వేయాల్సిందిగా తాజాగా ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

## కనీవినీ ఎరుగని రీతిలో

# ఫ్యూచర్ సిటీ

### తెలంగాణకు ఫ్యూచర్ ప్లాన్..!



- రేవంత్ సర్కార్ వేగవంతమైన అడుగులు
- మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తున్న ప్రభుత్వం
- హైదరాబాద్ దిశ మార్చేలా ఆలోచనలు
- హైవేలలో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్
- మెట్రో రెండోదశ పనులకు ఆమోదం

హైదరాబాద్,నవంబర్,27, తెలంగాణ పత్రిక : తెలంగాణ అభివృద్ధిని స్పీడప్ చేసేందుకు రేవంత్ హయాంలోని ప్రజా ప్రభుత్వం వేగవంతమైన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ 2050 పేరిట మాస్టర్ ప్లాన్ రూపొం దిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యలను తొలగించేందుకు 2,232 కోట్లతో రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్, ?1,580 కోట్లతో నాగ్‌పూర్ నేషనల్ హైవేపై డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు



సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. ముఖ్యంగా మెహిదీపట్నం వద్ద స్కైవాక్ నిర్మాణానికి రక్షణ శాఖ పర్మిషన్ తెప్పించడం పెద్ద విజయంగా సీఎంవో పేర్కొంది. మెట్రో రెండో దశకు ఆమోదం..: 24,237 కోట్లతో మెట్రో సెకండ్ పేజ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నగరం చుట్టూ ?18 వేల కోట్లతో ఆర్ఆర్ఆర్ (ఔటర్ రింగ్ రోడ్డు) నిర్మించనున్నారు. హెచ్‌సీఐటీఐ ప్రాజెక్టులో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్ల నిర్మాణానికి 8,996 కోట్లతో ప్రపోజల్స్ సిద్ధంచేసి 596 కోట్ల అంచనాలతో వరదనీటి కాల్వలను, కూడళ్లలో వర్షపు నీరు నిలవకుండా భూగర్భబావులను ఏర్పాటు చేస్తున్నారు.

## అది కేటీఆర్ ప్రాజెక్టు...

- తలసాని కొడుకు పరిశ్రమే
- ఇథనాల్ ప్రాజెక్టుపై టీపీసీసీ చీఫ్
- ఇథనాల్ పరిశ్రమకు పర్మిషన్ ఇచ్చిందే
- బీఆర్ఎస్ పార్టీ అన్న టీపీసీసీ చీఫ్
- ఇప్పుడేమీ తెలియనట్లు రైతులను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం
- నిర్మల్ ప్రజలు నిజాలు తెలుసుకోవాలనివిజ్ఞప్తి



హైదరాబాద్,నవంబర్,27, తెలంగాణ పత్రిక : నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లోని ఇథనాల్ పరిశ్రమ కేటీఆర్ ప్రాజెక్టు అని, ఆయనతో ఉన్న సంబంధాలతోనే తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు సాయికిరణ్ డైరెక్టర్‌గా ఉన్న కంపెనీకి అనుమతులు ఇచ్చారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఇథనాల్ పరిశ్రమకు పర్మిషన్ ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ యేనని... ఇప్పుడు ఏమీ తెలియనట్లుగా నటిస్తూ ఆ పార్టీయే రైతులు రెచ్చగొ డుతోందని విమర్శించారు. బుధవారం నాడు గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... ఇథనాల్ పరిశ్రమ విషయంలో మాట్లాడటానికి కేటీఆర్‌కు సిగ్గుండాలని విమర్శించారు. వారి హయాంలోనే ఈ పరిశ్రమకు అనుమతులు ఇచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.
ఈ విషయాన్ని రైతుల మధ్యనే తేల్చుకునేందుకు సిద్ధమా? అని సవాల్ చేశారు. తమ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదన్నారు. నిర్మల్ ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని... బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మవద్దని కోరారు. దిలావర్‌పూర్‌లో పరిస్థితులను పరిశీలించాకే ఇథనాల్ పరిశ్రమ విషయంలో ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.



### సీఎం పదవి దక్కకపోతే..

# ప్లాన్ బీ..?

### ప్రయత్నాలు ముమ్మరం చేసిన షిండే వర్గం

ముంబై, నవంబర్ 27 : మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నది ఇంకా తేలలేదు. నాలుగు రోజులుగా ఈ అంశంపై తీవ్రంగా చర్చ నడుస్తోంది. గత శాసనసభ గడువు మంగళవారంతో ముగిసినప్ప టికీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై మహారాష్ట్రలో ఇంకా స్పష్టత రాలేదు. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టాలన్నదానిపై సందిగ్ధత కొన సాగుతోంది. ఓవైపు బీజేపీ అత్యధిక సీట్లు గెలుచుకున్న నేపథ్యంలో తమ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్‌కు ముఖ్యమంత్రి పదవిని అప్పగించాలని ఆ పార్టీ నేతలు కోరుతున్నారు. మరోవైపు.. షిండే నాయకత్వంలోనే ఈ ఎన్నికల్లో తమ కూటమి గెలుపొందినందున ఏక్‌నాథ్ షిండేనే ముఖ్యమంత్రిగా కొనసాగించాలని శివసేన కార్యకర్తలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆసక్తికర విషయం ఒకటి ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. సీఎం పదవి దక్కని పక్షంలో షిండే వర్గం ప్లాబ్-బీని సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. ఏక్‌నాథ్ షిండేని ముఖ్యమంత్రిని చేయకపోతే.. హోంశాఖ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసినట్లు సమాచారం. మంగళవారం అర్ధరాత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో షిండే వర్గం నేతలు జరిపిన సమావేశంలో ఈ డిమాండ్‌ను ప్రస్తావించినట్లు తెలిసింది.



## చనిపోతే గానీ

# స్పందించరా..?

### పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై

## హైకోర్టు ఆగ్రహం





హైదరాబాద్,నవంబర్,27, తెలంగాణ పత్రిక: నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా.. ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందుకని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే అధికారులు పని చేస్తారా? అని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది. అధికారులకు కూడా పిలున్నారని.. మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు.

## అదానీని అరెస్టు చేయాలి.. రాహుల్



న్యూఢిల్లీ,నవంబర్,27: అమెరికాలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత వ్యాపారవేత్త గౌతమ్ అదానీని అరెస్టు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం డిమాండు చేశారు. అదానీని కేంద్రం కాపాడుతోందని ఆయన ఆరోపించారు. పార్లమెంట్ వెలుపల ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్న చిన్న కేసులలోనే వేలాదిమంది పౌరులు దేశంలో అరెస్టు అవుతుంటే అదానీ ఎందుకు జైలుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. అవినీతి కేసులో అమెరికా అధికారులు కోర్టులో దాఖలు చేసిన అభియోగాలలో అమెరికా ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్(ఎఫ్‌సిపిఎ) ఉల్లంఘనలకు పాల్పడినట్లు గౌతమ్ అదానీ, ఆయన సోదరుని కుమారుడు సాగర్ అదానీలపై అభియోగాలు లేవని అదానీ గ్రూపు ప్రకటించిన కొన్ని గంటలకే రాహుల్ నుంచి ఈ డిమాండు రావడం గమనార్హం.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో..

## బెయిల్ కోసం పోలీసుల విశ్వ ప్రయత్నాలు!

న్యూఢిల్లీ, నవంబర్ 27 : తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపిందో అందరికీ తెలిసిందే. ఈ కేసు లో అరెస్ట్ అయిన పోలీసు అధికా రులు బెయిల్ కోసం విశ్వప్రయ త్నాలు చేస్తున్నారు. అయితే వారి కి ప్రతీసారీ నిరాశే మిగులుతోం ది. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీస్ అధికారి తిరుపతన్న తనకు బెయిల్ మంజూరు చేయా లని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం అదనపు ఎస్పీ తిరుపతన్న సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమయం కోరింది.

## కేంద్ర పథకాల అమలుపై

# దృష్టిపెట్టండి..

### టి.బిజెపినేతలకు మోడీ దిశానిర్దేశం



న్యూఢిల్లీ,నవంబర్,27: కేంద్ర పథకాలు సమగ్రంగా అమలు చేసేలా పని చేయాలని టీ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు ప్రధాని నరేంద్ర మోడీ దిశానిర్దేశం చేశారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి (%ఖఙంష్ట్రుఱ =వఃుఎ%) చెప్పారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వచ్చేలా సమిష్టిగా కష్టపడి పని చేయాలని సూచించారన్నారు. బుధవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ తో తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. అనంతరం ఈ సమావేశం వివరాలను కిషన్ రెడ్డి మీడియాకు వివరించారు. రాష్ట్రంలో కేంద్ర పథకాల అమలు తీరుపై ప్రధాని ఆరా తీసినట్లు చెప్పారు. ఆరు గ్యారెంటీలతో పాటు అనేక సబ్ గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయడంలో విఫలం అయిందని విమర్శించారు.

# నిబంధనల ప్రకారం పీఎం విశ్వకర్మ అందించాలి

## ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ -27:**అర్హులకు నిబంధనల ప్రకారం పీఎం విశ్వకర్మ అందించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఎంపీడీఓలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసిన వారి అప్లికేషన్, డిక్లరేషన్, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు ఇతర వివరాల ప్రింట్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జీఎం ఇండస్ట్రీస్ కు పంపించాలని ఆదేశించారు. దరఖాస్తుల స్క్రూటినీ, ఇతర అంశాలు ఆన్లైన్ లో నమోదు చేసే విషయమై ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ఆయా శాఖల అధికారులను సంప్రదించాలని సూచించారు. మండలాలు.. మున్సిపాలిటీల వారీగా దరఖాస్తులు..సిరిసిల్ల మున్సిపాలిటీలో 101, వేములవాడ మున్సిపాలిటీ లో 72, బోయినపల్లి మండలం లో 178, చందుర్తి మండలంలో 232, ఇల్లంతకుంట మండలంలో 667, గంభీరావుపేట మండలంలో 185, కోనరావుపేట మండలంలో 347, ముస్తాబాద్ మండలంలో 166, రుద్రంగి మండలంలో 61, తంగళ్లపల్లి మండలంలో 372, వీర్నపల్లి మండలంలో 168, వేములవాడ రూరల్ మండలం 38,



వేములవాడ అర్బన్ మండలం 237, ఎల్లారెడ్డిపేట మండలం నుంచి 274 దరఖాస్తులు ఆన్లైన్ అయ్యాయి. ఇక్కడ డీఆర్డీఓ శేషాద్రి, ఇండస్ట్రీస్ ఏడీ భారతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, ఎల్డీఎం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు జీతాలు ఇవ్వండి

## జీతాలు రాక ఇబ్బందుల్లో 1962 సంచార పశు వైద్య వాహన సిబ్బంది. వేతనాలు విడుదల చేయాలని వేడుకోలు..

ఏటూరునాగారం నవంబర్27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:మాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో అని జీతాలు రాని సంచార వైద్యులు, వాహన సిబ్బంది వేడుకుంటున్నారు. సంచార పశు వైద్యశాల డాక్టర్ అనూష మాట్లాడుతూ పాడి సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచార పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు ,సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాము అన్నారు. గత ప్రభుత్వం 2017 లో పశువులకు వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. 1962 సంచార పశు వైద్య వాహనం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో గ్రామాల్లో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం గత ఏడాది 1962 వాహనాలకు ప్రత్యేకబడ్జెట్కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడింది ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాము. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదు.



1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల కొరత నివారించి సిబ్బందికి సక్రమంగా వేతనాలు చెల్లించాలని మేము కోరుచున్నాము. 2017 వ సంవత్సరం నుండి ఇంతవరకు ఎలాంటి ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వలేదని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా మాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు కోరారు. పారవేట్ ధనుంజయ్ మాట్లాడుతూ సకాలంలో జీతాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు. వీరితోపాటు కెప్టెన్ రవితేజ, హెల్పర్ శ్యామ్ లు పాల్గొన్నారు.

# బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

## -లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన ప్రైవేట్ హాస్టల్ సభ్యులు
## -హాస్టల్ సభ్యులకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటాం
## -ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)** హన్మకొండ హంటర్ రోడ్ లోని ఎస్ఆర్ఆర్ బాయ్స్ హాస్టల్ యజమాని రవీందర్ కుమారుడు కిడ్నీ ఇన్ఫెక్షన్ వలన ఆపరేషన్ చెయ్యడానికి డబ్బులకు ఇబ్బంది పడుతుండగా హాస్పిటల్ ఖర్చుల కోసం నగరంలోని ప్రవేట్ హాస్టల్ సభ్యుల తరుపున బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పొలిటికల్ వైబ్స్ టివి సీఈఓ పుప్పాల రజనీకాంత్ ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వడం జరిగిందని ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రవీందర్ హంటర్ రోడ్ లో ఒక చిన్న ప్రవేట్ బాయ్స్ హాస్టల్ పెట్టుకొని జీవనం గడుపుతుండగా అతని కుమారునికి గతంలో కిడ్నీ ఆపరేషన్ చెయ్యగా 4 లక్షల రూపాయలు ఖర్చు అయ్యిందని, ఇప్పుడు మరొక ఆపరేషన్ అవసరం ఉండగా దానికి 3 లక్షల ఖర్చు అవ్వుతుందని చెప్పగా ఈ విషయం పైన స్పందించి నగరంలోని ప్రైవేట్ హాస్టల్ సభ్యుల ద్వారా రూ. 90 వేలు ఆర్థిక సహాయం చెయ్యగా, కూడా మాజీ చైర్మన్, మాస్టర్జీ విద్య సంస్థల చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ రూ. 10 వేలు ఆర్థిక సహాయం చెయ్యగా.., మొత్తంగా వచ్చిన రూ. ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వడం జరిగిందని ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచగిరి రతన్ కుమార్, గొర్రె కృష్ణ, కురిమిళ్ల శ్రీనివాస్, కూడికండ్ల భాస్కర్, మధుసూదన్ రాజ్, మనోహర్, బోయిన చంద్రమౌళి, చిరంజీవి, మోడం కవిత, రోజా, లక్ష్మి యాదవ్, దివ్య పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి అత్యున్నత స్థాయికి రావాలి.ట్రైనీ ఐపీఎస్ ఐఏఎస్ అధికారులు

## కేజీబీవీ విద్యార్థినులు ఇంగ్లీష్ మాధ్యమంలో పట్టు సాధించాలి.

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 28** మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం కేంద్రంలో కేంద్ర ట్రేని ఐపీఎస్ ఐఏఎస్ అధికారుల బృందం నిన్న మండల కేంద్రంలోని పలు రెవెన్యూ కార్యాలయల తోపాటు కస్తూరిబా గాంధీ స్కూల్ ను సందర్శించారు. అక్కడ పదవ తరగతి విద్యార్థులతో కాసేపు వాళ్ళ అనుభవాలు చదువు స్థాయిని పరీక్షించారు. అయితే గొప్ప గొప్ప చదువులు చదవడానికి డబ్బులు ఏ అవసరం లేదని చిన్నప్పటినుంచి ఒక కసి పట్టుదల తో చదివి అత్యున్నత స్థాయికి రావచ్చని ట్రైనీ అధికారులు విద్యార్థినిలకు తెలియజేశారు. అలాగే వారికున్న సమస్యలను కూడా తెలుసుకున్నారు. స్కూల్లో ఇంగ్లీష్ మాధ్యమంపై చాలా వెనుకబడి ఉన్నారని ఆంగ్ల సబ్జెక్టులో గ్రామర్ తో పాటు టెన్స్ ప్రిపోజిషన్స్ కూడా నేర్చుకుని అత్యున్నత స్థాయికి ఎదగాలంటే మాతృభాషతోపాటు ఆంగ్ల లాంగ్వేజ్ కూడ చదవడం మాట్లాడడం నేర్చుకోవాలని ఆంగ్ల మాధ్యమం వస్తే ప్రపంచంలో ఏ మూలకైనా వెళ్లి అత్యున్నత స్థాయిలో నిలబడే సత్తా వస్తుందని తెలియజేశారు. ఉపాధ్యాయురాల్లో కూడా ఆంగ్ల మధ్యమాన్ని ఇంప్రూవ్మెంట్ చేయాలని ఉపాధ్యాయురాలాకు తెలియజేశారు. స్కూల్లో ఉన్న సమస్యలను కూడా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఏమైనా పొరపాట్లు ఉంటే పోషక విలువలతో పాటు విద్యార్థులకు అందవలసిన ప్రతి ఫలాలు తప్పకుండా విద్యార్థులకు దక్కాలని వాటిని అడిగే హక్కు





ప్రతి విద్యార్థిని పై ఉందని తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని అలాగే ఎమ్మార్వో కార్యాలయాన్ని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. మండల ఎమ్మార్వో మరియు మండల ఎంఈఓ ఎంపీడీవో నవాబుపేట గ్రామపంచాయతీ సెక్రటరీలు కేంద్ర ట్రైన్ అధికారులకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చలతో స్వాగతం పలికి వారికి అల్పాహారం అందజేసి వీడ్కోలు పలికారు.

# చేతులమీదుగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కి ఘన సన్మానం

**మంగపేట,నవంబర్,27(తెలంగాణ పత్రిక)**ఏఎస్ఐఏ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు చేస్తున్నటువంటి సేవలను గుర్తించి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కి డాక్టరేట్ పట్టా మరియు భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డ్ వచ్చిన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటిసరఫరా స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి సీతక్క జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మరియు వారి బృందాన్ని అభినందించి వారికి సన్మానం చేశారు అంతేకాకుండా జ్వాలా ట్రస్ట్ ఇంకా మరెన్నో సేవాకారిక్రమాలు చేయాలని దానికి సంబంధించి మా సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ డాక్టరేట్ తీసుకోవడం ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని సీతక్క చేతులమీదుగా సన్మానం పొందడం చాలా ఆనందంగా ఉందని జ్వాలా ట్రస్ట్ కి సహకరించిన వారందరికి పేరుపేరునా శిరసు వంచి పాదాభివందనం తెలియజేస్తు ఈ డాక్టరేట్ ఈ అవార్డ్ మాకు ఇంకా బాధ్యత పెంచింది అని మమ్మల్ని ఎంతగానో ఆదరించి మాపై నమ్మకం తో సహాయం చేసి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చి ముందుకు నడిపించిన అందరికీ మరియు ముఖ్యంగా పాత్రికేయులకు ఎలక్ట్రానిక్ మీడియా



ప్రింట్ మీడియా వారికి అన్ని డిపార్ట్మెంట్ అధికారులకు అన్ని పార్టీల నాయకులకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు మీ అందరిని ఎప్పటికి మర్చిపోమని ఇక ముందు కూడా మాకు ఎల్లవేళలా తోడు ఉండాలని ఒక కుటుంబంలా కలిసిమెలిసి మాతో ఇలాగే ప్రయాణం చేయాలని ఆపదలో ఉన్నవారికి మన జ్వాలా ట్రస్ట్ తరుపున ఎంతోమంది కి సహాయం అందించాలని కోరారు ఈ కారిక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు జిల్లా మండల నాయకులు అంబేద్కర్ సంగం నాయకులు మండల పెద్దలు జ్వాలా ట్రస్ట్ బృందం పాల్గొన్నారు

# ఎంపి రవిచంద్ర-రూ.10 లక్షలు మంజూరు..

## ఇనుగుర్తి లో సిసి రోడ్డు పనులు ప్రారంభం..

**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి : నవంబర్ 27** ఎం పి వద్దిరాజు రవిచంద్ర మంజూరు చేసిన రూ. 10లక్షలతో మండల కేంద్రం ఇనుగుర్తిలో సీసీ రోడ్డు పనులు పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్ తో కలిసి గాయత్రి వద్దిరాజు దేవేందర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేందర్,వెంకన్న గౌడ్ మాట్లాడుతూ.. మండల కేంద్రం ఇనుగుర్తి నుంచి అన్నారం వెళ్లే ఈ మార్గంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడంతో వాహనాలకు ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఎంపీ రవిచంద్ర ఇనుగుర్తితమ నిధులు కేటాయించి పనులు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పి ఆర్ డిఇ రాంబాబు,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, బి ఆర్ఎస్ గ్రామ అధ్యక్ష



ప్రధాన కార్యదర్శులు బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న గౌడ,ఉమ్మగానిమల్లయ్య,సత్తూరుయాదగిరి,గుగులోత్ భోజ్య నాయక్,కొట్టం రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లపై ఆరోపణలు నిరాధారాలు

**ములుగు నవంబర్27 తెలంగాణ పత్రిక (ములుగు జిల్లా జిల్లా ప్రతినిధి )**సుప్రీం కోర్టుమంగళవారం సుప్రీం కోర్టు భారత ఎన్నికల ప్రక్రియలో మళ్ళీ పేపర్ బ్యాలెట్వ్యవస్థనుప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్ను తోసిపుచ్చింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల పనితీరుపై పిటిషనర్ డాక్టర్ కౌల్ చేసిన వాదనల్లో ఎటువంటి వాస్తవాలు లేవని న్యాయస్థానం పేర్కొంది. న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, పీ.బీ. వరాలేల నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. తీర్పులో, “పొలిటికల్ పార్టీలు ఈవిఎంలపై విజయం సాధించినప్పుడు ఎలాంటి అభ్యంతరాలు లేవని, ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ ఇవిఎంలు తారుమారైనట్లు ఆరోపణలు వస్తాయన్నారు. చంద్రబాబు నాయుడు ఓడినప్పుడు ఈవిఎంలు తారుమారయ్యాయని అన్నారు. ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి ఓడినప్పుడు, అదే ఆరోపణలు చేస్తున్నారని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, రాజకీయ పార్టీలు ఈవిఎంలపై ఎటువంటి అభ్యంతరాలు లేనప్పుడు, పిటిషనర్కు



మాత్రమే సమస్య ఉందని న్యాయమూర్తి విక్రమ్ నాథ్ వ్యాఖ్యానించారు. సుప్రీం కోర్టు తుది నిర్ణయంగా పేపర్ బ్యాలెట్ వ్యవస్థను తిరిగి ప్రవేశపెట్టాలని చేసిన అభ్యర్థనను తిరస్కరించింది.

# రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు అర్హత సాధించిన గిరిజన గురుకుల బాలికలు

**పాలకుర్తి : నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)**పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల కళాశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు జనగామ జిల్లాలోని ధర్మకంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మినీ యూత్ జిల్లాస్థాయి టెన్నిస్ వాలీబాల్ ఆటల పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలకు హరిత సాధించారు, జిల్లా సెక్రెటరీ మోహన్ ధర్మాకంచ జడ్పీహెచ్ఎస్ పీడీ మరియు, ప్రిన్సిపల్ గల ఆధ్వర్యంలో, జరిగిన టెన్నిస్- వాలీబాల్ పోటీల్లో గురుకుల విద్యార్థులు, నవీన, నికిత, వెన్నెల, ఆరాధ్య, లక్ష్మీప్రసన్న, సాత్విక, ఐశ్వర్య, శివాని, మరియు వనిత, రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్,



పిఈటి సుస్మిత ఉపాధ్యాయ బృందం, ఎన్నికైన విద్యార్థులను అభినందించారు

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**ముస్తాబాద్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)**ముస్తాబాద్ మండల్ చీకోడ్ గ్రామంలో కాంపెల్లి అనిత, కీర్తి శే “లు కాంపెల్లి రాజు ద్వితీయ పుత్రిక శ్వేత, నిరుపేద కుటుంబం వివాహానికి చీకోడ్ గ్రామానికి చెందిన యువకులు కేటీఆర్ సేన మండల ఉపాధ్యక్షులు కరెడ్ల మల్లారెడ్డి , ఆరెపెల్లి విష్ణు మూర్తి , గారుదాసు వేణు, పిట్ల నర్సింలు, కోటగిరి సతీష్, కంచర్ల నాగరాజు గౌడ్ , చిన్ని రవీందర్ రెడ్డి,గున్నాల వెంకట్ స్వామిగౌడ్ , గున్నాల గణేష్ గౌడ్, ఎంపీటీసీ పడిగె ఆంజనేయులు, మా వంతు సహాయంగా అని ముందుకు వచ్చి వారికి తోసినంత 8000 రూపాయలను ఆర్థిక సహాయం చేయడం జరిగింది.. మరియు పడిగె మల్లయ్య 25 కిలోలు ల బియ్యం వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లె రఘుపతి, గున్నాల



కార్తీక్ గౌడ్, పాల్గొనడం జరిగింది.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిందే..

## టీఎస్-యుటిఎఫ్

**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు : నవంబర్ 27** సుప్రీం కోర్ట్ తీర్పు మేరకు సమాన పనికి సమానవేతనం ఇవ్వాల్సిందేనని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ పిలుపుమేరకు బుధవారం నెల్లికుదురు కస్తూరిబాలో భోజనం విరామ సమయంలో ఈ మేరకు నిరసన లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. దశాబ్ద కాలంగా ఉద్యోగులు వెట్టిచాకిరి కి గురవుతున్నారన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, కేర్ టేకర్లను నియమించి ఒత్తిడి తగ్గించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న, ప్రిన్సిపాల్ సుమలత,మండల అధ్యక్ష, కార్యదర్శులు రంజిత్ కుమార్,జనార్దన్ నాయకులు నరేందర్,భాస్కర్,



యుగేందర్ టీచర్స్ రమ శోభారాణి సరోజ వినోద సుమతి వనిత స్వరూప జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ షూటింగ్ బాల్ పోటీలకు జగన్..

## అభినందించిన నెల్లికుదురు హెచ్ఎం రవి..

**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 27**నెల్లికుదురు జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి భూక్య జగన్ నేషనల్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మిట్లకోలు రవి బుధవారంతెలిపారు. బీహార్ రాష్ట్ర బుద్ధగయ లో నవంబర్ 29 నుండి డిసెంబర్ 2 వరకు జరిగే జాతీయస్థాయి పోటీలలో జగన్ ఆడుతారన్నారు. సెప్టెంబర్ 18 న కరీంనగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో నజగన్ అసాధారణ ప్రతిభ కనబరిచి జాతీయ నేషనల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. దీంతో హెచ్ఎం,ఎఎపిసి చైర్మన్ పొన్నం మమత,ఇన్చార్జి హెచ్ఎం జలగం శ్రీను,వ్యాయామ ఉపాధ్యాయులు చెడుపల్లి ఐలయ్య సెక్రటరీ



శ్రీనివాస్, టీచర్స్ బృందం జగన్ ను అభినందించారు.

తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# పేదరికాన్ని గణించడం ఇలానా?

పేదరికం' అని వాళ్ళు పరిగణించేదానిని అంచనా కట్టే పనిలో అనేక అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడు మునిగివున్నాయి. కొంత కాలం వరకూ ఈ పని ప్రపంచ బ్యాంక్ చూసేది. ఇప్పుడు ఐరాస అభివృద్ధి ప్రాజెక్టు, హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ అనే ఆక్స్‌ఫర్డ్ సంస్థ ఆ పనిలో ఉన్నాయి. ఇవేవీ వాస్తవంగా పేదరికాన్ని అంచనా కట్టే లక్ష్యంతో లేవు. నయా ఉదారవాదాన్ని అందంగా చిత్రించే పనిలో ఉన్నాయి. "కడు పేదరికం" అంటే 2011 నాటి డాలర్ కొనుగోలుశక్తి ప్రాతిపదికన రోజుకు 1.90 డాలర్లు తలసరి వినియోగం కన్నా హీన స్థాయిలో ఉండడం. అంటే తలసరి రోజుకు దాదాపు రూ.53 ఖర్చు చేయగలిగే పరిస్థితి ఉంటే అది 'కడు పేదరికం' స్థాయికి ఎగువన ఉన్నట్టే. ప్రపంచబ్యాంక్ అంచనా ప్రకారం 1990 దశాబ్దం చివరి భాగంలో ఈ స్థాయి కన్నా దిగువన సుమారు 30 శాతం ప్రపంచ జనాభా ఉండేవారు. 2022 నాటికి ఆ స్థాయికి దిగువన కేవలం 10 శాతం కన్నా కూడా తక్కువే ఉన్నారని ప్రపంచబ్యాంక్ తెలిపింది. అంటే నయా ఉదారవాద విధానాల అమలు తర్వాత కోట్లాదిమంది ప్రపంచ జనాభా కడు పేదరిక స్థాయి నుండి బైట పడ్డారు అన్నది ప్రపంచబ్యాంక్ చెప్పదలచుకుంది. ఇది పూర్తిగా లోపభూయిష్టమైన అంచనా. ఎలాగో ఇప్పుడు చూద్దాం.ప్రపంచబ్యాంక్ అంచనా కట్టే పద్ధతిలో మూడు పొరపాట్లు ఉన్నాయి. మొదటిది: ఒక వ్యక్తి దగ్గర ఉన్న సంపద పెరిగిందా, తరిగిందా అన్నది ప్రపంచబ్యాంక్ లెక్కలోకి తీసుకోకుండా కేవలం ఆ వ్యక్తి ఆదాయం పరిస్థితిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. రెండవది: ఒక వ్యక్తి ఆదాయాన్ని అంచనా కట్టడానికి ఆ వ్యక్తి చేసే వ్యయాన్ని ప్రాతిపదికగా తీసుకుంటుంది. మూడవది: వాస్తవ వ్యయాన్ని అంచనా కట్టడానికి అది ధరల సూచికను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఈ ధరల సూచిక వాస్తవ జీవన వ్యయాన్ని సక్రమంగా ప్రతిబింబించడం లేదని అందరికీ తెలుసు. ఈ మూడు పొరపాట్ల ఫలితంగా వచ్చే నిర్ధారణలు చాలా పెద్ద పొరపాటు అంచనాలకు దారి తీస్తాయి. ఇప్పుడు ఒక్కొక్క అంశాన్నీ చూద్దాం. ఒక వ్యక్తి ఆర్థిక స్థాయిలో వచ్చిన మార్పులను పరిశీలించడానికి ఆ వ్యక్తికి వస్తున్న ఆదాయాన్ని, ఆ వ్యక్తి వద్దనున్న సంపదలో పెరుగుదల లేదా తరుగుదలను– ఈ రెండింటినీ లెక్కలోకి తీసుకోవాలి. ఉదాహరణకు: ఒక వ్యక్తికి ఏడాది క్రితం ఎంత ఆదాయం వస్తోందో. ఇప్పుడూ అంతే ఆదాయం వస్తోందనుకోండి. కాని ఇదే ఏడాది కాలంలో ఆవ్యక్తి దగ్గరున్న సంపద కాస్తా హరించుకు పోయిందనుకోండి. అటువంటి వ్యక్తి ఆదాయంలో ఏ మార్పూ లేదు కనుక ఆర్థిక స్థాయిలోనూ ఏ మార్పూ లేదని మనం చెప్పగలమా? ఉన్న సంపద కాస్తా హరించుకుపోయినప్పుడు ఆ వ్యక్తి మరింత పేదరికంలోకి జారిపోయినట్టు కాదా? కాని ప్రపంచబ్యాంక్ పద్ధతిలో ఆ వ్యక్తి సంపద పరిస్థితి ఏమార్పులకు లోనైంది అన్న అంశం పరిశీలనలోనే ఉండదు. నయా ఉదారవాద విధానాలు అంటేనే సంపదను కొల్లగొట్టి పోగేసుకోవడం. అంటే చాలామంది వ్యక్తులను వారి వారి సంపదకు దూరం చేసి దానిని స్వాహా చేయడం. ఇటువంటి విధానాలను ఒకపక్క అమలు చేస్తూ మరొకపక్క కోట్లాది మంది పేదరికం లోంచి బైట పడ్డారని చెప్పుకోవడం అవహేళన చేయడమే. రెండవది: ఆదాయాన్ని లెక్కించడంలో కూడా వాస్తవ ఆదాయాన్ని లెక్కించకపోవడం. భారతదేశంతో సహా చాలా దేశాల్లో వ్యక్తుల వాస్తవ ఆదాయాలకు సంబంధించిన వివరాలు లేవు. ఆదాయం అంటే ఏ యే అంశాలను పరిశీలించాలి అన్నదే ఒక సంక్లిష్టమైన విషయం. అందుచేత వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవడం పరిపాటి అయింది. వ్యయానికి సంబంధించి లెక్కలు లభిస్తున్నాయి గనుక దానినే ప్రాతిపదికగా తీసుకుని వ్యక్తుల ఆదాయాలను లెక్కించడం జరుగుతోంది. వ్యయాన్ని బట్టి ఆదాయం లెక్కించాలనుకున్నప్పుడు ఆ వ్యక్తి సంపద లో వచ్చిన మార్పులను పరిశీలించకపోవడం ఏమాత్రమూ క్షంతవ్యం కాదు. ఎందుకంటే ఒక వ్యక్తి ఆదాయం పడిపోయినా, ఆ వ్యక్తి తన వద్దనున్న ఇతర సంపదను అమ్ముకుని ఆ సొమ్ముతో గతంలో మాదిరిగానే తన వ్యయాన్ని కొనసాగించవచ్చు. వాస్తవానికి ఆ వ్యక్తి పేదరికం పెరిగింది అని నిర్ధారించాలి. కాని వ్యయం స్థాయి యథాతథంగా నిలబడింది గనుక ఆ వ్యక్తి పేదరికం పెరగలేదు అని నిర్ధారించడం అర్ధరహితం కాదా ? మూడవది: వ్యయాన్ని లెక్కించినప్పుడు కూడా వాస్తవ వ్యయం ఎంతో నిర్ధారించడానికి ఆ వ్యయాన్ని ధరల సూచీతో పోల్చి సరి చేస్తారు. ఈ ధరల సూచీ వాస్తవ ధరల పెరుగుదలను ప్రతిబింబించదు. ప్రజలకు గల సాధారణ అవసరాలను బట్టి కొన్ని వస్తువులను మాత్రం లెక్కలోకి తీసుకుని వాటి ధరల్లో వచ్చే మార్పులను మార్కెట్ సర్వే ద్వారా నిర్ధారిస్తారు. దానిని బట్టి ధరల సూచీ లో మార్పులను నిర్ధారిస్తారు. ఐతే, ఎప్పటినుంచి పెరుగుదలను పరిశీలించాలి అన్నదానికి ఒక సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు (ఉదా: 1960, 1982, 2011–ఈ సంవత్సరాలను బేస్ సంవత్సరాలుగా తీసుకుని వివిధ ధరల సూచికలు రూపొందుతాయి). అయితే, అప్పటికీ, ఇప్పటికీ అవే సరుకులను అదే ప్రాధాన్యతతో ప్రజలు ఉపయోగించరు. వినియోగంలో వచ్చే మార్పులను ఈ ధరల సూచీ పరిగణనలోకి తీసుకోదు. అదే మాదిరిగా బేస్ సంవత్సరం నాడు లభించిన సరుకులు ఇప్పుడు లభించవు కూడా.ఈ మార్పులను ధరల సూచీ లెక్కలోకి తీసుకోదు. నయా ఉదారవాద విధానాలు వచ్చాక చాలా సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. ముఖ్యంగా విద్య, వైద్యం. ఇవి అంతకు మునుపు ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందేవి. ఇప్పుడు వాటి ఖరీదు విపరీతంగా పెరిగిపోయింది. వాటిని వినియోగించడం ప్రజలకు అనివార్యం. కాని ధరల సూచీ ఈ రెండింటినీ ఇప్పటికీ ఉచితంగానే లభిస్తున్నవిగా పరిగణిస్తుంది. ఉదాహరణకు ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక ఆపరేషన్‌కు బేస్ సంవత్సరంలో రూ.1000 వసూలు చేసినది ఇప్పుడు రూ.2000 వసూలు చేస్తే, ఈ తేడాను మాత్రమే ధరల సూచీ లెక్కలోకి తీసుకుంటుంది. ప్రభుత్వ వైద్య వ్యవస్థ విస్తరించనందు వలన ప్రైవేటు వైద్యానికి అనివార్యంగా ప్రజలు పోవలసివస్తోంది. అక్కడ ఇదే ఆపరేషన్‌కు రూ.10,000 వసూలు చేస్తారు. కాని ధరల సూచీలో ప్రభుత్వ ఆస్పత్రులలో పెరిగిన ఫీజులను మాత్రమే లెక్కలోకి తీసుకుంటారు. వాస్తవ జీవన వ్యయం ధరల సూచీలో చూపుతున్న దానికన్నా ఎన్నో ఎక్కువ రెట్లు పెరిగింది. కాని దానిని లెక్కించనందు వలన అధికారిక ధరల సూచీని మాత్రమే పరిగణనలోకి తీసుకుని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డట్టు చిత్రిస్తారు. నిజానికి జీవన వ్యయం పెరిగిన ప్రతీ సందర్భంలోనూ ప్రజలు సర్దుబాటుకు రెండు విధాలుగా ప్రయత్నిస్తారు. మొదటిది: ఉన్న ఆస్తులను, సంపదను అమ్ముకోవడం. లేదా అప్పులు చేయడం.

# అలరించిన సాధానా శూరుల ప్రదర్శన





**నంగునూరు, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బుధవారం సాధనా శూరులు ప్రదర్శించిన ఇంద్రజాల కనికట్టు విద్యలు పలువురిని ఆకట్టుకున్నాయి. నంగునూరు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సాధనా శూరులు తమ పెద్దల నుండి వారసత్వంగా వచ్చిన కళను ప్రదర్శించారు. గ్రామంలోని పాత బస్టాండ్ కూడలి వద్ద ప్రదర్శించిన సాధనా శూరుల కళా నైపుణ్యం పలువురిని ఆకట్టుకున్నది. ప్రదర్శనలో భాగంగా కాళికాదేవి పూజ చేసి ప్రదర్శన ప్రారంభించారు. నగారాలు వాయిస్తూ మొదటి బృందం సభ్యులు కర్ర సాము ప్రదర్శించారు. అనంతరం జలస్థంభన, వాయుస్థంభన, అగ్నిస్థంభన విద్యలను ప్రదర్శించారు. జలస్థంభన విద్యలో భాగంగా ముక్కు రంధ్రాల్లోని ఒక రంధ్రం నుంచి నీటిని పంపి మరొక రంధ్రం నుంచి బయటకు తీశారు. నీటిలో పసుపు కుంకుమ సుద్ద కలిపి వాటిని యధావిధిగా బయటకు తీసి చూపి ఆశ్చర్యపరిచారు. అగ్నిస్థంభన విద్యలో భాగంగా కాగితాన్ని దారాన్ని కాల్చివేసి మళ్లీ సృష్టించారు. మనిషి తలపై పొయ్యిని పెట్టి మూకుడులో నూనె పోసి పూరీలను కాల్చారు. అగ్గిలో కాల్చిన ఇనుమును చేతితో పట్టుకొని చూపించారు. వాయుస్థంభన విద్యలో భాగంగా ఏ ఆధారం లేకుండా చిలుక గాలిలో బరువైన కావడి మోసే ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. చొప్ప బెండ్లతో తయారుచేసిన పల్లకిలో సాధనాశూరులు తమ గురువును కూర్చోబెట్టి ఊరేగించారు. కళాకారుల ఛాతిపై బండను పెట్టి పగలగొట్టారు. విద్యుత్ బల్బులను నోట్లో వేసుకుని నమిలే విద్యను ప్రదర్శించారు. మాయాబొమ్మకు చేసిన అలంకరణ గుడారంలో కర్రకు కట్టివేసిన వ్యక్తికి కనిపించే అదృశ్యకరణ విద్యను చూపించారు. కళాకారులలో ఒక వ్యక్తి చేతులకు ప్రేక్షకులతో బేడీలు వేసి, కాళ్లకు కట్టు కట్టి గుడారంలో ఒక కర్రకు విప్పుకోవడానికి వీలు లేకుండా కట్టివేస్తారు. ఆ తర్వాత గుడారంలోని వ్యక్తి ఏ కర్రకు మారమంటే ఆ కర్రకు మారే ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. గుడారంలోకి పంపిన వ్యక్తి ప్రేక్షకుల మధ్యలో వికృత రూపంలో ప్రత్యక్షమయ్యే ప్రదర్శన ప్రేక్షకుల్లో భయంతో పాటు ఆశ్చర్యాన్ని కలిగించింది. గాలిలో నిమ్మకాయలు ఎగిరేసి కత్తితో ముక్కలు చేయడం పొట్టపైన పెట్టిన జిల్లేడు ఆకులని ముక్కలు చేయడం వంటివి ప్రదర్శించారు. చివరగా గుడారంలోకి ఒక వ్యక్తిని పంపి పరదా కప్పేసి, బయట నుంచి రాళ్లను గుడారంలోకి పంపారు. పరదా తొలగించగానే రాళ్ళని దేవతల విగ్రహాలుగా, పసుపు బియ్యం పులిహోరగా మారిన వైనం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలను ప్రదర్శించేటప్పుడు కళాకారులు నాటకీయ ఫక్కీలో హాస్యం భయానకం వంటి అంశాలతో ప్రేక్షకులను రంజింప చేశారు. కార్యక్రమాన్ని నంగునూరు పద్మశాలి సమాజ సభ్యులు, గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు తిలకించారు.

# పట్టుపురుగులకు రోగాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

-పట్టు పరిశ్రమ శాఖ ఏడి ఇంద్రసేనారెడ్డి

ఫోటో: చందలాపూర్ లో రైతు ల అవగాహన సదస్సు లో మాట్లాడుతున్న ఇంద్రసేనారెడ్డి

ఫోటో: అవగాహన సదస్సులో పాల్గొన్న రైతులు

**చిన్నకోదూరు నవంబర్ 27 :**పట్టుపురుగులు పెంచే రైతులు వాటికి రోగాలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకుంటే పంట దిగుబడి అధికంగా వస్తుందని పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం రైతు దినోత్సవం సందర్భంగా చంద్లాపూర్ గ్రామంలో పెద్దోళ్ల నరసింహులు వ్యవసాయ క్షేత్రం వద్ద ములుగు పట్టు పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలోని పట్టు రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పట్టుపురుగులకు రోగాలు రాకుండా నాణ్యమైన ఆకును అందివ్వాలని తెలిపారు. మల్బరీ తోటలకు పచ్చిరొట్ట పశువుల పేడ తదితర సేంద్రియ ఎరువులను వేయడం వల్ల ఆకు నాణ్యతగా వస్తుందన్నారు. పట్టుపురుగుల షెడ్ లో పురుగులకు అవసరమైన ఉష్ణోగ్రత ఉంచాలని, వాటికి పెంపకానికి సరిపోయేంత స్థలం కేటాయించాలని, రోగాల నివారణకు విజేత, బ్లీచింగ్ పౌడర్, సున్నం, అస్త్ర, ఫార్మాలిన్ వంటి మందులను అధికారులు సూచించిన మోతాదులోనే వాడాలని తెలిపారు. ప్రముఖ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్, సెంట్రల్ సిల్క్ బోర్డు టెక్నికల్ అధికారి డాక్టర్ రాఘవేందర్ లు మాట్లాడుతూ పాలపురుగు, సున్నం కట్టు రోగం, నాన్ స్పిన్నింగ్ తదితర రోగాలు రాకుండా ఎలాంటి మందులు వాడాలో వివరించారు. మల్బరీ తోటకు ఎరువులు ఏవేవి ఏ మోతాదులో వాడాలో తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ అధికారి శర్మ, మల్లేశం, జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షులు పెద్ద ఐలయ్య, గౌరవ అధ్యక్షులు పెద్దోళ్ల నరసింహులు, రంగదాసు, బి. నర్సింలు, పిల్లి శీను, బి. మహేష్, రామచంద్రం, యాదగిరి, జిల్లాలోని వివిధ ప్రాంతాల పట్టు రైతులు పాల్గొన్నారు




# రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

- కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీనీ కోరిన రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు రోడ్లను డబుల్ రోడ్లకు విస్తరించేందుకు, హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని న్యూఢిల్లీలో బుధవారం కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీనీ కోరినట్లు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటనలో తెలిపారు. కోహెడ – దేవరక్కపల్లి రోడ్డు విస్తరణ, పిడబ్ల్యూడి రోడ్ నుండి నాగ సముద్రాల రోడ్డు విస్తరణ, పిడబ్ల్యూడి అక్కన్నపేట్ వయా రామవరం నుండి జనగామ వరకు రోడ్డు విస్తరణ, గుగ్గిళ్ళ నుండి తంగలపల్లి వరకు రోడ్డు విస్తరణ, తంగలపల్లి వయా గుండారెడ్డిపల్లి నుండి బద్దిపడగా వరకు రోడ్డు విస్తరణ, గుంటూరుపల్లి నుండి కేశవపురం, కోతుల నడుమ మల్కనూరు వయ గోపాలాపూర్ వరకు రోడ్డు విస్తరణ, కోతుల నడుమ నుండి జగన్నాధపురం వయ జిలుగుల పెంచికర్ల రోడ్డు విస్తరణ, పిడబ్ల్యూడి రోడ్డు వంగర హుజూరాబాద్ నుండి కన్నారం వరకు



రోడ్డు విస్తరణ,బొమ్మనపల్లి డబుల్ లైన్ పొలంపల్లి వరకు, హుజూరాబాద్ నుండి సుందరగిరి రోడ్డు విస్తరణ, హుజురాబాద్ సుందరగిరి మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, మూలంగుర్ సైదాపూర్ మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, కొత్తగట్టు దుద్దెనపల్లి మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, మానకొండూరు హుస్నాబాద్ మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

# కర్రె రాజేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తుంగతుర్తి రవి,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 27 ( తెలంగాణ పత్రిక )**ఘట్కేసర్ మండల అధ్యక్షులు కర్రె రాజేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, ముదిగొండ రమేష్, వంగూరి పరమేష్, శ్రీధర్ రెడ్డి,రంగన్న గౌడ్, బోడిగె ఉదయ్ రాజ్ గౌడ్, మహేష్, వంగూరి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష 66 వేల 485 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

-రైతుల ఖాతాలో 318.54 కోట్ల జమ

-కోటి 51 లక్షల రూ...రైతులకు బోనస్

కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 27:**నల్గొండ జిల్లాలో 386.24 కోట్ల రూపాయల విలువచేసే లక్ష 66 వేల 485 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సన్న ధాన్యం అమ్మిన రైతులకు కోటి 51లక్షల రూపాయల బోనస్ చెల్లింపు ఈ వానాకాలం ధాన్యం సేకరణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు 27 వేల 936 మంది రైతుల నుండి 386 కోట్ల 24 లక్షల రూపాయల విలువ చేసే లక్ష 66 వేల 485 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.ధాన్యం సేకరణలో భాగంగా జిల్లాలో 346 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులలో భాగంగా 22,515 మంది రైతులకు 318.54 కోట్ల రూపాయల చెల్లింపులు చేసినట్లు ఆమె వెల్లడించారు. సన్నధాన్యం కొనుగోలుకు



ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు1547 మంది రైతుల ద్వారా 8001 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇందుకుగాను 512 మంది రైతులకు 7 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, తక్కిన మొత్తం త్వరలోనే చెల్లించనున్నట్లు ఆమె వెల్లడించారు.సన్నదాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ చెల్లింపులో భాగంగా కోటి 51 లక్షల రూపాయలను రైతులకు బోనస్ గా ఇచ్చామని ఆమె తెలిపారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 28**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని పెంబర్తి, గంటూర్పల్లి గ్రామంలో వినియోగ దారులకు ఉదయం 12 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏడీ అశోక్ తెలిపారు. నేషనల్ హైవే రోడ్ పనుల కారణం గా విద్యుత్తు నిలిపి వేయడం జరుగుతుంది కావున వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏడీ అశోక్ తెలిపారు.

# జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు కార్పొరేటర్ బన్నాల,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 27 ( తెలంగాణ పత్రిక)**ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారీ ర్యాలీగా డివిజన్ నాయకులతో కలిసి బయలుదేరిన బన్నాలఉప్పల్ శాసనసభ్యులు జనహృదయనేత పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బండారి లక్ష్మారెడ్డి జన్మదినానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ నాయకులతో మరియు భారీ కేక్ తో పెద్ద ఎత్తున బయలుదేరి ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువా గజమాలతో సత్కరించి భారీ కేక్ కట్ చేయించి డివిజన్ నాయకులుతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్



టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**ముస్తాబాద్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)**ముస్తాబాద్ మండల్ చీకోడ్ గ్రామంలో కాంపెల్లి అనిత, కీర్తి శే "లు కాంపెల్లి రాజు ద్వితీయ పుత్రిక శ్వేత, నిరుపేద కుటుంబం వివాహానికి చీకోడ్ గ్రామానికి చెందిన యువకులు కేటీఆర్ సేన మండల ఉపాధ్యక్షులు కరెడ్ల మల్లారెడ్డి , ఆరెపెల్లి విష్ణు మూర్తి , గారుదాసు వేణు, పిట్ల నర్సింలు, కోటగిరి సతీష్, కంచర్ల నాగరాజు గౌడ్ , చిన్ని రవీందర్ రెడ్డి,గున్నాల వెంకట్ స్వామిగౌడ్ , గున్నాల గణేష్ గౌడ్, ఎంపీటీసీ పడిగె ఆంజనేయులు, మా వంతు సహాయంగా అని ముందుకు వచ్చి వారికి తోసినంత 8000 రూపాయలను ఆర్థిక సహాయం చేయడం జరిగింది.. మరియు పడిగె మల్లయ్య 25 కిలోలు ల బియ్యం వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లె రఘుపతి, గున్నాల కార్తీక్ గౌడ్, పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం!

**- పట్టింపులేని పంచాయితీ కార్యదర్శి.**
**ప్రజా వాణి పిర్యాదులపై వచ్చినా...హో కలెక్టర్ ఆదేశాలను లెక్కచేయ్యని జప్తి నాచారం పంచాయితీ కార్యదర్శిహో**
**చోద్యం చూస్తున్న జిల్లా అధికార యంత్రాంగం**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక ) :** సిద్దిపేట జిల్లాలో గత ఐదెండ్లకు ముందు జప్తి నాచారం గ్రామానికి ఎంతోమంది పంచాయితీ కార్యదర్శులు బదిలీపై వచ్చారు.. ఉన్నన్ని రోజులు బాధ్యతగా విధులు నిర్వహించుకొని పోయేవారు.. కాని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు ప్రేరేపించి అనుమతుల పేరుతో బాధ్యతలను విస్మరించి అందినకాడికి దండుకుంటూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకున్న పంచాయితీ కార్యదర్శులు ఉన్నప్పటికీ ప్రత్యేక అధికారులు, ఉన్నతాధికారులు కళ్లకు గంతలు కట్టుకున్నట్టు వ్యవహరిస్తున్నారనే చెప్పాలి. ఇప్పటి వరకు జప్తి నాచారం గ్రామానికి అలాంటి అధికారులు రాలేదు. ప్రస్తుతం ఉన్న పంచాయితీ కార్యదర్శి జప్తి నాచారం గ్రామంలో ఐదెండ్లుగా ఇక్కడే పాతుకుపోయి అనుమతుల పేరుతో బాధ్యతలను మర్చి వేలల్లో దండుకొంటూ లక్షలు సొమ్ము చేసుకుంటుందంటున్నారు ప్రజలు. ఈ అవినీతి అధికారి మా గ్రామానికి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు ప్రతి పనిలో జలగాల పట్టి అభివృద్ధి నిధులను అప్పుడు ప్రజా ప్రతి నిధులతో కలిసి పిద్చుకు తాగడామేకాకుండా ఇప్పుడు కూడా అదే తరహాలో అక్రమార్కులతో చేతులు కలిపి ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు తెరాలేపుతుంది. ఈ మహిళా పంచాయితీ అధికారిని చూస్తే అమాయకురాలుగానే కనిపిస్తుంది కాని అవినీతిలో చిత్ర విచిత్రల లీలాలను చూపించే ఈ పంచాయితీ కార్యదర్శి బండారన్ని గ్రామంలోని కొంతమంది పౌరులు సహ,చర చట్టం ద్వారా బయట పెట్టి కమిషన్ ముందు దోషిగా నిలబెట్టడంతో శిక్ష తప్పదనే ముందుస్తుగా , తమ వ్యక్తి గత వివరాలను కమిషన్ కు తెలియజేసి సానుభూతి పొందింది. రుజువైన ఆరోపణలను గమనించిన కమిషన్ మొదటి తప్పుగా బావించి, మరోసారి పునరావృతం ఐతే క్షమించబడదని హెచ్చరించినా ఈ అవినీతి కార్యదర్శిలో మార్పురాలేదు. అదే దొరణిలో వ్యవహారిస్తూ గ్రామస్థులపై పోలీసులకు పిర్యాదులు చేసి బెదిరింపులకు గురించేసిన సంఘటనలు కూడా లేకపోలేదంటున్నారు ప్రజలు. 131/అ సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో మాజీ సర్పంచ్ సోదరులు ఒకరు ప్రభుత్వ ఉద్యోగస్తులు. వారు అక్రమమైన నిర్మాణాలు చేపడుతుంటే చర్యలు తీసుకోవలసిన పంచాయితీ కార్యదర్శి చూసి చూడనట్లు వ్యవహారించటం గమనార్హం. అప్పుడు అధికార ప్రజాప్రతినిధిగా ఉన్న మాజీ సర్పంచ్ తో కలిసి రూ. 32.50 లక్షల నిధులను దోచుకుతినడంలో బలపడిన అవినీతి బంధమే కారణమని.., వారు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలవైపు కన్నెత్తి



10/21/24, 2:02 PM Prajavani Government of Telangana

Prajavani Acknowledgement Receipt

| | |
|---|---|
| Name | :M.Mahipal |
| Mobile No. | : 9490443394 |
| Address | :Zapthinacharam,Kondapak,Kondapak |
| Village | :ZAPTHI NACHARAM |
| Mandal | :KONDAPAK |
| Grievance Subject | :Requests |

Your Grievance is Registered vide Registration no.THAKP/E/2024/00017 On21-10-2024Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to TAHSILDAR KONDAPAK MANDAL

కూడా చుసిన పాపన పోలేదని ప్రజలు బలమైన ఆరోపణలు గుప్పిస్తున్నారు. గ్రామంలోని కొంతమంది ప్రజలు అక్రమ నిర్మాణాలపై ప్రజా వాణిలో పిర్యాదులు చేసేంత వరకు అక్రమ నిర్మాణ దారులకు నోటీసులు ఇవ్వని పంచాయితీ కార్యదర్శి.. ప్రస్తుతం ఇప్పుడు నామమాత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంది. అంతేకాకుండా అక్రమ నిర్మాణ దారులకు రాత్రి సమయంలో పనులు పూర్తి చేసుకొమ్మన్ని ఉచిత సలహాలను కూడా ఇచ్చి సహకరిస్తునట్లు బలమైన ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి పంచాయితీ కార్యదర్శిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, వేరే పంచాయితీ కార్యదర్శిని నియమించగలరని గ్రామస్తులు కోరుతున్నారు. ఇలాంటి తంతు జరుగుతుందని ప్రజలు ఏకంగా జిల్లా అధికార యంత్రాంగానికి ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. సదరు పంచాయతీ కార్యదర్శి పై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టేనా.. వేచి చూడాల్సిందే.

## జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి ఆత్మీయంగా కలిసినాడు...

**- మిరుదొడ్డి భాను కుమార్**



**ముస్తాబాద్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక )** హైదరాబాద్ లోని గాంధీభవన్లో ఎన్.ఎన్.యు.ఐ మిడిదొడ్డి భాను ఆధ్వర్యంలో నిర్వహించిన సంవిధాన్ దివాన్ సభలో సిరిసిల్ల నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మీడిదొడ్డి భానుకుమార్ పాల్గొన్నారు. అనంతరం జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక మెంబర్షిప్ల చేయవలసిందిగా నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

## నెల్లికుదురు లో నేడు బీసీ సమితి సమావేశం..

**మేధావులు కుల సంఘాలు తరలిరావాలి..**
**మండల ఇన్చార్జి ఉప్పలయ్య.**



**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు :** నవంబర్ 27 బిసి రాజ్యాధికార సమితి విస్తృత సమావేశం వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ ఆదేశాల మేరకు నేడు (గురువారం) నెల్లికుదురు విశ్రాంతి భవనంలో నిర్వహిస్తున్నట్లు సమితి మండల ఇన్చార్జ్ వరి పెల్లి ఉప్పలయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ హాజరవుతున్నారని, విద్యార్థులు మేధావులు వివిధ కుల సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో కమిటీ నిర్మాణం రిజర్వేషన్లు జీవో 29 తదితర సమస్యలపై చర్చించనున్నట్లు ఉప్పలయ్య తెలిపారు.

# విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్న మధ్యాహ్న భోజన పథకం

**- నాణ్యమైన ఆహారం అందించకుంటే ఆందోళన తప్పదు**
**- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్**





**హుజూరాబాద్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)**తెలంగాణ వ్యాప్తంగా మధ్యాహ్న భోజనంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని, విద్యార్థుల పాలిట మధ్యాహ్న భోజనం శాపంగా మారుతుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం వసుదలపై హుజూరాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లిన అనంతరం ఆయన మాట్లాడారు. గడిచిన వారం రోజుల నుంచి గురుకులాలతో పాటు మధ్యాహ్న భోజనం తో చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. రెండు రోజుల క్రితం జమ్మికుంట కస్తూరిబా పాఠశాలలో 10 తరగతి చదువుతున్న నిత్యశ్రీ అనే విద్యార్థిని పాఠశాల నిర్లక్ష్యంతోనే మరణించిందని, ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒక్కో విద్యార్థిపై లక్ష ఇరవై ఐదు వేలు వెచ్చించి వారికి నాణ్యమైన విద్యతో పాటు భోజన సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు. నాణ్యమైన భోజనం అందించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని కూడా హైకోర్టు మొట్టికాయలు వేసిన మార్పు రావడంలేదని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఎక్కువ శాతం దళితులు, బీసీలు ఉంటారని ప్రభుత్వంపై నమ్మకంతో విద్యార్థులను పాఠశాలలు చేర్పిస్తే ఇలా చేయడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు. మధ్యాహ్న భోజనం సరిగా లేదని హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు కూడా స్వయంగా చూపించమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలపై నివేదిక తీసుకొని వెంటనే నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాస్ ఆడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# ఓ ఎమ్మెల్యే గారు తులం బంగారం ఏది...!

**సీఎంఆర్ చెక్కుల పంపిణీలో ఓ మహిళ నుండి ఎదురైన ప్రశ్న**
**దృశ్యం కవర్ చేస్తున్న విలేకరిపై దుర్భాసులాడిన ఓ కాంగ్రెస్ జిల్లా నాయకుడు..**





**తెలంగాణ పత్రిక: ఖమ్మం: కొనిజర్ల (నవంబర్ 27)** ఓ ఎమ్మెల్యే గారు తులం బంగారం ఏది... తనికళ్ళలో ఓ మహిళ ప్రశ్నించింది ఎన్నికలకు ముందు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారు ఏడాది గడిచినా ఇప్పటివరకు ఇవ్వలేదు ఎప్పుడు ఇస్తారు చెక్కుల పంపిణీదేముంది ఈ చెక్కులు కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఇచ్చారు మీ గొప్పతనం ఏముంది అని ఓ మహిళ ప్రశ్నించింది. కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామంలో రైతు వేదిక వద్ద మంగళవారం జరిగిన సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఓ మహిళ ఎమ్మెల్యేను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మహిళలకు 2500 పెన్షన్ ఇవ్వాలని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నిలదీసినట్టుగా మాట్లాడారు మహిళలు అడక్కపోయినా ఉచిత బస్సుపాస్ పెట్టారని రద్దీ పెరిగినప్పటికీ బస్సులు పెంచకుండా మహిళలు నిత్యం ఘర్షణ పడే విధంగా చేశారని అన్నారు. గర్భిణీ స్త్రీలకు పసిపిల్ల తల్లులకు వృద్ధులకు వికలాంగులకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఒక్కసారిగా మహిళ నుండి ఎదురైనా పరిణామంతో ఎమ్మెల్యే విస్తుపోయారు ఆ మహిళలను సముదాయిస్తూ అన్ని హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని త్వరలోనే ఇచ్చిన అన్ని హామీలు ప్రభుత్వ నెరవేరుస్తుందని చెపుతుండగా కొనిజర్ల%జ% కాంగ్రెస్ నాయకుడు మహిళను పక్కకు నెట్టారు ఈ మొత్తం దృశ్యాలను కవర్ చేస్తున్న తెలంగాణ పత్రిక విలేకరిని వీడియోలు తీయొద్దంటూ కొనిజర్ల ఓ నాయకుడు అతని అనుచరులు దుర్భాషలాడుతూ వ్యవహరిస్తూ విడియో డిలీట్ చెయ్ నీ బెదిరించారు%స్త్ర% వ్యవహరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ మండల అధ్యక్షులు వద్ద నారాయణ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కోసూరు శ్రీనివాసరావు మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం



**చిగురుమామిడి,నవంబర్27 (తెలంగాణ పత్రిక)**:మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో అయ్యప్ప మాల ధారణ స్వామి హనుమాడ్ల సతీష్ స్వామి పద్మ రెడ్డిల కుటుంబ సమేతంగా వారి స్వగృహంలో బుధవారం, గణపతి పూజ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పూజ అలాగే హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతభిషేకాలు పుష్పాభిషేకం, సహస్రనామార్చన,చేశారు ఈ పూజా కార్యక్రమానికి 33 సంవత్సరాలు మాల స్వీకరించిన గురుస్వామి శేషం నరసింహాచార్యుల, ఆధ్వర్యంలో ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు స్వామివారికి ప్రత్యేక పుష్ప అలంకరణతో పాటు పట్టు వస్త్రాలు స్వామివారికి సమర్పించి వేదమంత్రోత్సరాల మధ్య గందాభిషేకం,చందనాభిషేకం, పన్నిరభిషేకం నిర్వహించి పడిపూజ వైభవంగా నిర్వహించారు అనంతరం దీక్ష తీసుకున్న స్వాములకు బిక్ష,తీర్థ ప్రసాదం,వినియోగం చేశారు,ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు,గురుస్వాములు,రాకేష్ స్వామి బొల్లి శ్రీనివాస్ స్వామి,పెనరి సంతోష్,బొల్లి మహేందర్,స్వామి బాలయ్య స్వామి,నాగరాజు స్వామి,,అభిలాష్ స్వామి పొన్నం రాజశేఖర్ రెడ్డి స్వామి, భాస్కర్ రెడ్డి స్వామి,నరేష్ రెడ్డి స్వామి,తిరుపతి రెడ్డి స్వామి, రవీందర్ రెడ్డి స్వామి, మహేందర్ రెడ్డి స్వామి, లక్ష్మారెడ్డి స్వామి,శ్రీనివాస్ రెడ్డి స్వామి తదితరులు అయ్యప్ప స్వాములు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సిద్దిపేట జిల్లా గెజిటెడ్

# ప్రధానోపాధ్యాయుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 27, (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం సిద్దిపేట జిల్లా నూతన కమిటీని సిద్దిపేట పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ ఇందిరానగర్ పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిఎస్జిహెచ్ఎంఎ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్ర ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజగంగారెడ్డి హాజరై ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యం వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు. జిల్లా అధ్యక్షునిగా మహమ్మద్ కరీముద్దీన్, జడ్పిహెచ్ఎస్ ఆర్అండ్ఆర్ కాలనీ, గజ్వేల్ ప్రధాన కార్యదర్శిగా రాజిరెడ్డి జడ్పిహెచ్ఎస్ చింతమడక, కోశాధికారిగా చంద్రశేఖర్ జడ్పిహెచ్ఎస్ అంతక్కపేట ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సత్యం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం నిర్వహణలో ప్రధానోపాధ్యాయులను బాధ్యులను చేయడం సరైంది కాదని, మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్రలైజ్డ్ కిచెన్ కు అప్పగించాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజగంగారెడ్డి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులకు ప్రమోషన్లు ఇప్పించడంలో రాష్ట్ర శాఖ కృషి చేస్తుందని తెలిపారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కరీముద్దీన్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లా శాఖ పట్ల హాజరైన ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో సెల్ ఫోన్ల స్వాధీనం...

**- సెల్ ఫోన్ బాధితులకు అప్పగింత**
**- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి**



**హుజురాబాద్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)**డివిజన్ పరిధిలో గత కొంతకాలంగా సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సుమారు 50 ఫోన్లు కనిపెట్టి బుధవారం హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంలో ఫోన్లు తిరిగి బాధితులందరికీఅందజేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ సెల్ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయకుంటే దొంగిలించిన ఫోన్లతో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే ఆస్కారం ఉంటుందని అన్నారు. సెల్ ఫోన్ లో ముఖ్యమైన డాటా ను చాలా జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లు కనిపెట్టి అందించడం అభినందనీయమని అన్నారు. పోలీసులు తమకు ఫోన్లు తిరిగి ఇప్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. సెల్ఫోన్ బాధితులంతా పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐలు తిరుమల గౌడ్, పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐలు వరగంటి రవి, కిషోర్, ఎస్సైలు తోట తిరుపతి, ఎన్. రాజకుమార్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుని కుమార్తె వివాహ వేడుకలో గజ్వేల్ నాయకులు



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 27, (తెలంగాణ పత్రిక):** ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ముఖ్య మంత్రి సోదరుడు కొండల్ రెడ్డిలతో కల్సి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుని కుమార్తె వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ పెళ్లి వేడుకలకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, రాష్ట్ర నాయకులు గోపాల్ రావు తదితరులు హాజరయ్యారు.

# బోనస్ పడిందికొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన యూత్ అధ్యక్షులు నరేష్





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)** రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని గిట్టుబాటు ధరతో పాటు బోనస్ కూడా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల నరేష్ బాబు అన్నారు.మండల పరిధిలోని పలు గ్రామాల్లో వున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.వ్యవసాయ విస్తరణ అధికారి,సొసైటి సీఈఓ ను కలసి ధాన్యం ఎంత కొనుగోలు చేశారు అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని కాటాలు వేసిన వారం రోజుల్లో రైతులు ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి అని వాటితోపాటు బోనస్ కూడా పది రోజుల్లో జమ అవుతున్నాయి అని మండలంలో సన్నెపల్లి సుధాకర్,సన్నెపల్లి నాగేశ్వరావు ఇద్దరు రైతులకు బోనస్ కూడా వచ్చునాయి అని అన్నారు.గత ప్రభుత్వంలో కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్ముకున్న ధాన్యం ఎగుమతి అయిన తరువాత కూడా కటింగ్ పెట్టి రైతులను అనేక ఇబ్బందులు పెట్టినారు అని ఇప్పుడు ఎక్కడ కూడా అలాంటి సమస్యలు లేవని గిట్టుబాటు ధరతో పాటు బోనస్ కూడా వస్తుందని రైతులు ఎంతో సంతోషంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనపడుతున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ సున్నం వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేత

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):-** జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం రొమ్మిపూర్ లో కొనసాగుతున్న జాతీయ రహదారి 163జి పనులను పరిశీలించిన అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులతో మాట్లాడుతూ, జాతీయ రహదారి 163జి 334 కిలోమీటర్ల మేర ఉంటుందని, జిల్లా ప్రజలు రహదారి నిర్మాణానికి సహకరించాలని తెలిపారు. రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో



మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. భూమిలో పట్టాదారు, కబ్జాదారు ఇద్దరు ఉన్నట్లయితే వారి ఇరువురి సమ్మతితో ఒకరికి పరిహారం చెల్లించడం జరుగుతుందని, ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అట్టి పరిహారం సొమ్మును కోర్టులో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. భూములలో చెట్లు, బోర్లు, పైప్లు ఉన్నట్లయితే సంబంధిత ఫొటోలు తీసుకొని ప్రక్క భూమి రైతు వద్ద సంతకం తీసుకొని తహశిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని, నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా పరిహారం కొరకు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని షెట్పల్లి, గంగిపెల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల



బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ విస్తరణాధికారులను కేటాయించాలని, సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధృవపత్రం జారీ చేయాలని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్లో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో త్వరితగతిన నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలని, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం క్లీనర్లను ఉంచడం జరిగిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, త్రాగునీరు, నీడ, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు సమయంలో సంబంధిత రైతులు రశీదు జారీ చేయాలని తెలిపారు. మండల



కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల, కళాశాలతో పాటు కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా సందర్శించి వంట శాల, గదులు, ఆహార నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సామాగ్రిని వినియోగించాలని, వంట చేసే సమయంలో వంట చేసే వారు చేతికి, తలకు గౌస్లు ధరించాలని, భద్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగాఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, కార్యచరణ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్డిఓ శ్రీనివాస్ రావుతో కలిసి జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధితులకు అందిన పరిహారం వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జైపూర్ తహశిల్దార్ వనజారెడ్డి, ఎస్ఐ నాగరాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే గురుకులాల్లో రోజుకో విద్యార్థి మృతి

### విద్యార్థినిల ఆత్మహత్య చేసుకోవడం విద్యాశాఖ పై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం
### గురుకుల పాఠశాలలో నోడల్ అధికారులను,స్కూళ్లలో హడ్ హాక్ కమిటీలు ఏర్పాటు చేయాలి
### ౦యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులుసేవెళ్ల మహేందర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 27 తెలంగాణ పత్రిక** వనపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఏ.రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన క్రియాశీల సభ్యత్వ నమోదు మరియు గద్వాల వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ మాట్లాడుతూ బీజేపీ చేపట్టిన సభ్యత్వ నమోదుకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని రాష్ట్రంలో 36 లక్షల సభ్యత్వాలు మరియు వనపర్తి జిల్లాలో రాష్ట్ర పార్టీ లక్ష్యానికి 80 శాతం పూర్తి కావడం సంతోషకరమని వనపర్తి జిల్లాలో యువమోర్చా



జిల్లా మరియు మండల కమిటీలు కూడా సభ్యత్వ నమోదులో తమకు సూచించిన లక్ష్యం సాధించుటకు తీవ్రంగా శ్రమించారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న అతి ముఖ్యమైన విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం విద్యాశాఖ పై నిర్లక్ష్యానికి నిదర్శనమని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ఏ మంచి నిర్ణయం తీసుకున్న యువమోర్చా మద్దతుగా ఉంటుందని అదే సమయంలో ఉత్తర దక్షిణ భాగాలుగా విడదీసి వివక్షకు గురి చేస్తే దానికి రెట్టింపు స్థాయిలో పోరాటం సాగిస్తుందని ఆదిలాబాద్ నుండి పాలమూరు వరకు విద్యార్థుల శ్రేయస్సు కొరకు ఒకే రకమైన ప్రోత్సాహం అవసరమని విద్యాశాఖకు మంత్రి లేకపోవడం చేత గురుకుల పాఠశాలలో రోజు విద్యార్థులు మరణ వార్తలు చూసి వారి తల్లిదండ్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారని బాసర ట్రిబుల్ ఐటీ పాలమాకుల జగిత్యాల మెదక్ నేడు వనపర్తి జిల్లా మదనాపురం లో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం విద్యాశాఖ పై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమని వెంటనే గురుకుల పాఠశాలలో నోడల్ అధికారుల నియామకం మరియు స్కూళ్లలో హడ్ హాక్ కమిటీలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు.6 మోసాలు 66 అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రాష్ట్రంలో ఉద్ధరించారని విజయోత్సవాలు నిర్వహిస్తున్నారో ప్రజలు అయోమయంలో పడ్డారని స్కూటీ ల పేరుతో విద్యార్థినులను,నిరుద్యోగ భృతి పేరుతో నిరుద్యోగులను, మహాలక్ష్మి పేరుతో మహిళలను, ఆసరా పెన్షన్ల పేరుతో వృద్ధులను, వికలాంగులను,రుణమాఫీ రైతు బంధు పేరుతో రైతులను, రైతు కూలీలను,బోనస్ పేరుతో రైతాంగాన్ని,తులం బంగారు పేరుతో కొత్తగా పెళ్లి చేసుకున్న జంటలను మోసం చేశారని 500 కు సిలిండర్ లేదు,200యూనిట్ల ఉచిత విద్యుత్తు లేదు ఏడాది పూర్తయిన రెండు లక్షల కాదు కదా 20వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా సబండవర్ణాలను మోసం చేసిన రేవంత్ రెడ్డి ఏదో సాధించినట్లు ఉత్తర కుమార ప్రగల్భాలతో పత్రిక టీవీ ప్రకటనలతో విజయోత్సవాల పేరిట యాత్రలు చేస్తూ తెలంగాణ ప్రజల సొమ్మును



దుర్వినియోగం చేస్తున్నాడని తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మంటేపల్లి పురుషోత్తం రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బీ శ్రీశైలం యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు యు మోర్చా రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్ యు మోర్చా జిల్లా ఇన్చార్జి అరవింద్ రెడ్డి యువమోర్చా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ పట్టణ అధ్యక్షులు ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను నిర్మూలిద్దాం.. బాలల బంగారు భవిష్యత్తును కాపాడుదాం..

### - ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 27, (తెలంగాణ పత్రిక):** బాల్యవివాహా లను నిర్మూలిద్దామని, బాలల బంగారు భవిష్యత్తును కాపాడుదామని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ బి. ప్రియాంక పిలుపునిచ్చారు. మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రజ్ఞాపూర్ లో ఏర్పాటుచేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని, మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాల్య వివాహాలు జరగడం చాలా బాధాకరమని, బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, సంబంధిత అధికారులు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం



జరుగుతుందని తెలియజేశారు. మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుందని, చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చినా హెల్ప్ లైన్ నెంబర్ ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహం నేరం చట్టం ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసిన.. చేసుకున్న.. ప్రోత్సహించిన.. రెండేళ్ల జైలు లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద అధ్యక్షత విహించగా సిఐ సైదా, నాయవాదులు ఎల్లం, గఫార్ లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహాచారి, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ నేత ఎమ్మెల్యే

### బండారి లక్ష్మా రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినమాజీ కార్పొరేటర్ గంధం జోత్సనాగేశ్వరరావు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 27 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మా రెడ్డి జన్మదినం సందర్భముగా బుధవారం రామాంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావు మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు , నాయకురాలు ,ఉద్యమకారులు ,తదితరులు పాల్గోన్నారు,

### అధికారం కోల్పోగానే కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయాడు. అంటున్నారు కాంగ్రెస్ నాయకులు



ముస్తాబాద్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)అధికారం కోల్పోగానే కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయాడు అనే ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తూ వస్తుంది అది ఊర్వలికే ఇస్తారు ఇచ్చిన మాట్లాడుతున్నారు అన్నారు. రైతులకు తగిన న్యాయం చేస్తూ రెండు లక్షల వరకు రుణమాఫీ చేశాం రెండు లక్షల పైన ఉన్న వారికి కూడా రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంది. గతంలో ఎన్నడు లేనివిధంగా కాలేశ్వరం నీళ్లు లేకుండా భారతదేశంలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది అన్నారు వడ్ల కొనుగోలు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం అన్నారు.

జిల్లా కలెక్టర్ గారు ఎంతో చిత్తశుద్ధితో నిత్యం ప్రజలతో మమేకమైతు ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నారు వారిని దూషించడం తగదు అన్నారు. మీ అయ్య కాళ్లు మొక్కితేనే మంచి

కలెక్టర్ అవుతారా? లేకపోతే కాంగ్రెస్ కార్యకర్త అవుతారా మతి భ్రమించి మాట్లాడడం ఇకనైనా మానేయండి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తిని రగిలించేలా దీక్షా దివాస్

**మందమర్రి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):-**ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మరల రగిల్చే విధంగా, రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ సమాజాన్ని ఏకం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ దీక్షా దివాస్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని టిబిజికేఎస్ యూనియన్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన నవంబర్ 29 ని తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినంగా నిర్వహించా దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరగని సంతకం చేసి, ముద్ర వేసిన మహా నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొకసారి యాది చేసుకుంటూ, బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అనంతరం రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పి, మోసం చేసి, ఓట్లు దండుకొని, రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఈ సందర్భంగా దీక్షా దివాస్ విజయవంతానికి నిర్వహించావలసిన విధి విధానాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు బడికెల సంపత్, కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఓ రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి సూరిబాబు, తిరుపతిరెడ్డి, బోరిగం



వెంకటేష్, ఎండి అబ్బాస్, బర్ల సదానందం, మేడిపల్లి మల్లేష్, పల్లె నర్సింగ్, భూపెల్లి కనకయ్య, కొండల్ రావు, చేకొండ శంకర్, శివ నాయక్, పుష్పాల ఓదెలు, మొగురం శ్రీనివాస్, సాగర్ బాబు, పోషం, యువజన నాయకులు బట్టు రాజ్ కుమార్, రామ్ సురేష్, అందే శ్రీకాంత్, బేతి మల్లేష్, చక్రపాణి, కుమార్, తిరుపతి, రమేష్, తొగరి వెంకన్న, మొగురం రాకేష్, లింగమూర్తి, పట్టణ సోషల్ మీడియా ఇంచార్జ్ సీపెల్లి సాగర్ లు పాల్గొన్నారు.

# ఇద్దరు గంజాయి నిందితులను అరెస్టు చేసిన గజ్వేల్ పోలీసులు

- ఇద్దరు నిందితుల వద్ద నుండి పది కిలోల గంజాయి స్వాధీనం
- ఒక సెల్ ఫోన్ రికవరీ
- గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 27, (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట టాస్క్ ఫోర్సు పోలీస్ అధికారులతో పాటు గజ్వేల్ పోలీసులు నిఘాపెట్టి నూతన టెక్నాలజీ సహాయంతో చాకచక్యంగా గంజాయి అమ్ముతున్న నిందితులను పట్టుకున్నట్లు గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి తెలిపారు. బుధవారం ఏసీపీ విలేకరులతో మాట్లాడుతూ ఇద్దరు గంజాయి నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి పది కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. నిందితుల నుండి ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని వారిని గజ్వేల్ పోలీస్ స్టేషన్కు తరలించినట్లు చెప్పారు. ఈ సందర్బంగా ఏసీపీ నిందితుల వివరాలను వెల్లడించారు. అరికెల శేఖర్ తండ్రి రామచంద్రం, వయస్సు 23 సంవత్సరాలు, వృత్తి డ్రైవింగ్ అమ్మదీపూర్ గ్రామం, గజ్వేల్ మండలం, సిద్దిపేట జిల్లాకు చెందినవాడని, సుక్కసారి భాను ప్రసాద్ తండ్రి వెంకటేష్ వయస్సు 21 సంవత్సరాలు, వృత్తి హెచ్పీ గ్యాస్ డెలివరీ బాయ్, నివాసం మల్లబోయినపల్లి గ్రామం, జడ్చర్ల మండలం మహబూబ్నగర్ జిల్లా, ప్రస్తుత నివాసం సిరిసినగండ్ల సిద్దిపేట జిల్లా నివాసిగా ఉన్నాడని తెలిపారు.లి పరారీలో ఉన్న నిందితులు..! బోయిని నరేష్ తండ్రి రాములు, వయస్సు 23 సంవత్సరాలు, వృత్తి ఆటో డ్రైవర్, అమ్మదీపూర్ గ్రామం, గజ్వేల్ మండలం, సిద్దిపేట జిల్లా, వర్ధన్, నివాసం సీలేరు భద్రాచలంకు చెందిన నిందితులు పరారీలో ఉన్నట్లు చెప్పారు. సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, గజ్వేల్ పోలీసులు నిఘా పెట్టి టెక్నాలజీతో చాకచక్యంగా గంజాయి అమ్ముతున్న నిందితులను పట్టుకున్నారని తెలిపారు. కేసు వివరాలు తెలియపరుస్తూ అరికెల శేఖర్ తండ్రి రామచంద్రం, అదే గ్రామానికి చెందిన బోయిని నరేష్, సుక్కసారి భాను ప్రసాద్ ముగ్గురు కలిసి చెడు అలవాట్లకు బానిసయి గంజాయి అమ్మి డబ్బులు సంపాదిద్దామని నిర్ణయించుకొని సిద్దిపేట పరిసర ప్రాంతాలలో బైకులు దొంగతనం చేసి అదే మోటార్ సైకిల్ పై సీలేరుకు వెళ్ళి గతంలో 2, 3 సార్లు గంజాయి తీసుకొచ్చి గజ్వేల్, అహ్మదీపూర్ చుట్టుపక్కల గ్రామాల కూలీలకు యువకులకు రెట్టింపు ధరకు అమ్మినట్లు చెప్పారు. గత ఎనిమిది నెలల క్రితం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్మడానికి వెళ్లుచుండగా త్రీటౌన్ పోలీసులు పట్టుకొని గంజాయి మోటార్ సైకిల్ రికవరీ చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపినట్లు చెప్పారు. వారు బెయిల్ పై జైలు నుండి బయటకు వచ్చినట్లు తెలిపారు. గత వారం రోజుల క్రితం శేఖర్, నరేష్, గంజాయి తీసుకుని రావడానికి సీలేరు వెళుచున్నామని వారి స్నేహితుడు భాను ప్రకాష్ కు ఫోన్ చేయగా నాకు పని ఉంది నేను రాను నాకు గంజాయి కావాలని 7000 రూపాయలు శేఖర్ కు ఫోన్ పే చేశాదని, నరేష్ స్నేహితుడు చింటు బైకు తీసుకొని అరికెల శేఖర్, బోయిని నరేష్ ఇద్దరు భద్రాచలం సీలేరుకు వెళ్లి వర్ధన్ అనే వ్యక్తికి రూ. 30,800 వేల రూపాయలు ఇచ్చి 20 కిలోల గంజాయి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. మోటార్ సైకిల్ పై వస్తే ఎవరైనా పోలీసులు పట్టుకుంటారని అరికెల శేఖర్ ఒక బ్యాగులో పది కిలోల గంజాయి పెట్టుకొని హైదరాబాద్ వరకు బస్సులో వచ్చినట్లు, అక్కడి నుండి ఊరికి వచ్చి ఎవరైనా చూస్తారని అనుమానంతో ఊరు బయట గ్రామ శివారు మల్లన్న సాగర్ కట్ట వద్ద దాచి పెట్టినట్లు, గంజాయి కావాలని భాను ప్రసాద్ రాగానే అందులో నుండి అతనికి 2 కిలోల గంజాయి ఇచ్చాడని చెప్పారు. అరికెల శేఖర్, సుక్కసారి భాను ప్రసాద్ నిందితుల వద్ద నుండి పది కిలోల గంజాయి, ఒక సెల్ ఫోన్, రికవరీ చేసి ఇద్దరు నిందితులను గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని చెప్పారు. కేసు పరిశోధన కొనసాగుతుందని, త్వరలో నరేష్, వర్ధన్ ఇద్దరు నిందితులను పట్టుకొని అరెస్టు చేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా గంజాయి ఇతర పత్తు పదార్థాలు కలిగి ఉన్న, అమ్ముతున్నారని సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ మొబైల్ నెంబర్ 8712667100 నెంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, పెద్ద మొత్తంలో గంజాయి పట్టించే వారికి నగదు పురస్కారం అందజేస్తామని పోలీస్ కమిషనర్ తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లా గురించి కృషి చేస్తున్న పోలీసులకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. చాకచక్యంగా గంజాయిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ఇన్స్పెక్టర్లు జానకి రామ్ రెడ్డి, రమేష్, సిబ్బంది, గజ్వేల్ ఇన్స్పెక్టర్లు సైదా, ముత్యం రాజు, సిబ్బందిని పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ అభినందించారు. త్వరలో రివార్డ్ అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# నిధుల మంజూరు ఫుల్ - పనుల పర్యవేక్షణ నిల్

## భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబరు 27 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)** మహబూబాద్ జిల్లా, గూడూరు పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న, ఏకలవ్య గురుకుల పాఠశాల పనులను పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు. భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో, ఏర్పాటు చేస్తున్న ఏకలవ్య గురుకుల పాఠశాల, నేటి వరకు కూడా భవన పనులు ప్రారంభించకపోవడం బాధాకరం. నరేంద్ర మోడీ ప్రభుత్వం ద్వారా, 35,24,96,031/- కోట్ల రూపాయలు నిధులు మంజూరు. భవన స్థల వివాదంతో పనులు ఆగిపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పలుమార్లు ఎమ్మెల్యే, కలెక్టర్, ఉన్నత అధికారులకు విన్నవించుకున్న, కనీసం పట్టించుకునే పరిస్థితిలో లేని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం. ఇటు భూవివాదంతో రైతులు?, అటు భవిష్యత్తు కోసం విద్యార్థులు?. ఆందోళన చెందుతున్నారు. భవన పనులు ప్రారంభం 29/01/2024 నా చేపట్టిన పనులు, ఈరోజు వరకు పునాది స్థాయిలోనే నిలిచిపోవడం వారి నిర్లక్ష్య ధోరణికి నిలువెత్తు నిదర్శనం.



ప్రభుత్వం స్పందించి స్థల వివాదంలో ఉన్న రైతులను పిలిచి, వారి సమస్యలను పరిష్కరించి, భవన నిర్మాణ పనులను చిత్తశుద్ధితో, తక్షణమే చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, తరగతి గదులు, కనీస వసతులు సరిగ్గా లేక, కాంట్రాక్టు బిల్డింగ్ లో విద్యను బోధించడం ద్వారా, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని అన్నారు. వారి భవిష్యత్తు కూడా ఆగమ్య గోచరంగా తయారైందని, ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి, ఈ సమస్యను త్వరితగతిన తీర్చి, వచ్చే విద్యా సంవత్సరం నాటికైనా?, నూతన భవనంలో విద్య అందించే దిశగా చొరవచూపి, త్వరితగతిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ హెచ్చరించారు.

# గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు బూత్ కమిటీలు

## 6 గ్యారంటీల అమలులో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం
## రానున్న స్థానిక సంస్థలలో అన్ని ఎన్నికలలో బీజేపీ పార్టీ పోటీ చేసి సత్తా చాటుదాం
## కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలోని ఇంటింటికి తెలియజేయాలి
## బిజెపి రాష్ట్ర నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 27 తెలంగాణ పత్రిక** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీ లు అమలు చేయడంలో విఫలమైందని భాజపా సీనియర్ నాయకుడు,రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి విమర్శించారు. బుధవారం మండలంలోని నాచహల్లి గ్రామంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న వెంకటేశ్వర రెడ్డితో కలిసి బూత్ కమిటీ ఎన్నిక సందర్భంగా మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ నుండి వార్డ్ మెంబర్,సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పిటీసీ, సింగిల్ విండో ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటుదామని ప్రతినెలా చివరి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజానికంతో సంభాషించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విని కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలోని ఇంటింటికి తెలియజేయాలని గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసే ఉద్దేశంతో బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బూత్ కమిటీ అధ్యక్షుడిగా కావలి అంజనేయులు, కార్యదర్శిగా బర్ల మల్లేష్,మాన్ కీ బాత్ ప్రముఖ్ మిద్దె శ్రీకాంత్,వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ నవీన్,సభ్యులుగా సురేష్ గౌడ్,బర్ల వెంకటేష్,మిద్దె శివ, సాయికుమార్,శివకుమార్,లక్ష్మయ్య, పెంటయ్యలను ఎన్నుకున్నారు.

# రిటైర్డ్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ చెల్లించాలి

## రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**మందమర్రి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):** -సింగరేణిలో పనిచేసి మెడికల్ అన్ఫిట్, రిటైర్డ్ కార్మికులకు 11 వేజ్ బోర్డ్ రివైజ్డ్ పెన్షన్ అమలు చేస్తూ, రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని విశ్రాంతి కార్మికులు సింగరేణి యాజమాన్యాన్ని, కార్మిక సంఘాల నాయకులను కోరారు. బుధవారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణిలో పనిచేసి 2021 జులై తర్వాత రిటైర్డ్ అయిన కార్మికులకు 11వ వేజ్ బోర్డ్ లో చెల్లించవలసిన పెన్షన్ వెంటనే అమలు చేయాలన్నారు. గోదావరిఖని సీఎంపీఎఫ్ కార్యాలయం పరిధిలో ఐదువేల మంది రిటైర్మెంట్ కార్మికులు ఉన్నారని, కొత్త పెన్షన్ లేక పాత పెన్షన్ ఇవ్వడం వలన చాలీచాలని పింఛన్ తో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబికా దర్బార్ బత్తి సంస్థలో 15 సంవత్సరాలు పని చేసిన రిటైర్మెంట్ అయిన కార్మికులకు 150 గజాల ఇల్లు స్థలాన్ని ఇస్తున్నారని, అదేవిధంగా సింగరేణిలో 36 సంవత్సరాలు కష్టపడ్డా రిటైర్డ్ కార్మికులకు రెండు గుంటల స్థలం లేదని, సింగరేణిలోని ఖాళీ క్వార్టర్లు ఇవ్వాలని కోరారు.



విశ్రాంత ఉద్యోగుల సమస్యల గురించి యూనియన్ నాయకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యూనియన్ నాయకులు చొరవ తీసుకొని, రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో గెలిచిన యూనియన్ కార్యాలయల ముందు ధర్నాలు చేయుటకు వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు వాసాల శంకర్, శనిగారపు రాజేశం, బి అశోక్, ఈ రాజమౌళి, ఈర్ల సర్జన్, నెల్లి వీరయ్య, గసిగంటి మల్లయ్య, బచ్చలి భీమయ్య, ఎల్లయ్య లు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి

## బండి రజినీ కుమార్
## మాలల సింహ గర్జన సభ గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న దృశ్యం



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 28(తెలంగాణ పత్రిక)**ఎస్సీ వర్గీకరణతో మాల జాతి పై జరుగుతున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా డిసెంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న మాలల సింహ గర్జన గోడ పత్రికను బైరాన్ పల్లి గ్రామంలో మాల కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రజిని కుమార్ మాట్లాడుతూ మాలలు నేటికీ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని శాస్త్రీయ బద్దంగా వెనుక బాటుకు సంబంధించిన గణాంకాలు లేకుండా వర్గీకరణ కోరడం అసంబద్ధం, రాజ్యాంగ వ్యతిరేకమని, ఈ విషయాన్ని ప్రభుత్వాలు గ్రహించక పోతే మాల జాతి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మాలల బలాన్ని, ఐక్యతను చూపెట్టేలా డిసెంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్ లో జరిగే మాలల సింహ గర్జన సభకు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాధు కుమార్, జట్టి కుమారస్వామి ఎంపీటీసీ యుగంధర్, జట్టి ప్రశాంత్, విక్రమ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జట్టి సుప్రవీణ్, బిక్షపతి, చేరాలు, ఉపేందర్, రాములు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పాటిల్ జన్మదిన వేడుకలు

నిర్మల్ జిల్లా–లోకేశ్వరం–నవంబర్ 27–తెలంగాణ పత్రిక:– ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పాటిల్ జన్మదిన వేడుకలు లోకేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నారాయణ రావు పాటిల్ రాజకీయ నేపథ్యం చాలా మందికి ఇన్స్పిరేషన్ గా నిలుస్తుందని అందుకు తామంతా ఎప్పటికీ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పాటిల్ నేతృత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెబుతూ.. ఆయన జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వేర్వేరు చోట్ల జరిగినప్పటికీ కార్యకర్తలు, నాయకులు కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రరావు, ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ కపిల్, ప్రధాన కార్యదర్శి సోమ సుధీర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు హర్ష ప్రసాద్, నరేష్, రాజేశ్వర్, రాజు, సాయి ప్రసాద్, ఉపాధ్యాయులు కె శ్రీనివాస్, ముధోల్ నియోజకవర్గం యూత్ నాయకులు మహమ్మద్ షఫీ, సోషల్ మీడియా కన్వీనర్ గంగాధర్ దాసరి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మహిపాల్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా, బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు, వెంకటేశ్వర్లు, భోజన్న, లక్ష్మణ్, భాస్కర్, సృజన్, మహేందర్, రాకేష్, గంగాధర్ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.





# ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పుట్టినరోజు వేడుకలు నాచారంలోని ఏఎన్ఆర్ గార్డెన్ లో ఘనంగా జరిగాయి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 27 ( తెలంగాణ పత్రిక)**ఉప్పల్ నియోజకవర్గంలోని కార్పొరేటర్లు శాంతి సాయిజెన్ శేఖర్ శిరీష సోమశేఖర్ రెడ్డి ప్రభుదాస్ పన్నాల దేవేందర్ రెడ్డి బన్నాల గీతా ప్రవీణ్ మల్కాజ్గిరి నియోజకవర్గం పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి శేఖర్ జెన్



శేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో నాచారం ప్రధాన రహదారిపై మొక్కను నాటడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే మాటతో పూలు బొకేలు, శాలువాలు కాకుండా పుస్తకాలు తీసుకురావాలని తెలియజేయడంతో చాలా వరకు అభిమానులు పుస్తకాలు తదితర సామాగ్రిలు అందజేయడం జరిగింది.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):**-విద్యార్థులు విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అసుదుల్లా షరీఫ్ తెలిపారు. జిల్లాలోని లక్షెట్టిపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో విద్యార్థినీలకు బుధవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాల్యవివాహాలు గురించి, బాలిక విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా బార్ కౌన్సిల్ న్యాయవాదులు లీగల్ లిటిరసీ, సివిల్ సప్లై రూల్స్ చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే రమా కళ్యాణి, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు గడిగొప్పుల కిరణ్ కుమార్, సీనియర్ అడ్వకేట్ ఈ




రాజేశ్వరరావు, న్యాయవాదులు కార్వారు సురేందర్ పద్మ, శ్రీధర్, బార్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రాజేష్, న్యాయవాదులు రెడ్డిమల్ల ప్రకాశం, శివశంకర్, రవికుమార్, గణేష్, గాండ్ల సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ పనుల నిలిపివేత

## ప్రభుత్వం ప్రజలు, రైతుల తరపున తప్పకుండా ఉంటుంది.. అసత్య ప్రచారాలు నమ్మవద్దు-కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్ 27-తెలంగాణ పత్రిక:-** చాలా రోజుల నుండి తమ ప్రాంతంలో పరిశ్రమ పనులు నిలిపివేయాలని కోరుతూ దిలావర్పూర్ మండలంలోని నాలుగైదు గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ప్రజలు భారీ స్థాయిలో ఉద్యమాలు నిరాహార దీక్షలు చేసిన అనంతరం అధికారుల నుండి నాయకులనుండి ఎలాంటి హామీ రాకపోవడంతో మంగళవారం ఉదయం నుండి అర్ధరాత్రి వరకు బుధవారం సైతం నిర్మల్ బైంసా ప్రధాన రహదారిపై భారీ స్థాయిలో చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు ఇంటికి తాళం వేసి మరి రోడ్డుపై బైఠాయించి ఫ్యాక్టరీ పనులను నిలిపివేయాలని కోరుతూ పెద్ద మొత్తంలో ఆందోళన కార్యక్రమాలను చేయడం దాంతోపాటు నచ్చజెప్పడానికి వెళ్లిన ఆర్డీవో తో పాటు పోలీస్ అధికారి డిఎస్పీని సైతం బుధవారం గ్రామస్తులు నిర్బంధించడం పట్ల అటు పోలీసు వ్యవస్థ ప్రభుత్వ యంత్రాంగం ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకున్నట్లు తెలిసింది దాంతో మంగళవారం సాయంసమే జిల్లా కలెక్టర్ ఫ్యాక్టరీ పనులను నిలిపివేయాలని కోరుతూ చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి సంబంధించిన పూర్తి నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపడం జరిగిందని తెలియజేసినప్పటికీ రైతులు శాంతించకపోవడం వల్ల బుధవారం తిరిగి మళ్లీ దిలావర్పూర్ చుట్టుపక్క గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున రహదారిపై చేరుకొని మళ్లీ ఉధృతంగా రాకపోకలను నిలిపివేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ విషయం కాస్త ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అక్కడి ప్రాంత వాసులతో మాట్లాడి ఫ్యాక్టరీ పనులను పూర్తిగా నిలిపి వేస్తున్నట్లు ప్రకటించారు ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం తక్షణమే ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేయడంతో నిర్మల్ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఇదే విషయమై ఫ్యాక్టరీ యాజమాన్యం సైతం తనను సంప్రదించినట్లుగాను ఇటు ఆందోళన చేస్తున్న ఆ ప్రాంత రైతులు సైతం సంప్రదించినట్లు అను తెలిపారు బుధవారం వచ్చిన హామీ ద్వారా సంతోషంగానే ఉన్నట్లు దానికి తగ్గట్లుగానే ప్రభుత్వం తప్పకుండా రైతుల పక్షాన ఉంటుంది కాబట్టి ప్రజల కొరకు ఎలాంటి నిర్ణయమైనా తీసుకునే వీలుంది కాబట్టి ఎవరు ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకుండా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు ఆర్డీవోను నిర్బంధించిన విషయంలో గుండంపల్లి గ్రామానికి చెందిన పలువురిని పోలీసులు అరెస్ట్ చేస్తున్న నేపథ్యంలో గ్రామమంతా ఏకమై పోలీసులకు సహకరించకపోవడంతో భారీ బందోబస్తు మధ్య ఆందోళనకారులను నిలువరించే ప్రయత్నం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో జరిగింది మొత్తానికి రైతుల సంక్షేమం కోసం ఫ్యాక్టరీ పనులు తక్షణమే నిలిపివేస్తున్నట్లు తెలపడంతో ఎన్ని రోజులుగా చేస్తున్న నిరాహారదీక్షకు ఫలితం దక్కిందని చెప్పుకోవచ్చు అని పలువురు అంటున్నారు. దిలావార్ పూర్ మండలంలోని ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను నిలిపివేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలెవరు అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. అసత్య వార్తలు, పుకార్లు ప్రచారం చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.








# యోగా వల్ల మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు



**వెల్దుర్తి ప్రతినిధి నవంబర్ 27: తెలంగాణ పత్రిక:**మండల కేంద్రమైన వెల్దుర్తి లో బుధవారం అష్టంగా యోగ సభ్యులు అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. యోగా ద్వారా ఆరోగ్య మానసిక రుగ్మతలు, శారీర రుగ్మతలు తొలగిపోతాయని ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ప్రతిరోజు గంటపాటు యోగాసనాలు వేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గత కొంతకాలంగా అష్టాంగ యోగ అభ్యసించిన సభ్యులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు యోగ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ గౌడ్, శ్రీకాంత్ రమేష్ చందర్ ప్రదీప్ వీరేశం గంగరాజు కిష్టయ్య వెంకటేశం మహేష్ గౌడ్ గణేష్ తిరుపతిరెడ్డి బాలరాజు హరిబాబు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చొక్కాల గ్రామంలో యదేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలుపట్టించుకోని రెవిన్యూ అధికారులు




**(తెలంగాణ పత్రిక) వెంకటాపురం నవంబర్ 27** ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని చొక్కాల గ్రామంలో జోరుగా అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్న సోద్యం చూస్తున్న మండల రెవిన్యూ అధికారులు. ఏజెన్సీ 1/70 చట్టం నికి విరుద్ధంగా జరిగే ఏ పని నైనా గురుతర బాధ్యతను కలిగి ఉండవలసిన తాసిల్దారు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తు రాజ్యాంగ బద్దంగా ఏర్పాటైన చట్టాలను అపహాసం చేస్తూ ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతున్నారు మట్టి మాఫియా రెవిన్యూ కను సన్నులల్లో జరుగుతూ అక్రమంగా మట్టి తవ్వకాలను జరుగుతున్న చూసి చూడనట్టుగా ఎవరిస్తున్నారు దాని వెనక అంతర్యం ఏమిటో అని ప్రజల్లో తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది.మట్టి మాఫియాకు

# ఇప్పటికీ.. ఎప్పటికీ..నిర్మల్ పోలీస్.. మీ పోలీస్-ఎస్పీ జానకి షర్మిల

## మంత్రి సీతక్క చొరవతో సమస్య పరిష్కారం. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం సంతోషం..

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్ 27-తెలంగాణ పత్రిక:-** ఎంత పెద్ద సమస్య అయినా సంయమనం పాటిస్తే పరిష్కరించుకోవచ్చని, ఆవేశాలకు పోతే నష్టం తప్ప ఎలాంటి లాభం ఉండదని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీషర్మిల పేర్కొన్నారు. దిలావర్పూర్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం, రైతులు ప్రజలకు అనుకూలంగా ఆదేశాలు జారీ చేయడం హర్షనీయమని తెలిపారు. ఈ సమస్య పరిష్కరించడం లో జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క చాలా చొరవ తీసుకోవటం వల్ల సమస్యకు పరిష్కారం లభించింది. బాధిత రైతులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు విద్రోహకారులకు అవకాశం ఇవ్వకుండా, ఎప్పుడు కూడా తమ సమస్యను సానుకూలంగా పరిష్కరించుకునేందుకే మొగ్గు చూపాలని సూచించారు. దిలావర్ పూర్ ఘటనలో పోలీసు శాఖ పూర్తి సంయమనం పాటించిందని స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి తన వాహనంలోనే ఘెరావ్ చేయడంతో ఆర్డీవో రత్న కళ్యాణి అస్వస్థతకు గురయ్యారని, ఈ నేపథ్యంలోనే రోప్ పార్టీతో వెళ్లి, ఆర్డీవోను బయటకు తీసుకొచ్చి ఆసుపత్రికి పంపించామని వివరించారు. ఈక్రమంలో కొంతమంది ఆర్డీవో వాహనాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని, వారి ప్రయత్నాన్ని నిలువరించామని చెప్పారు. మంగళవారం ఉదయం నుంచి పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించిందని చెప్పారు. 61వ జాతీయ రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా సిర్గాపూర్, నర్సాపూర్, కల్లూరు తదితర చోట్ల ట్రాఫిక్ మళ్లింపులను చేపట్టామన్నారు. బుధవారం కూడా పోలీసు శాఖ శాంతియుతంగా వ్యవహరించిందన్నారు. పరిస్థితులు చేయి దాటి పోకుండా ఉండేందుకే కొంతమందిని అదుపులోకి తీసుకున్నామన్నారు.గ్రామస్తులు పోలీసులపై రాళ్లు విసిరినప్పటికీ లాఠీచార్జి చేయకుండా.. శాంతియుతంగానే సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లామని స్పష్టం చేశారు. దిలావర్పూర్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, రైతులు, సమీప గ్రామాల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఫ్యాక్టరీ పనులను ఆపివేస్తామని ప్రకటించడం హర్షనీయమని ఎస్పీ జానకీషర్మిల పేర్కొన్నారు.ఇప్పటికైనా ఆయా గ్రామాల ప్రజలు సంయమనం పాటించి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఆమె కోరారు.ప్రస్తుతం పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నది కాబట్టి ఎవరూ ఏ రకమైన అసత్య వదంతులను నమ్మి చట్ట వ్యతిరేక చర్యలు చేయవద్దని ఎస్పి జానకి షర్మిల గ్రామస్తులకు విన్నవించారు.



# మహా పాదయాత్రకు తరలిన ఉద్యమకారులు

## హుజూరాబాద్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారులు ప్రథమ ప్రాధాన్యతగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

**హుజూరాబాద్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)**బుధవారం రోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడకు ప్రారంభించడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ యాత్ర జరుగుతుంది., గత బి ఆర్ ఎస్ కెసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాలు ఉద్యమకారులను గుర్తించలేదు.,కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు తీరని అన్యాయం చేసింది.ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలము ప్రకటించడంతో ఈ ప్రభుత్వానికి ఉద్యమకారులు తమ వంతు అభినందనలు తెలుపుతూ వేములవాడ రాజేశ్వర స్వామివారికి మొక్కు తీర్చుకొనుటకు పాదయాత్ర చేయడం జరుగుతుందని ఉద్యమకారుల ఫోరం నాయకులు తెలిపారు.ఈ పాద యాత్రతో కరీంనగర్ రోడ్లన్నీ ఉద్యమకారులతో నిండిపోయినాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు ఓరుగంటి ఆనంద్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి,రాష్ట్ర యువజన కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, నియోజకవర్గం అధ్యక్షులు ఊకంటి మల్లాచారి, సంపత్, వేణుగోపాల్, మల్లేష్, మూడేళ్ల కుమారస్వామి, రాజబాబు , నీల నాగరాజు, అక్కపల్లి నవీన్, సతీష్, అఫ్జల్, మరియు జిల్లా వ్యాప్తంగా 1000 మందికి పైగా ఉద్యమకారులు పాల్గొన్నారు.



# మండల ప్రజా పరిషత్తుగా అక్బర్ పేట-భూంపల్లి

## - హర్షం వ్యక్తంచేసిన కాంగ్రెస్ నాయకులు

**దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):** దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట-భూంపల్లి మండలానికి మండల ప్రజా పరిషత్తుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినందుకు దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్ హర్షం వ్యక్తంచేశారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ అక్బర్ పేట-భూంపల్లి మండలాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క), జిల్లా ఇన్చార్జి మంత్రి కొండాసురేఖ, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు మండల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలలో కేవలం అక్బర్ పేట-భూంపల్లి మండలానికి తహశీల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 11 నెలలలో జీవో నెంబర్ 67 ద్వారా మండల ప్రజా పరిషత్తు కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం సంపూర్ణ మండలంగా ప్రకటించిందని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, మంత్రులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తాన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాలు యాదవ్, బేగంపేట తాజా మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, రవీందర్ రెడ్డి, బల్తె వెంకటేశం, శ్రీనివాస్ గౌడ్, పోతారం ముత్యాలు, మహమ్మద్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):-** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జిల్లాలోని నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుంబా స్థావరాలపై బుధవారం టాస్క్ ఫోర్స్, నీల్వాయి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి, 5లీటర్ల గుడుంబాను సీజ్ చేసి, 22 డ్రమ్ముల్లో సుమారు 4 వేల లీటర్ల బెల్లం పానకాన్ని, గుడుంబా తయారీ చేసే ముడి సరుకు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపీఎస్, ఐజి ఆదేశాల మేరకు నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని బుయ్యారం గ్రామ సమీప అడవుల్లో రహస్యంగా నిర్వహిస్తున్న గుడుంబా స్థావరాలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఇంటి పరిసరాలలో గుడుంబా తయారీ బట్టి నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి, ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. సమీప అడవిలో గుడుంబా తయారీ కోసం కలిపి ఉంచిన 22 డ్రమ్ముల్లో ఉన్న సుమారు 4 వేల లీటర్ల పానకాన్ని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు బుయ్యారం గ్రామానికి చెందిన కొరకుప్పుల సత్యక్క, ఆడేలింగు భాయ్ లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సిఐ రాజ్ కుమార్, ఎస్ఐ లచ్చన్న, టాస్క్ ఫోర్స్ సిబ్బంది, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

**కొడిమ్యాల నవంబర్ 27. (తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండల కేంద్రంతో పాటు హిమ్మత్రావు పేట నాచుపెల్లి గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా ప్రజలకు చైతన్య పరిచేందుకై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజా పాలన మరియు కుటుంబ సర్వే పైన ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగే విధంగా వారి ఆటపాటలతో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలు ప్రజలను చైతన్యపరచడంలో అగ్రగామిగా ఉన్నారని వీరు ఇలాంటి అవగాహన కార్యక్రమాలతోని ప్రజలకు ఉన్నటువంటి అనుమానాలను నివృత్తి చేసి చక్కటి కార్యక్రమాలను రూపొందిస్తున్నారని ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులను అభినందిస్తున్నానని వారన్నారు ఈ కార్యక్రమంలోఎంపీడీవో ఎంపీఓ పంచాయితీ సెక్రటరీలు సాంస్కృతిక సారధి కళాకారులు రాగుల పరుశురాం ఎములవాడ మహిపాల్ పలిగిరి రాజేందర్ పంచరి ప్రవీణ్ భోగే అశోక్ కారం రాజ్ కుమార్ సురేష్ నాయక్ కోట రమ్య రాజేశ్వరి రామడుగు పోచయ్య పాల్గొన్నారు.



# జిల్లాలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలు

**నస్పూర్, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల సమన్వయంతో విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 19 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాకారులు ఆట-పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బుధవారం నస్పూర్ మండల పరిధిలోని సీతారాంపల్లి, తీగల్‌పహాడ్ గ్రామాలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. రానున్న రోజుల్లో మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అవగాహన కల్పించారు. విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 30వ తేదీన జిల్లాలో పెద్ద ఎత్తున కళా ప్రదర్శన కార్యక్రమం తలపెట్టగా కళాయాత్ర జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది.



# డిసెంబర్ 4న పెద్దపల్లిలో ముఖ్యమంత్రి పర్యటన

**- గ్రూప్ 4 పరీక్షలలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత.**
**- సభకు అనువైన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–27(తెలంగాణ పత్రిక): డిసెంబర్ 4 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పెద్దపల్లి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన ప్రదేశాలలో ఒకటైన రంగంపల్లి – పెద్దకల్వల చివారులోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సభ నేపథ్యంలో స్థలాన్ని శుభ్రం చేయాలని, రేపు ఉదయం స్టేజ్ ఏర్పాటు కోసం హైదరాబాద్ నుంచి బృందం వస్తుందని,డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో ప్రజా పాలన విజయోత్సవ సభ జరగనుందని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని, ఈ సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు ఎంపికైన 9 వేల మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీచేయడంజరుగుతుందనితెలిపారు. జిల్లాలోఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే విజయరమణా రావు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఈఈ ఆర్%డ%బీ భావ్ సింగ్, విద్యుత్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ రైతు విజయోత్సవ సభను విజయవంతం చేద్దాం

**-కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డ**



మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27: తెలంగాణ పత్రిక ఈనెల 29 30 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు విజయోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులను, రైతులను కోరారు. బుధవారం మెదక్ జిల్లా పాపన్న పేట మండల పరిధిలోని కొత్తపల్లి రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటీ హాలులో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రైతులకు పెద్దపీట వేస్తూ బాసటగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించింది అన్నారు. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన మిగతా రైతుల రుణమాఫీ త్వరలో మాఫీ అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి బడ్జెట్లోనే 72,000 కోట్లు కేటాయించి ఇటు తెలంగాణ, అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో వ్యవసాయానికి అత్యధిక బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వంగా ఈ ప్రభుత్వం నిలిచిందన్నారు. గత యాసంగిలో రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని ఆ తర్వాత పంటకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత డిసెంబర్ లో రైతు భరోసా కొనసాగుతుందన్నారు. ఉగాది నుంచి రేషన్ షాపుల్లో ప్రజలకు సన్నబియ్యం ఇస్తామని మంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రప్రభుత్వంరైతాంగంపై ప్రత్యేక దృష్టి సాధిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మహబూబ్ నగర్ రైతు విజయోత్సవ సభకు మెదక్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవవింద్ నాయక్, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , మైనారిటీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆఫీస్ మోల్ సబ్, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి సందీప్ రమేష్ గౌడ్ ముజీభ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ భవనాన్ని ముట్టడించిన బిఆర్ఎస్ వి నాయకులు

**-దాసరి ఉష**




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–27 (తెలంగాణ పత్రిక): ఈ దుర్మార్గపు కాంగ్రెస్ పాలనలో తెలంగాణలోని గురుకుల పాఠశాలలో, హాస్టల్స్ లో వరుసగా ఫుడ్ పాయిజన్ వల్ల చాలా మంది విద్యార్థులు తమ ప్రాణాలను కోల్పోయారని, వందల మంది విద్యార్థులు అనారోగ్యం పాలైనా కానీ, నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం ఏంటని, ఇప్పటికైనా మన రాష్ట్ర ప్రభుత్వం కళ్లుతెరిచి నాణ్యమైన ఆహారాన్ని అందించి, అమాయక విద్యార్థుల ప్రాణాలను బలిగొనవద్దని డిమాండ్ చేస్తూ హైదరాబాదులోని సంక్షేమ భవనాన్ని ముట్టడించిన బి ఆర్ ఎస్ వి నాయకులు, పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వగ్రామానికి మృతి దేహం



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 27ఆర్మూర్ మండలంలోనిరాంపూర్ గ్రామానికి చెందిన గంట చిన్న ముత్తన్న(56) బతుకు దెరువు కోసం కొంత కాలం క్రితం గల్ఫ్ దేశం కతార్ వెళ్లాడు. అక్కడ అరబ్బుల ఇంట్లో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. యజమానితో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. రెండు రోజుల పాటు తన స్నేహితుల దగ్గర ఉన్నాడు. తిరిగి తన యజమాని దగ్గరకు వెళ్తున్నానని స్నేహితులతో చెప్పి అక్కడి నుంచి బయలు దేరాడు. యజమాని దగ్గరకు వెళ్లకుండి నవంబర్ 13న ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తన యజమాని అప్పటికే ఐడి కార్డు బ్లాక్ చేయడంతో మృతదేహం ఇండియాకు తీసుకురావడానికి 6000 రియల్(లక్షా యాభైవేలు) ఖర్చు అవుతుందని కతర్ అధికారులు తెలపడంతో ముత్తన్న స్నేహితులు తెలంగాణ గల్ఫ్ సమితి అధ్యక్షుడు మైదం మధును కలిసి విషయాన్ని తెలిపారు. ఆయన ఈ విషయాన్ని ఐసిబిఎఫ్కార్యవర్గసభ్యులసహకారంతోఎంబసిఅధికారులదృష్టికితీసుకు వెళ్లిమృతదేహాన్నిఐసిడబ్ల్యూఎఫ్ఫండ్తోమృతదేహాన్నిఇండియాకు ముత్తన్న పంపించారు. హైదరాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి స్వగ్రామం వరకు తెలంగాణ ప్రభుత్వం తరపున ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించారు. గత వారం రోజుల నుంచి నిరంతరం కష్టపడ్డ తెలంగాణ గల్ఫ్ సమితి అధ్యక్షుడు మైదం మధు, ఐ సి బి ఎఫ్ సెక్రెటరీ మహమ్మద్, శంకర్ గౌడ్, ఇండియా ఎంబాసి అధికారులకు ప్రవాసి సంక్షేమ సమితి అధ్యక్షుడు కోటపాటి నరసింహ నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

# నిడారంబరుడు పోటు ప్రసాద్ అకాల మరణం పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 27): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోటు ప్రసాద్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు విచారం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన లో సంతాపం తెలిపారు, ప్రజల సమస్యలపై అహర్నిశలు పోరాడుతూ, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రాణంపెట్టిన పోటు ప్రసాద్ ఒక ఆదర్శ నాయకుడిగా గుర్తుండిపోతారని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలకు జీవితాన్ని అంకితం చేసిన ఆయన ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించారని, ఖమ్మం జిల్లాను చైతన్యవంతంగా తీర్చిదిద్దడంలో పోటు ప్రసాద్ కృషి చిరస్మరణీయమని నామ కొనియాడారు. పోటు ప్రసాద్ లాంటి నాయకుడిని కోల్పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజా సంఘాలకు తీరని లోటు అని నామ అభివర్ణించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# గంజాయి కేసులు చేయించిన ఘనత వేములది..

**-కాంగ్రెస్ పై విమర్శలు తరువాత..**
**-ముందు మీ పార్టీని చక్కదిద్దుకోండి..**
**-డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి..**




నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 27బీఆర్ఎస్ పదేళ్లపాలనలో రైతులపై గంజాయి కేసులు నమోదు చేయించిన ఘనత మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిది అని డీసీసీఅధ్యక్షుడు.కాంగ్రెస్జిల్లాకార్యాలయంలోబుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..కాంగ్రెస్ పై విమర్శలు చేయడం బీఆర్ఎస్ సిగ్గులేని తనానికి నిదర్శనమని,మరీ హీనంగా అసత్యప్రచారంచేస్తున్నారనిఅన్నారు.ప్రశాంత్ఉద్దేశపూర్వకంగానే గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీను టార్గెట్ చేస్తూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. మొదలు బీఆర్ఎస్ పార్టీ ఇంటిని చెక్కపెట్టుకొనిఇతర పార్టీలపై విమర్శలు చేయాలని హితవు పలికారు.మరోసారి కాంగ్రెస్ పై విమర్శలు చేస్తే తగిన రీతిలో బుద్ధి చెప్పక తప్పదన్నారు.హైదరాబాద్ లో కేటీఆర్ బావమరిది నివాసంలో జరిగిన రేవ్ పార్టీపై బీఆర్ఎస్ నాయకులు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో మైనార్టీ అధ్యక్షుడు జావిద్ అక్రం, కోనేరు గంగాధర్,ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్,నర్సింగ్ రావు, సర్దార్ నరేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేట మండలం ఏర్పాటుకు ప్రభుత్వం గెజిట్ విడుదల.

**-మండల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు**



వెల్దుర్తి ప్రతినిధి నవంబర్ 27: తెలంగాణ పత్రిక:మాసాయిపేట మండల కేంద్రంలో మండల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 13 గ్రామాలను కలుపుతూ మాసాయిపేట మండలంను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడంతో ప్రజా ప్రతినిధులు ప్రజలు యువజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తంచేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద టపాకాయలు కాల్చి ఒకరికి ఒకరు మిఠాయిలను పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాసాయిపేట మండల ఏర్పాటుకు సహకరించిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మాసాయిపేట మండల కేంద్రము ఏర్పాటు చేయడంతో ప్రజల చిరకాల కోరిక తీర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిద్ధిరాములు గౌడ్ పిఏసిఎస్ డైరెక్టర్ నర్సింలు మాజీ ఉపసర్పంచ్ నాగరాజు గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ మసియోద్దీన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహా పాదయాత్రకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు



– ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–27 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ నుండి కరీంనగర్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్రకు జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని,రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయని,ఎన్నడు వినతిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపామని అన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తింపు ఇస్తామని 250 గజాల ఇంటి సలం,పెన్షన్ ఇస్తామని చెప్పడం పట్ల తమకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు.250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు ఉద్యమకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమను ప్రజా ప్రభుత్వంలో గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూనె రాజేశం, గోవుల రాజిరెడ్డి, విజయ్ కుమార్, బింగి రాజు, కట్ల ప్రతాప్, కల్వల తిరుపతి, శేనం చేరాలు, మేరా శంకరయ్య, పత్తి తిరుపతి రెడ్డి, కందుల సదా శివ, పలకల నరసింహారెడ్డి, మద్దల సంజీవ్, బండారి సుధాకర్, సతీష్ రవి, మారం మల్లేశం, మూల మల్లేశం, ఖాదర్ పాషా, చంద్రకళ, లలిత రాగూర్, అక్కపాక లక్ష్మీ, బండారు చంద్రయ్య, జాడి జంపయ్య, తెలంగాణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో స్మశాన వాటిక పునరుద్ధరీకరణ



సుల్తానాబాద్, నవంబర్–27 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల గ్రామానికి చెందిన స్మశాన వాటిక, పాలకుల నిర్లక్ష్యం కారణంగా కలుపు మొక్కలు, గడ్డి విపరీతంగా పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్, క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్ కుమార్,జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ వలస నీలయ్య లు మాట్లాడుతూ, స్మశాన వాటికలో పేరుకుపోయిన గడ్డి, తుంగను జెసిబి సహాయంతో శుద్ధి చేయడం జరిగిందని, స్మశాన వాటిక ఆధునికీకరణ కు పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు అవుతుందని, దీనికి దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి తోచిన సహాయం చేయాలని కోరారు. ఈ స్మశాన వాటికను ఆధునికీకరణ చేసినట్లయితే, సుల్తానాబాద్ పూసాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, మా లయన్స్ క్లబ్ తరపున వైకుంఠ రథాన్ని సమకూరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కో ఆర్డినేటర్ జూలూరి అశోక్, కార్యదర్శి పిట్టల వెంకన్న, కోశాధికారి పూసాల సాంబమూర్తి, ఎర్రబెల్లి సుదీర్ రావు,కోడూరి సతీష్, నరేందర్, హర్ష, తమ్మన వేణి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలి

## జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్



ప్రజలు స్వచ్ఛత పై దృష్టి పెట్టి జగిత్యాల మున్సిపాలిటీని పరిశుభ్రమైన ప్రాంతంగా తీర్చి దిద్దటానికి సహకరించాలని మున్సిపల్ చైర్పర్సన్ఆడువాలజ్యోతిలక్ష్మణ్అన్నారు.మంగళవారంజిల్లాకేంద్రంలో ని21వవార్డులోశానిటేషన్పనులనుమున్సిపల్చైర్పర్సన్పరిశీలించారు. ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ..మున్సిపాలిటీనిపరిశుభ్రంగాఉంచడం పతిఒక్కరిబాధ్యతఅన్నారు.ప్రతిరోజుఉదయమేకార్మికులుసహాయ్సెక్ట ర్ల, జవాన్లు వీధుల్లో తిరుగుతూ పారిశుధ్య పనులను పరిశీలించాలనిఆదేశించారు. కార్మికుల బయోమెట్రిక్ హాజరుశాతాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని, ప్రతి రోజు హాజరు నివేదిక ఇవ్వాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందించి ఆ సమస్యను ముందుగా పరిష్కరించాలన్నారు. వంద శాతం ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, వేరు చేసిన చెత్తను మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అల్లే గంగ సాగర్, వార్డ్ ఆఫీసర్స్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయం లో మాలాధారణలు



చొప్పదండి, తెలంగాణ పత్రిక, నవంబర్27 చొప్పదండి పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అయ్యప్ప భక్తులకు మాలాధారణలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్ తెలిపారు. బుధవారం కరీంనగర్, చొప్పదండి కి చెందిన పలువురు భక్తులు అయ్యప్ప స్వామి దీక్షలను ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీ చరణాచార్యులు చే మాలధారణ తీసుకోవడం జరిగిందన్నారు.మాలాధారణ వేసుకునే భక్తులందరికి ఈ సంవత్సరం నుండి అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎలిగేటి రాములు, బత్తిని ప్రశాంత్ భక్తులు పాల్గొన్నారు.

# ముత్తారం లో మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- రైతులు లాభదాయక మిర్చి పంట వైపు దృష్టి సారించాలి**
**- 40 లక్షల రూపాయలతో మహిళా సంఘాల ద్వారా చిల్లింగ్ యూనిట్**
**- ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–27 (తెలంగాణ పత్రిక): ముత్తారంలో పైలెట్ ప్రాజెక్టు కింద మహిళా సంఘాలచే మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం ప్రతినిధులతో ముత్తారంలో మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ మేనేజ్మెంట్ (ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం) వారి సహకారంతో ముత్తారం లో మహిళా సంఘాల ద్వారా 40 లక్షల పెట్టుబడితో మిర్చి పౌడర్, సాస్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు 20 లక్షల రూపాయలు ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం సంస్థ నుండి అందజేస్తారని, మరో 20 లక్షల రూపాయలు మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ తో యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఓడెడు, సీతంపేట గ్రామాలలో 750 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులను గుర్తించి, వారిని వరి పంట నుంచి మిర్చి పంట సాగు దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. మిర్చి యూనిట్ ఏర్పాటు ద్వారా రైతులను కూడా లాభసాటి పంటల దిశగా దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని అన్నారు.మిర్చి పంట పండించడం వల్ల రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశం ఉందని, మిర్చి యూనిట్ ఏర్పాటు పరిసర ప్రాంతాల్లో రైతులు వారి నుంచి విడిచి పంట సాగుకు డైవర్ట్ అయ్యే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని,రైతులు పండించే పంటకు మంచి మార్కెట్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటామని, నిర్దిష్టమైన మిర్చి రకం పంట సాగు వల్ల రైతులకు అధిక లాభం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్



# నీటి పారుదల ప్రాజెక్టుల కోసం సమీక్ష



వట్టిపల్లి, తెలంగాణ పత్రిక,నవంబర్ 27సంగారెడ్డి, ఆందోళ్, నారాయణఖేడ్ నియోజకవర్గాలకు సంబంధించిన ఇరిగేషన్ ప్రాజెక్టులు, పెండింగ్ పనులు, కొత్తగా చేపట్టాల్సిన పనులపై హైదరాబాద్ జలసౌధలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %ఁ%రాష్ట్ర వీర శైవ లింగాయత్ అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్ పటేల్ , మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నకిలీ వైద్యుల కలకలం...




నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి నవంబర్ 27నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో నకిలీ వైద్యుల బాగోతం వెలుగులోకి వచ్చింది. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం నిర్వహించిన తనిఖీల్లో పలువురు ఆర్ఎంపీలు, పీఎంపీలు ఎలాంటి అర్హతలు లేకుండానే క్లీనిక్‌లు నిర్వహిస్తున్నట్లు తేలింది. ఉమ్మడి జిల్లాలో 30 చోట్ల తనిఖీలు చేయగా.. అందులో 15 మంది నకిలీ వైద్యులే కావడం గమనార్హం. కాగా.. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు సమాచారం.ఉభయ జిల్లాల్లో ఆర్ఎంపీలు, పీఎంపీలు గతంతో పోలిస్తే ఐదింతలు పెరిగారు. కనీస అర్హతలు లేకపోయినా ప్రాథమిక చికిత్స పేరిట ఆస్పత్రి నెలకొల్పి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ప్రత్యేకించి వీరికి క్వాలిఫైడ్ వైద్యులు 30 నుంచి 50శాతం వరకు రెఫరల్స్ ఇవ్వడంతో ఆర్ఎంపీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చినట్లు తెలుస్తోంది. వీరిపై మొదటి నుంచి వైద్య ఆరోగ్య శాఖ ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో ఇబ్బడి ముబ్బడిగా క్లీనిక్‌లు పెరిగాయి.జిల్లా కేంద్రంలోనే..నిజామాబాద్, కామారెడ్డి జిల్లా కేంద్రాల్లో క్వాలిఫైడ్ వైద్యులు కలిగిన ఆస్పత్రులు దాదాపు 200కు పైగా ఉన్నాయి. వీటితో పాటు కాలనీల్లో, ప్రధాన కూడళ్లలో పలువురు ఆర్ఎంపీ, పీఎంపీ బోర్డులు తగిలించి ప్రాథమిక చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు. కొందరైతే ఏకంగా చికిత్స అందించేందుకు పడకలను ఏర్పాటు చేయడంతో పాటు కుట్లు వేయడం, ఎముకలు విరిగిన వారికి కూడా స్థానికంగానే సొంత వైద్యం అందిస్తున్నారు. కనీస పరిజ్ఞానం లేకున్నా చిన్నపాటి సర్జరీలు చేస్తున్నారు. ఇంతటితో ఆగకుండా క్వాలిఫైడ్ వైద్యులతో సమానంగా యాంటీ బయాటిక్స్ మందులు రాస్తున్నారు. ఈ కారణంగా వైద్యం వికటించి పలువురు ప్రాణాలు పోయిన ఘటనలున్నాయి. ఇటీవల వర్ని, ఇందల్వాయి, లింగంపేటలలో వైద్యం వికటించడంతో ప్రాణాలు కోల్పోయారు. అయినా యంత్రాంగం చోద్యం చూస్తుండడం విమర్శలకు తావిస్తోంది. కాగా.. తనిఖీల నేపథ్యంలో చాలాచోట్ల ఆర్ఎంపీలు, పీఎంపీల్లో గుబులు పట్టుకుంది. చాలా మంది క్లీనిక్‌లు మూసివేశారు.అర్హత లేకుండా ప్రాక్టీస్ చేస్తే కేసులుఅర్హత లేకుండా ప్రాక్టీస్ చేస్తే కేసులు నమోదు చేస్తామని మెడికల్ కౌన్సిల్ అధికారులు తెలిపారు. నకిలీ వైద్యులపై రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో తనిఖీలు చేసి 15 మందిని గుర్తించామని.. వీరిపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఎవరైనా ఐవీ, యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్స్ ఇచ్చినా చట్టరీత్యా శిక్షార్హులవుతారని పేర్కొన్నారు.

# మైనర్ ను వేధించిన ఎంబీటీ నాయకుడు....

**-అదుపులోకి తీసుకున్న పోలీసులు...**



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 27మైనర్ ను వేధించినకేసులో ఎంబీటీ నగర అధ్యక్షుడు బాసిద్ (50) ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మలపల్లికి చెందిన బాసీద్ స్థానికంగా ఉండే 15 ఏళ్ల బాలికను స్కూల్ కు, కిరాణా దుకాణానికి వెళ్లే సమయంలో రోజూ వేధించడంతో సదరు బాలిక కుటుంబ సభ్యులకు తెలిపింది. వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బాసిద్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# నిజమాబాద్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన వనపర్తి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్



తెలంగాణ పత్రిక: పాన్గల్ మండలం ప్రతినిధి నవంబర్ 27 ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం ను మధ్య దళారుల అమ్మి మోసపోవద్దని వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ అన్నారు. సోమవారం పానుగల్ మండలంలోని నిజామాబాద్ గ్రామంలో సింగల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం సన్నరకం కు రూ. 500 బోనస్ ఇస్తుండడం తో రైతుకు అదనంగా ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. రైతులకు ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమం లో ఏవో రాజ వర్ధన్ , సీఈఓ భాస్కర్ గౌడ్, ఏ ఈ ఓ శైలజ,. లిమండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి. మాజీ జడ్పీటీసీ కేతేపల్లి రవి, మాజీ సర్పంచ్ జయరాములు సాగర్.నాయకులు. పుల్లారావు.రామ్ చందర్. నరేందర్ గౌడ్ గ్రామ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గణేష్. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు అందించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27: తెలంగాణ పత్రిక హవెలిఘాపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి గారి సౌజన్యంతో పుస్తె మట్టెలను హవెలి ఘనపూర్ గ్రామ మాజీ సర్పచ్ మేకల సునీత సాయిలు ద్వారా వధువు పెళ్ళికి కు పుస్తెమట్టెలు పంపించారు. బుధవారం నాడు మాజీ సర్పంచ్ మేకల సునీత సాయిలు పూసల లక్ష్మి కృష్ణ దంపతుల కూతురు వధువు హేమలత కు పార్టీ నాయకులు పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా హవెలిఘనపూర్ గ్రామం తరపున మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామచంద్రారెడ్డి, కమ్మరి ఆంజనేయులు, గుండ సత్యనారాయణ,కుమ్మరి శేఖర్,మన్నె శ్రీనివాస్, పోచెందర్,శ్రీకాంత్, నాగరాజు,ఎరుకల కుమార్, కల్ల అరవింద్, పూసల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యునికి ఆర్థిక సహాయం అందజేత

**-రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 27:మిర్యాలగూడ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యుడు మల్లవరపు సత్యనారాయణ పక్షవాతంతోఅనారోగ్యకారణంగాషాపునడపలేనీపరిస్థితిలోఉండటం వల్ల ఆరోగ్యరిత్య తీవ్ర ఇబ్బందులు పడడం గమనించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆళ్లగడప గిరిధర్ నాయి సహకారంతో నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు జంపాల సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు రాయించు నరసింహ లు కలసి మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులకు తెలియజేయగా వారి సహకారంతో 16,500 రూపాయలను బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా ఇబ్బందులు కలిగినట్లయితే తమ దృష్టికి తీసుకు వస్తే తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని, నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉండి ఎవ్వరికీ అయ్యిన ఆపద వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నాయి బ్రాహ్మణు అందరూ కలిసికట్టుగా ఉండాలని సంఘం అభివృద్ధికి పాటు పడాలన్నారు.ఆర్థిక సహాయం అందించిన వారిలో కేతపల్లి యాదగిరి,గోలి యాదగిరి, రాచమల్ల పెద్ద వీరయ్య, రాయించు స్వామి, అలుగుబెల్లి వెంకట్, మహేశ్వరపు రవి,ఇటికాల సత్యనారాయణ,నేరేడు కొమ్మ వెంకన్న,మహేశ్వరపు నరేష్, మానియాస్ యాదగిరి, రామకృష్ణ,అశోక్ లు అందజేశారు.ఆర్థిక సాయం అందించిన వారికి పట్టణ కార్యదర్శి,కోశాధికారి సైదులు వెంకన్నలు నాయి బ్రాహ్మణ పట్టణ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం...





**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ సువాసిని రెడ్డి**

వెల్దుర్తి ప్రతినిధి నవంబర్ 27: తెలంగాణ పత్రికమండలంలో విద్యార్థులు నిరుద్యోగులకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దుతామని జిల్లా గ్రంథాలయ బోర్డ్ చైర్మన్ సుహాసిని రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని ఆమె పరిశీలించారు. త్వరగా పనులు పూర్తిచేసి గ్రంథాలయం ప్రారంభంకి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ. నెల రోజుల్లో గ్రంథాలయం ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యంకు పెద్దపీట వేస్తుందని ఆమె అన్నారు. యువతకు ప్రజలకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులోఉండేవిధంగాగ్రంథాలయాలనుతీర్చిదిద్దుతున్నామని అవకాశాన్ని ప్రజలు యువత సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన నేపథ్యంలో గ్రంథాలయాల్లో అన్ని రకాలలో పాఠ్య పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, జిల్లా మహిళా మండలాధ్యక్షురాలు ముత్తబాయ్, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, శేఖర్ గౌడ మాజీ ఎంపీటీసీ దండు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మిఖ తనిఖీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్





కోరుట్లతెలంగాణపత్రికనవంబర్27.మెట్‌పల్లిమరియుకోరట్ల పట్టణలలోనిప్రభుత్వఆసుపత్రులనుఎమ్మెల్యే డా.సంజయ్, ఆకస్మిఖ తనిఖీ చేశారు..ఆసుపత్రులను సందర్శించి మెడికల్ లో రోగులకు ఇచ్చేటువంటి మాత్రలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు మాత్రలు ఎప్పుడు అందుబాటులో ఉంచాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బంది కాకుండా ఉండాలని చెప్పారు..రోగుల దగ్గరికి వెళ్లి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకున్నారు వైద్యులు ఎలా ట్రీట్మెంట్ చేస్తున్నారానితెలుసుకున్నారు..వంటశాలను సందర్శించి ఎలాంటి ఆహారం అందిస్తున్నారని ఏప్పటికప్పుడదు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు..రిజిస్టర్ ను పరిశీలించారు ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారుకోరుట్ల పట్టణంలోని డయాలసిస్ సెంటర్ ని పరిశీలించారు.మెట్‌పల్లిలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నటువంటి ఆసుపత్రి భవనాన్ని పరిశీలించరు మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆ విషయాన్ని చర్చించినప్పటికి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని విచారం వ్యక్తం చేశారు.

# స్మశానం లోనే బ్రతుకు నెట్టుకొస్తుంది



జగిత్యాల పట్టణం నవంబర్27( తెలంగాణ పత్రిక)కన్న కొడుకులు పట్టించుకోకుండా గెంటేసిన వృద్ధురాలికి శ్మశానం ఆశ్రయమిచ్చింది. మరో కొడుకు పింఛను డబ్బుల కోసం పైశాచికంగా ప్రవర్తించి నెట్టివేయడంతో విరిగిన కాలుతో శ్మశానంలోనే బతుకు నెట్టుకొస్తుంది.ఈ హృదయ విదారకమైన ఘటన జగిత్యాల పట్టణంలో చోటు చేసుకుంది. జగిత్యాలలోని చిలుకవాడకు చెందిన రాజవ్వను కన్న కొడుకులు ఆలనపాలన చూడకుండా ఇంట్లో నుండి వెళ్లగొట్టారు. ముగ్గురు కొడుకులు పట్టించుకోకపోవడంతో పది రోజులుగా శ్మశానంలోనే గడుపుతూ వస్తుంది. ఈ విషయం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో స్పందించి వెంటనే వృద్ధురాలికి చికిత్స అందించారు. ఆ తర్వాత సఖి కేంద్రానికి తరలించి ఆశ్రయం కల్పించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసి వృద్ధుల సంరక్షణ చట్టం కింద తగు చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి నరేష్ తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ప్రజా పాలన విజయోత్సవాలు...



కోరుట్ల (తెలంగాణ పత్రిక )నవంబర్ 27.కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ప్రజా పాలన విజయోత్సవాలు పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి గంగుల నరేశం తెలిపారు. ఈ సందర్భంగా "పునరుత్పాదక ఇంధన వనరు" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో మండలంలోని 16 మంది వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు హాజరై పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం ఎస్.హిమాని 9వ తరగతి జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ కోరుట్ల, ద్వితీయ స్థానం కె.హిమజ 9వ తరగతి జెడ్పీహెచ్ఎస్ పైడుమడుగు, తృతీయ స్థానం టి. శ్రీప్రణవి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు నిలిచారు. విజేతలు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనడంవలసి ఉంటుందని ఎంఈఓ గంగుల నరేశం తెలిపారు.

# 24గంటలు అందుబాటులో పెట్రోల్ పంపు

## -రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం..
## - గునుకులపల్లె పెట్రోల్ పంపు పున:ప్రారంభోత్సవంలో
## -సింగిల్-విండో చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి



చిగురుమామిడి,నవంబర్27(తెలంగాణపత్రికరైతులకు,వినియోగదారులకు 24గంటలు అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా గునుకులపల్లెలో బిపిసిఎల్ పెట్రోల్,డీజిల్ పంపును పున:ప్రారంభోత్సవం చేసినట్లు చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లెలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్,డీజిల్ పంపును కరీంనగర్ సిఎస్ సేల్స్ మేనేజర్ శరణ్ జిత్, పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి పున: ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరముల నుండి పెట్రోల్ పంపు మూసి వేయబడిందని, మూసివేసిన పెట్రోల్ పంపును తిరిగి ప్రారంభించడం రైతులకు శుభపరిణామమని వారు పేర్కొన్నారు.బిపిసిఎల్ పెట్రోల్,పంపును కన్స్యూమర్ నుండి రిటైల్ అవుట్లెట్ కమర్షియల్ గా మార్చడం జరిగిందని రమణారెడ్డి చెప్పారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం నిరంతరం పనిచేస్తుందని,సహకార సంఘం అభివృద్ధికి పరస్పర సహకారం తప్పనిసరి అని పేర్కొన్నారు.ఈ పెట్రోల్ పంపును ప్రైవేటు పంపులకు దీటుగా వినియోదారులకు,రైతులకు 24గంటలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక చేసినట్టు చెప్పారు.ఈ అవకాశాన్ని రైతులు,ఈ ప్రాంత వినియోగదారులు సద్వినియోగం చేసుకొని సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని రమణారెడ్డి కోరారు.పెట్రోల్పంపపున:ప్రారంభోత్సవానికి సహకరించిన నాస్కాబ్ చైర్మన్, కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షులు కొండూరు రవీందర్ రావుకు సింగిల్విండోచైర్మన్మణారెడ్డి,పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్లు ముద్రకోల రాజయ్య, కూతురు రవీందర్ రెడ్డి,పోతరవేని శ్రీనివాస్,తాళ్లపల్లి తిరుపతి గౌడ్,అందే స్వామి,పేరాల లక్ష్మి, మాచమల్ల లచ్చవ్వ,సింగిల్ విండో సీఈవో కాటం నరసయ్య,సంఘ సిబ్బంది,రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను కలిసిన శ్రీరంగాపూర్ ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు.



తెలంగాణ పత్రిక నవంబర్ 27 శ్రీరంగాపూర్ మండల ఎస్సి ఫెడరేషన్ సభ్యులు. రాష్ట్ర ఎస్సీ ఫెడరేషన్ అధ్యక్షులు పసుపుల రామకృష్ణ, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షుల నాగనమోని చెన్న రాముడు సమక్షంలోని వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్ నందు రాష్ట్ర ఎస్సీ ఫెడరేషన్ అధ్యక్షులు పసుపుల రామకృష్ణ, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు నాగనమోని చెన్నరాముడు,బహుజనమేధావిచుక్కాకేశవులుమర్యాదపూర్వకంగా కలిసిన శాలువలతో సన్మానించారు, అదే విదంగా ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు రాష్ట్ర నాయకత్వమును బలపరిచే విధంగా మరియు జిల్లా నాయకత్వంను బలపరిచే విధంగా కొన్ని సలహాలు సూచనలు తీసుకోవడం. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ బి.రమేష్, మండల శ్రీరంగాపూర్ మండల ఎస్సీ పెడరేషన్ కన్వీనర్ జె పర్వతాలు, మండల సెక్టార్ కన్వీనర్ జె.ఆశన్న, పట్టణ ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ కె.రవి, మండల సెక్టార్ ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాసులు, మండల యూత్ కన్వీనర్ జె.వంశీ, పట్టణ కోశాధికారి, జె రాముడు, బిసి ఫెడరేషన్ నాయకులు శివకుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివస్ ను విజయవంతం చేయండి...



మందమర్రి టౌన్, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):ఈ నెల 29న నిర్వహించనున్న దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ యూనియన్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ కోరారు. బుధవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మేడిపల్లి సంపత్ మాట్లాడుతూ, ఈనెల 29న నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్, రాజా రమేష్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జె రవీందర్ టిబిజీకేఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ బడికల సంపత్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఓ రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టి సీనియర్ నాయకులు బండారు సూరిబాబు, తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేష్ , ఎండి అబ్బాస్, బర్ల సదానందం, మేడిపల్లి మల్లేష్, పల్లె నర్సింగ్, భూపెల్లి కనకయ్య, కొండలరావు, చేకొండ శంకర్, శివ నాయక్, పుషల ఓదెలు, మొగురం శ్రీనివాస్, సాగర్ బాబు, పోషం, యూత్ నాయకులు బట్టురాజ్ కుమార్, రామ్ సురేష్, అందే శ్రీకాంత్, బేతి మల్లేష్, చక్రపాణి, కుమార్, తిరుపతి, రమేష్, తొగరి వెంకన్న మొగురం రాకేష్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన... ధాన్యం త్వరితగతిన తరలించాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## - కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ 100 శాతం పూర్తి చేయాలి
## - అప్పన్న పేట గ్రామంలో కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-27 (తెలంగాణ పత్రిక): ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం 17 రాగానే కొనుగోలు చేసి త్వరితగతిన తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని, 100% కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ ఎమ్మెల్యే గారు తులం బంగారం ఏది..

## -చెక్కుల పంపిణీలో ఓ మహిళ నుండి ఎదురైన ప్రశ్న
## -దృశ్యం కవర్ చేస్తున్న విలేకరిపై దుర్భాసులాడిన ఓ కాంగ్రెస్ నాయకుడు అతని అనుచరులు..



తెలంగాణ పత్రిక: ఖమ్మం: కొనిజర్ల (నవంబర్ 26) -ఓ ఎమ్మెల్యే గారుతులంబంగారంఏది..అంటూతనికళ్ళలోఓమహిళప్రశ్నించిందిఎన్నికలకు ముందు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారు ఏడాది గడిచినా ఇప్పటివరకు ఇవ్వలేదు ఎప్పుడు ఇస్తారు చెక్కుల పంపిణీదేముంది ఈ చెక్కులు కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఇచ్చారు మీ గొప్పతనం ఏముంది అని ఓ మహిళ అడిగింది కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామంలో రైతు వేదిక వద్ద మంగళవారం జరిగిన సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఓ మహిళ ఎమ్మెల్యేను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మహిళలకు 2500 పెన్షన్ ఇవ్వాలని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నిలదీసినట్టుగా మాట్లాడారు మహిళలు అడక్కపోయినా ఉచిత బస్సుపాస్ పెట్టారని రద్దీ పెరిగినప్పటికీ బస్సులు పెంచకుండా మహిళలు నిత్యం ఘర్షణ పడే విధంగా చేశారని అన్నారు. గర్భిణీ స్త్రీలకు పసిపిల్ల తల్లులకు వృద్ధులకు వికలాంగులకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఒక్కసారిగా మహిళ నుండి ఎదురైనా పరిణామంతో ఎమ్మెల్యే విస్తుపోయారు ఆ మహిళ సముదాయిస్తూ అన్ని హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని త్వరలోనే ఇచ్చిన అన్ని హామీలు ప్రభుత్వ నెరవేరుస్తుందని చెపుతుండగా కొనిజర్ల ఓ కాంగ్రెస్ నాయకుడు మహిళను పక్కకు నెట్టారు ఈ మొత్తం దృశ్యాలను కవర్ చేస్తున్న తెలంగాణ పత్రిక, విలేకరిని వీడియోలు తీయొద్దంటూ కొనిజర్ల ఓ నాయకుడు అతని అనుచరులు దుర్భాషలాడుతూ విడియో డిలీట్ చెయ్ అని బెదిరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ మండల అధ్యక్షులు వద్దే నారాయణ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కోసూరు శ్రీనివాసరావు మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## -భాజపా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ : ఏలే చంద్రశేఖర్



వలిగొండ మండలం తెలంగాణ పత్రిక నవంబరు 27.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన మైసొళ్ళ రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న వెంటనే వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు 10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ప్రముఖ వ్యాపారవేత్త భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎలె చంద్రశేఖర్. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్లసుదర్శన్, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బందారపు లింగస్వామి, సీనియర్ నాయకులు దంతూరి సత్తయ్య గౌడ్, జిల్లా సభ్యత్వ ప్రముఖ రాచకొండ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, ఉపసర్పంచ్ మైసోళ్ళ మత్స్యగిరి, బిజెపి మండల ఉపాధ్యక్షులు గంగాధారి దయాకర్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శివ, మండల మాజీ అధ్యక్షుడు మైసొల్ల రామ నర్సు, ఐడియా వెంకటేశం, మైసోళ్ళ యాదగిరి, మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్డి ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ తిరుపతి రెడ్డికి ఘన సన్మానం



చిగురుమామిడి,నవంబర్27(తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డిని చిగురుమామిడి రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక సంగం గౌరవ అధ్యక్షులు వంటకాల సంపత్ రెడ్డిల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన కంది తిరుపతి రెడ్డికి రావడం హర్షనీయమని,చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టే కార్యక్రమంలో పాల్గొని రెడ్డి సంఘ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు సంపత్ రెడ్డిలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఐక్యవేదిక ఉపాధ్యక్షులు సంధి రాజిరెడ్డి,జంగా రాజిరెడ్డి,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,శ్యామకూరసంపత్రెడ్డి,తదితరులుపాల్గొన్నారు.చిగురుమామిడి,నవంబర్27(తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డిని చిగురుమామిడి రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక సంగం గౌరవ అధ్యక్షులు వంటకాల సంపత్ రెడ్డిల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన కంది తిరుపతి రెడ్డికి రావడం హర్షనీయమని,చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టే కార్యక్రమంలో పాల్గొని రెడ్డి సంఘ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు సంపత్ రెడ్డిలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఐక్యవేదిక ఉపాధ్యక్షులు సంధి రాజిరెడ్డి,జంగా రాజిరెడ్డి,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,శ్యామకూర సంపత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

## -అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎల్ డి ఎం మరియు ఎస్



.తెలంగాణ పత్రిక ప్రతినిధి 28 మహబూబ్నగర్ జిల్లా నవపేట్ మండల కేంద్రంలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నవపేట్ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు గల ఆవరణలో ఏఎస్ఐ జనార్దన్ మరియు బ్యాంక్ మేనేజర్ మరియు మహబూబ్నగర్ జిల్లా ఎల్డీఎం మంద బాద్ వారి సమక్షంలో సామాజిక మాధ్యమాలలో వచ్చే ఓటీపీలు గాని చెప్పకూడదని అలాగే ఎలాంటి ఆవాంఛనీయ కాల్స్ వచ్చిన లిఫ్ట్ చేసి లింకులపై నొక్కమంటే నొక్కకూడదని బ్యాంకు వాళ్లు ఎవరు ఫోన్ చేసి పాన్ కార్డు ఆధార్ కార్డు బ్యాంకు పాస్బుక్ వివరాలు అడిగిన ఎవరికి పొరపాటున కూడా చెప్పవద్దని అలాంటి కాల్స్ బ్యాంకు నుండి గాని చేయరని ప్రజలకు గుర్తు చేశారు. అనుమానంగా ఉన్న కాల్చని నెంబర్లని వెంటనే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయాలని ప్రజలకు అవగాహన సదస్సులో వివరించారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట ఏఎస్ఐ జనార్ధన్ మహబూబ్నగర్ ఎల్డిఎం నవాబుపేట ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మరియు సి ఎఫ్ సి కన్సిలర్ ఆనంద్ శిరీష శాంత మహబూబ్నగర్ రూరల్ సి ఎఫ్ ఎల్ నరేష్ గ్రామస్తులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుల్జా భవాని పూజ కార్యక్రమం లో పాల్గొన్న దుష్యంత్ రెడ్డి.



తెలంగాణ పత్రిక ప్రతినిధి 29 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని,కాకర్జాల తండాలోఎల్.హెచ్.పి.ఎస్అధ్యక్షులు సంతోష్ నాయక్ తుల్జా భవాని(దసరా) పూజకు డిసిసి మాజీ అధికార ప్రతినిధి దుశాంత్ రెడ్డిని ఆహ్వానించారు. పూజలో నవాబు పేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జనంపల్లి దుష్యంత్ రెడ్డి, పాల్గొని వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలోఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగం,దేపల్లి వెంకటేష్, కారుకొండ భూపాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ శంకర్ నాయక్, కాకర్జాల ఎండి ఉమర్,తదితరులు పాల్గొన్నారు

# అస్తి పన్నును 100 శాతం వసూలు చేయాలి




**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణపత్రిక,నల్లగొండనవంబర్27:ఆస్థిపన్నునునూటికినూరుశాతంవసూలుచేయాలనిజిల్లాకలెక్టర్ఇలాత్రిపాఠిమున్సిపల్అధికారులుఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.అన్ని విభాగాల సిబ్బంది,వారి విధులు తెలుసుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ ద్వారా వసూలు చేసే ఆస్తి పన్నుకు సంబంధించి నూటికి నూరు శాతం వసూలు చేయాలని, ముఖ్యంగా మున్సిపాలిటీ ద్వారా ఆదాయం వచ్చే కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.మున్సిపాలలిటీ పరిధి లో చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెయిడ్ లైసెన్సులకు సంబంధించి 100 శాతాన్ని వసూలు చేయాలని అన్నారు. మున్సిపాలిటీ ద్వారా చేపట్టిన పనులన్నీటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ సిబ్బంది ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిందిగా ఆదేశించారు.నల్గొండ మున్సిపాలిటీకి జిల్లా యంత్రాంగం తరఫున నూటికి నూరుశాతంసహకారాన్నిఅందిస్తామనితెలిపారు.మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పబ్లిక్ హెల్త్ ఈ ఈ సత్యనారాయణ, మున్సిపల్ మేనేజర్ శైలజ, స్థానికత తహసిల్దర్ శ్రీనివాస్ తదితరులు ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు.

# రైతు సదస్సు విజయవంతం చేయండి



తెలంగాణ పత్రిక నవంబర్ 27 వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం, మహబూబ్ నగర్లో ఈనెల 30 న నిర్వహించే రైతు సదస్సు కు రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలి. ఆధునాతన సాగు పద్ధతులపై వ్యవసాయ శాఖ, ఉద్యానవన,పశుసంవర్ధక శాఖ అధర్వంలో ఈ నెల 28 నుంచి 150 స్టాళ్లతో వివిధ రకాలను వ్యవసాయ ఉత్పత్తుల ఏర్పాటు చేసి ప్రదర్శన ఇస్తారు. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చైర్మన్ జి.చిన్నారెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు ఉన్నంత అధికారులు పాల్గొంటున్నారు కావున రైతులందరూ ఈ సదస్సును విజయవంతం చేయాలని పెబ్బేరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు హరి కుమార్ రెడ్డి టౌన్ కిసాన్ సేల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు కృపాకర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి పాతపల్లి చంద్రశేఖర్ తదితరులు ప్రకటన చేశారు.

# నవాబుపేట కేజీబీవీ స్కూల్లో పూరీలు చేస్తూ స్వల్ప కాలిన గాయాలతో బయటపడ్డ విద్యార్థిని

**-సంఖ్యను బట్టి కూడా చపాతి మరియు పూరి యంత్రాలను ఇవ్వాలి. విద్యార్థినుల తల్లిదండ్రులు.**



తెలంగాణ పత్రిక ప్రతినిధి 28 మహబూబ్నగర్ జిల్లా. కేజీబీవీ స్కూల్లో సాయంత్రం భోజనానికి విద్యార్థులే పూరీలు వేస్తూ మరుగుతున్న నూనె అనుకోకుండా చెయ్యి పైన కాలి పైన పడటంతో స్వల్ప కాలిన గాయాల పాలైన ఘటన నవాబుపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ స్కూల్లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే విద్యార్థులు రాత్రిపూట భోజనం కోసం వంట మనుషులతో పాటు విద్యార్థులు కూడా కొంతమంది పూరీలు వేస్తూ అవగాహన లేని విద్యార్థుల చేత పూరీలు వేయించడంతో మరుగుతున్న నూనె తొమ్మిదవ తరగతి చదువుతున్న జల్సా అనే విద్యార్థిని చేతి పై పడి స్వల్ప కాలిన గాయాలతో బయటపడింది. మోకాలి పైన కూడా స్వల్ప కాలిన గాయాలయ్యాయి. అనంతరం విద్యార్థిని వల్ల అమ్మకు కేజీబీవీ సిబ్బంది కాల్ చేసి రప్పించి నవాబుపేట పిహెచ్సి ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రధమ చికిత్స చేయించి తల్లితో పాటు ఇంటికి పంపించారు.అయితే దాదాపు 400 నుంచి 500 మంది విద్యార్థులకు టిఫిన్ గాని చపాతీలు పూరీలు గాని తయారు చేయడంలో విద్యార్థులు కూడా వంట చేయడం లో పాల్గొంటారని స్వయంగా ఉపాధ్యాయురాలు వివరించారు.అయితే దాదాపు అంతమందికి చపాతీలు గాని పూరీలు గాని టిఫిన్ ఇడ్లీలు కానీ ముగ్గురు నలుగురు వంట మనుషులతో సాధ్యం కాక విద్యార్థుల చేత కూడా ఐదారు మంది విద్యార్థినిల ను తీసుకుని చేస్తున్నారని వివరించారు. అయితే ప్రభుత్వం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చపాతీలు తయారుచేసే ఎలక్ట్రానిక్ మిషన్లు ప్రతి కేజీబీవీకి స్కూలుకి అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు అటు ఉపాధ్యాయులు విద్యార్థులు కూడా కోరుకుంటున్నారు.

# రికవరీ ఫోన్ అందజేసిన పోలీసులు...



కోరుట్ల (తెలంగాణ పత్రిక )నవంబర్ 27.కోరుట్ల పట్టణానికి చెందిన రాసబత్తుల అభిలాస్ అను అతను 15-11-2024 రోజున కోరుట్ల పట్టణ శివారులో ఫోన్ పోగొట్టుకున్నారు. ఈ మేరకు వెంటనే కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేసి గురువారం బాధితుడి అన్న అయిన మనిష్ కి ఎస్సై ఎస్, శ్రీకాంత్ అందజేశారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్లో సంప్రదిస్తే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించవచ్చని ఎస్ఐ తెలిపారు.

# వివాహ వేడుకకు వధూవరులను ఆశీర్వదించిన సింగిల్‌లి విండో బుచ్చా రెడ్డి



తెలంగాణ పత్రిక : కొల్లాపూర్ ప్రతినిధి నవంబర్ 27కోడేరు మండల్ నర్సాయిపల్లి గ్రామం లో పెళ్ళికొడుకు ముంత సైదులు ఆహ్వానం మేరకు ముంత సైదులు ముంత మహేశ్వరి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమాలలో సింగిల్ విండో డైరెక్టర్ గండు అర్జునయ్య , మాజీ ఎంపిటిసి రాచూరి హనుమన్ , మాజీ సర్పంచ్ ఆంజనేయులు , మాజీ వార్డ్ మెంబర్ బేజిని వెంకటయ్య , మొబైల్ సత్యం , మాజీ వార్డ్ మెంబర్ సాయిబాబు, బయ్య రాంబాబు , శీలం ఆంజనేయులు , బెజిని స్వామి, జంబుల భీమిరెడ్డి , కుమ్మరి మల్లేష్ , కవి మల్లయ్య , మోటూరు ఆంజనేయులు , జంగం లోకేష్ తదితరులు పాల్గొన్నారు

# బ్యాక్ లాగ్ లేకుండా పోస్టులు భర్తీ చేయాలి



బెల్లంపల్లి, నవంబర్ 27( తెలంగాణ పత్రిక): ఎంజిటి, జేఎంఈటి పోస్టుల భర్తీలో బ్యాక్ లాగ్ లేకుండా భర్తీ చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. నిరుద్యోగ ఇంజినీర్లు ఆర్థిక భారం, మానసిక ఒత్తిడికి గురి కాకుండా బ్యాక్ లాగ్ ద్వారా భర్తీ చేయాలన్నారు. కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో స్ట్రక్చర్ సమావేశం జరుగుతున్నందున గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘం నాయకులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎండి చాంద్ పాషా, టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు టిమణి రామ్ సింగ్, ఎస్ జి కే ఎస్ రాష్ట్ర నాయకులు ఏ మహేందర్, రాజేందర్, మనోహర్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్ళటంలో ఉద్యోగులదే ముఖ్య పాత్ర....




నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 27ప్రభుత్వ పథకాలు ప్రజలకి చేరువ కావాలంటే ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకం. ఉద్యోగులు ప్రభుత్వానికి ప్రజలకి వారదులుగా పాత్ర పోషిస్తారు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఉద్యోగ సంఘాల పాత్ర కీలకం తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ లో సర్వసభ్య సమావేశం నిజామాబాద్ మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న డిఎ,పిఆర్సి పరిష్కరించాలని చర్చించడం జరిగింది.ప్రభుత్వం ప్రజలకి చేరువ కావాలంటే ఉద్యోగులుగా వారదులుగా ఉంటారని శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.ఇటీవల టాటా గ్రూప్ ఆధ్వర్యంలో దేశ సేవలో భాగమయ్యి ప్రజలకు సేవ చేసిన వారికి అవార్డు ప్రధానం చేయడం జరిగింది.ఈ దేశరత్న అవార్డు పొందిన టీఎన్జీవో అధ్యక్షులు అలుక కిషన్ ని సభ్యులందరూ గౌరప్రధంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ అమృత్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ జలగం తిరుపతిరావు,దేవి సింగ్, నాగమోహన్,సంఘ సభ్యులు హనుమంత్ రెడ్డి, ప్రవీణ్,లావణ్య, సాయిలు, సాయి కృష్ణ, గోపికృష్ణ, నాగరాజు, పావని, చందర్, స్వామి, జగదీష్ పాల్గొన్నారు.

# గుమ్మడం జడ్పిహెచ్ఎస్ పాఠశాల సముదాయస్థాయి ప్రేరణ తరగతులు



తెలంగాణ పత్రిక నవంబర్ 27 వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవతరగతి విద్యార్థులకోసం డా.శ్రీనివాస్ వందేమాతరం ఫౌండేషన్ విద్యార్థులకు ప్రేరణ తరగతులు గుమ్మడం పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు వి.నర్సింహారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శ్రీనివాస్ పదవతరగతి విద్యార్థుల్లో పరీక్షలు అనే భయాన్ని పోగొట్టి వారిలో ఉత్తేజం పెంపోదించివారి మనస్సులో ఉత్సాహం నింపారు. ఇందులో ముఖ్య అతిథులుగా జయరాములు మండలవిద్యాధికారి ఎంపీ పెబ్బేరు, గుమ్మడం కాంప్లెక్స్ పరిధిలోని జడ్పిహెచ్ఎస్ అయ్యవారిపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీ రమేష్ బాబు జడ్పిహెచ్ఎస్ యాపర్ల ప్రధానోపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శంకర్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్, జీహెచ్ఎం ఆయా పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన వృద్ధురాలిని అప్పగింత



సిద్దిపేట, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట కొత్త బస్టాండ్ లో బుధవారం ఏడుస్తూ కనిపించిన వృద్ధురాలు రాజేశ్వరి (85)ను బంధువులకు ఆర్టీసీ సిబ్బంది అప్పగించారు. బస్టాండ్ ఇన్చార్జీ ఆకుల రాజేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మర్రి ముచ్చాల గ్రామానికి చెందిన రాహేశ్వరి వినికిడిలోపంతో ఉంది. ఆమె కూతురు సుతారి విజయ మిరుదొడ్డిలో ఉన్నట్లు తెలిసింది. వాట్సప్ ద్వారా మిరుదొడ్డి గ్రామం గ్రూపుల్లో సమాచారం తెలపటంతో.. మనవడైన సుతారి పర్శరాములు డిపోకు వచ్చారు. డిపో మేనేజర్ వై.సుఖేందర్ రెడ్డి సూచనల మేరకు అమ్మమ్మ రాజేశ్వరిని మనవడికి అప్పగించారు.

# ప్రొసీడింగ్ అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల (తెలంగాణ పత్రిక )నవంబర్ 27.కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఉన్నటువంటి ఈశ్వరియ బ్రహ్మకుమారి చారిటీస్ వారి భవన నిర్మాణం కొరకు బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ కే ఆర్ సురేష్ రెడ్డి నిధుల నుండి మంజూరైన 3 లక్షల రూపాయల విలువగల ప్రొసీడింగ్ పత్రన్ని చారిటీస్ సభ్యులకు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్.

# జాతీయ షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థినీలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):- బీహార్ లోని బోధ్ గయాలో నవంబర్ 29 నుండి డిసెంబర్ 01 వరకు జరగనున్న 43వ సబ్ జూనియర్ బాలబాలికల జాతీయ షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకల బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థినీలు ఎంపికైనట్లు గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ కే రమా కళ్యాణి తెలిపారు. బుధవారం విద్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బీహార్ లోని బోధ్ గయాలో నిర్వహించనున్న 43వ సబ్ జూనియర్ బాలబాలికల జాతీయ షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు గురుకుల విద్యాలయానికి చెందిన 10వ తరగతి విద్యార్థినిలు డి అక్షయ, జే శైలజ లు ఎంపికైయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలను పాఠశాల ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి, వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వరరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కే శ్రీలత, పిఈటి లు రమాదేవి, మమత, విద్యాలయం ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

# నిరాహార దీక్ష ను మరోసారి స్మరించు కుందాం

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్**



భీమారం, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):ఈనెల 29న బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చేపట్టనున్న దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహా నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా 2009, నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షకు మరోసారి గుర్తు చేసుకుందామని అన్నారు.ఈ నెల 29న నిర్వహించనున్న దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, కవులు, కళాకారులు పెద్ద ఎత్తున దీక్ష దివాస్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తుల ఉమ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య, హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆత్కూరి రాము, గుడిమల్ల వెంకటేశం, మణి దీపక్, వడ్లకొండ కిష్టయ్య బబ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాబిన్‌హుడ్ నా కెరీర్ లో హయ్యెస్ట్ బడ్జెట్ మూవీ

## భీష్మ మ్యాజిక్ మళ్ళీ రిపీట్ అవుతుంది.. ఈ క్రిస్మస్ మాదే : ప్రెస్ మీట్ లో హీరో నితిన్

హీరో నితిన్ మచ్-అవైటెడ్ హీస్ట్ కామెడీ రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హై బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషనల్ యాక్టివిటీస్ జోరుగా జరుగుతున్నాయి. టీజర్, ఫస్ట్ సింగిల్- వన్ మోర్ టైమ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ డిసెంబర్ 25న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతుంది. ఈ సందర్భంగా టీం ఫస్ట్ కనెక్ట్ ప్రెస్ మీట్ ని నిర్వహించింది.

ఫస్ట్ కనెక్ట్ ప్రెస్ మీట్ లో హీరో నితిన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. రాబిన్‌హుడ్.. నేను, వెంకీ కలిసి చేస్తున్న సెకండ్ ఫిల్మ్. ‘భీష్మ’ మ్యాజిక్ ఈ సినిమాతో మళ్లీ రిపీట్ అవుతుందని స్ట్రాంగ్ గా బిలీవ్ చేస్తున్నాను. శ్రీలీలతో కూడా ఇది నా సెకండ్ ఫిల్మ్. ఈ సినిమాతో మా పెయిర్ హిట్ పెయిర్ అనిపించుకుంటుందని స్ట్రాంగ్ గా నమ్ముతున్నాను. ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్, సాంగ్‌కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇంత మంచి సాంగ్స్ ఇచ్చిన జీవి ప్రకాష్ కి థాంక్యూ. మైత్రి మూవీ మేకర్స్ నవీన్ గారు రవి గారు లేకపోతే ఈ సినిమా ఇంత రిచ్, ఇంత గ్రాండ్ గా వచ్చేది కాదు. నా కెరియర్ లోనే ఇది హయ్యెస్ట్ బడ్జెట్ సినిమా. ఒక విషయం కాన్ఫిడెంట్ గా చెబుతున్నా. డిసెంబర్ 25 నాడు రాబిన్‌హుడ్ నిర్మాతలు పెట్టిన డబ్బుని రెంట్టింపుతో సహా మీనుంచి దోచుకొని వారికి ఇస్తాడు. గ్యారెంటీ గా చెబుతున్నా. ఈ క్రిస్మస్ మాదే. థాంక్ యూ’ అన్నారు.

హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. రాబిన్‌హుడ్ నాకు చాలా స్పెషల్ ఫిలిం. నా క్యారెక్టరైజేషన్ పరంగా పెర్ఫార్మెన్స్ పరంగా చాలా డిఫరెంట్‌గాఉండే సినిమా ఇది. ఇప్పటివరకు కమర్షియల్ హీరోయిన్‌గా, డాన్సింగ్ స్పెషల్ గా ఆడియన్స్ చూశారు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ పెర్ఫార్మెన్స్ గురించి స్పెషల్ గా మాట్లాడుకుంటారని భావిస్తున్నాను. నిర్మాతలు నవీన్ గారు, రవి గారికి, హీరో నితిన్ గారి, డైరెక్టర్ వెంకీ గారికి థాంక్యూ సో మచ్. సినిమాని మీ అందరూ చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను’ అన్నారు

డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ.. రాబిన్‌హుడ్ స్క్రిప్ట్ చేసుకోవడానికి నాకు చాలా టైం దొరికింది. ఇప్పుడు వరకు నా కెరియర్లో ఈ సినిమా దబెస్ట్ వర్క్ అనుకుంటున్నాను. ఎడిట్ రూమ్ లో సినిమా చూసుకున్నాను. చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను.

మా ప్రొడ్యూసర్స్ కూడా చూశారు. వాళ్ళు కూడా చాలా హ్యాపీగా ఉన్నారు. నన్ను, కథని నమ్మి ఇంత బడ్జెట్ పెట్టిన మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలకి థాంక్యూ సో మచ్. నన్ను ఎంతో బలంగా నమ్మి సపోర్ట్ చేసే నితిన్ అన్నకి థాంక్యూ. శ్రీలీలని ఇప్పటివరకు అందరూ డాన్సింగ్ క్వీన్ అన్నారు. ఈ సినిమా చూసిన తర్వాత యాక్టింగ్ క్వీన్ అని కూడా అంటారు. ఈ సినిమాకి జీవి ప్రకాష్ గారు చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. వన్ మోర్ టైం సాంగ్ చాలా పెద్ద హిట్ అయింది. ఇందులో ఒక ఐటెం సాంగ్ ఉంది. అది కూడా ట్రంప్ కార్డు లాగా ఫీల్ అవుతున్నాం. క్రిస్మస్ హాలిడేస్ కి ఒక సెలబ్రేషన్ లో ఉండాలని డిసెంబర్ 25న ఈ సినిమాని ఆడియన్స్ ముందుకు తీసుకొస్తున్నాం. డెఫినెట్‌గా ఇది చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ అవుతుంది. అందరికీ నచ్చుతుంది’ అన్నారు

నిర్మాతవై రవిశంకర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా మీద మాకు చాలా ఎక్స్పెక్టేషన్స్ ఉన్నాయి. సినిమా చాలాబాగా వచ్చింది. ఎక్స్ట్రార్డినరీ ఫిలిం. నితిన్ గారి కెరీర్‌లో హైయెస్ట్ బడ్జెట్ ఫిలిం. డెఫినెట్ ఇది చాలా పెద్ద సినిమా అవుతుంది. డిసెంబర్ 25న ప్రేక్షకులముందుకు వస్తున్నాం. నితిన్ గారు శ్రీలీల, డైరెక్టర్ వెంకీ కుడుముల అందరూ 100% ఎఫర్ట్ పెట్టారు. సినిమా మీ అందరికీ



చాలా బాగా నచ్చుతుందని ఆశిస్తున్నాను.
థాంక్యూ సో మచ్ అన్నారు’ అన్నారు.

రిసిస్ట్ కేకే మాట్లాడుతూ.. వన్ ఇయర్ గా వెంకి కుడుములు గారితో ఈ జర్నీ సాగుతోంది. ఇందులో రెండు పాటలు రాశాను. నిన్ననే వన్ మోర్ టైం సాంగ్ రిలీజ్ అయింది. చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇంత చక్కటి చిత్రంలో రాసే అవకాశం ఇచ్చిన మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలకి థాంక్యూ సో మచ్. ఇంత చక్కటి సందర్భాన్ని క్రియేట్ చేసిన వెంకీ గారికి కూడా థాంక్స్ చెప్తున్నాను’ అన్నారు.

నటీనటులు: నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు
సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: వెంకీ కుడుముల
బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్
నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్
CEO: చెర్రీ
సంగీతం: జివి ప్రకాష్ కుమార్
డీవోపీ: సాయి శ్రీరామ్
ఎడిటర్: కోటి
ఆర్ట్ డైరెక్టర్: రామ్ కుమార్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరి తుమ్మల
లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ బళ్లపల్లి
ఫైట్స్: రామ్-లక్ష్మణ్, రవివర్మ, విక్రం మోర్
పబ్లిసిటీ డిజైనర్: గోపి ప్రసన్న
పీఆర్వో: వంశీ-శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో



## కమర్షియల్ క్రైమ్ థ్రిల్లర్ ‘వీకెండ్’ సినిమా మొదటి షెడ్యూల్ చీరాల లో ప్రారంభం

వి ఐ పి శ్రీ హీరో గా, ప్రియా దేషపాగ హీరోయిన్ గా నటిస్తున్న చిత్రం, వీకెండ్. ఖడ్గధార మూవీస్ బ్యానర్ లో ఐ డీ భారతీ నిర్మాతగా తెరకెక్కుతున్న ఈ సినిమాకి బీ రాము రచయిత మరియు దర్శకులు. ఒక పక్కా కమర్షియల్ క్రైమ్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న వీకెండ్ సినిమా షూటింగ్ నేడే మొదలైంది. దర్శక నిర్మాతల ఆధ్వర్యంలో చీరాల లోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఎన్ ఆర్ ఐ లేళ జయ గారు మొదట కెమెరా రోల్ చేయగా, సీనియర్ ఆర్టిస్ట్ అజయ్ ఘోష్ గారు మొదట క్లాప్ కొట్టారు. షూట్ మొదలు పెట్టిన అనంతరం ఈ సినిమా యొక్క మొదటి షెడ్యూల్ అంతా చీరాల లోనే జరగబోతుందని చిత్ర దర్శక నిర్మాతలు పేర్కొన్నారు.హీరో: వి ఐ పి శ్రీ హీరోయిన్: ప్రియా దేషపాగ ముఖ్య పాత్రలు: అజయ్ మరియూ ఎస్తర్ సహ పాత్రలు: డెబోర, సునిత, జబర్దస్త్ అశోక్, యోగి ఖత్రే, తదితరులు టెక్నీషియన్స్ : ఈశ్వర్ - నిఖిత ప్రెసెంట్స్ నిర్మాణం : ఖడ్గధార మూవీస్ నిర్మాత : ఐ డీ భారతీ రచన - దర్శకత్వం : రాము బీ డి ఓ పి : యూ ఎస్ విజయ్ సంగీతం : ఎన్ అర్జున్ ఎడిటింగ్ : ఈ ఎన్ స్టూడియో పి ఆర్ ఓ : మధు వి ఆర్

# ఘనంగా “ఝాన్సీ ఐపీఎస్” ప్రీ రిలీజ్ ఈవెంట్

## నవంబర్ 29న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్...

ఆర్ కె ఫిలిమ్స్ పతాకంపై ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాతగా, బ్యూటీ క్వీన్ లక్ష్మీ రాయ్ ప్రధాన పాత్రలో గురుప్రసాద్ దర్శకత్వంలో తమిళంలో విడుదలై ఘన విజయాన్ని సాధించిన “ఝాన్సీ ఐపీఎస్” చిత్రం ఈనెల 29న తెలుగులో గ్రాండ్ గా విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రాన్ని అత్యధిక థియేటర్లలో భారీ స్థాయిలో రిలీజ్ కు ప్లాన్ చేశారు నిర్మాత ఆర్.కె. గౌడ్. తాజాగా “ఝాన్సీ ఐపీఎస్” సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎగురురాజ్ మాట్లాడుతూ- “ఝాన్సీ ఐపీఎస్” సినిమా కంటెంట్ చాలా పవర్ ఫుల్‌గా ఉంది. ఈచిత్రంలో లక్ష్మీ రాయ్ యాక్షన్ ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం మంచి ఆదరణ పొంది నిర్మాతగా రామకృష్ణ గౌడ్ గారికి విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా అన్నారు.

చిత్ర నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... కర్తవ్యం వంటి లేడీ ఓరియెంటెడ్ పోలీస్ స్టోరీతో ఘన విజయాన్ని అందుకున్న నిర్మాత ఏఎం రత్నం మా “ఝాన్సీ ఐపీఎస్” ప్రీరిలీజ్ ఈవెంట్ కు అతిథిగా రావడం సంతోషంగా ఉంది. లేడీ ఓరియెంటెడ్ మూవీస్ ఎన్నోఘన విజయాలు సాధించాయి. అలాంటి ప్రయత్నమే మా సంస్థ ద్వారా “ఝాన్సీ ఐపీఎస్”తో చేస్తున్నాం. ఈ చిత్రంలో లక్ష్మీ రాయ్ త్రిపాత్రాభినయం చేశారు. భూ కబ్జాలు చేసి బిల్డింగ్స్ కట్టిన వారి భవనాలు కూల్చే ఐపీఎస్ ఆఫీసర్ గా లక్ష్మీరాయ్ కనిపిస్తారు. ఆమె పాత్ర చూస్తే ఇప్పటి హైడ్రా గుర్తుకు వస్తుంది. అలాగే గ్లామరస్ గా ఉండే మరో క్యారెక్టర్ తో పాటు డ్రగ్స్ ముఠాను వేటాడేపాత్రలో ఆమెనటించారు. ఫైట్ మాస్టర్ థ్రిల్లర్ మంజు8 ఫైట్స్ కంపోజ్ చేశారు. ఈ సినిమా తర్వాత మహిళా కబడ్డీ జట్టు అనే మూవీ చేస్తున్నాం. ఢీ విన్నర్ అక్సా ఖాన్ ఆ సినిమాలో నటిస్తారు. ఈ నెల 29న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు మా మూవీని తీసుకొస్తున్నాం. మీ సపోర్ట్ ఇలాగే ఉంటుందని కోరుకుంటున్నా అన్నారు.

టీ మా ప్రెసిడెంట్ రశ్మి ఠాకూర్ మాట్లాడుతూ - “ఝాన్సీ ఐపీఎస్” సినిమా తమిళం, మలయాళంలో ఇప్పటికే పెద్ద విజయం సాధించింది. ఇప్పుడు తెలుగులోకి రామకృష్ణ గౌడ్ తీసుకొస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ చూస్తే యాక్షన్ తో పాటు మంచి గ్లామర్ ఉంటుందని తెలుస్తోంది. “ఝాన్సీ ఐపీఎస్” సినిమా తప్పకుండా విజయవంతం కావాలి, మీరంతా థియేటర్స్‌లో ఈ సినిమా చూస్తారని ఆశిస్తున్నా అన్నారు.

నటి అక్సాఖాన్ మాట్లాడుతూ - “ఝాన్సీ ఐపీఎస్” సినిమా ట్రైలర్ కు నేను బాగా కనెక్ట్ అయ్యాను. నేను డ్యాన్సర్,జిమ్నాస్ట్ ను. నేను కోరుకునే ఎలిమెంట్స్‌ఈ మూవీలో ఉన్నాయి.

ఈ నెల 29న ఈ చిత్రాన్ని థియేటర్స్ లో మీ ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి చూడండి. తమిళం, మలయాళం కంటే తెలుగులో “ఝాన్సీ ఐపీఎస్” పెద్ద సక్సెస్ కావాలి అన్నారు.

నిర్మాత ఏఎం రత్నం మాట్లాడుతూ-సినిమాలు ఎందరికో స్ఫూర్తినిస్తాయి. నాకర్తవ్యం మూవీ చూసి చాలామంది అమ్మాయిలు పోలీస్ డిపార్ట్ మెంట్ లోకి వచ్చేందుకు ఆసక్తి చూపించారు. అలాగే భారతీయుడు మూవీ చూసి కొందరు ఉద్యోగులు లంచాలు తీసుకోవద్దనే నిర్ణయానికి వచ్చారు. బాయ్స్ సినిమా చూసి ఇంట్లోంచి బయటకు వచ్చి సినిమాల కోసం ప్రయత్నించానని కేజీఎఫ్ హీరో యష్ నాతో చెప్పారు. అలా సినిమా మాధ్యమం ఎంతోమందికి స్ఫూర్తిని అందిస్తుంది. “ఝాన్సీ ఐపీఎస్” ట్రైలర్ చూశాను చాలా బాగుంది. లక్ష్మీరాయ్‌యాక్షన్ బాగా చేయగలదు. ఈసినిమాతో రామకృష్ణ గౌడ్‌మ ంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నా అన్నారు. నటుడు సుమన్ మాట్లాడుతూ - రత్నంఎన్నో గొప్ప సినిమాలు నిర్మించారు. అప్పట్లో మేము చేసిన మూవీస్ చూసి యూత్ ఇన్స్ పైర్ అయ్యేవాళ్లు.



కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునేవాళ్లు. ఇప్పుడు మహిళలు మరింతగా పోలీస్ డిపార్ట్ మెంట్ లోకి రావాల్సిన అవసరం ఉంది. “ఝాన్సీ ఐపీఎస్” సినిమా ఆ స్ఫూర్తిని ప్రేక్షకుల్లో కలిగిస్తుందని ఆశిస్తున్నాను. అలాగేరామకృష్ణ గౌడ్‌కి ఈ సినిమా మంచి పేరు,డబ్బు తీసుకురావాలని కోరు కుంటున్నా అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో స్నిగ్ధా రెడ్డి, మౌనిక రెడ్డి, రవి, అల్లభక్షు, డి ఏస్ రెడ్డి, దుబాయ్ ప్రసాద్, కిషోర్ తేజ, కొఠారి అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ కవి గద్దర్ గారు నటించిన ఆఖరి చిత్రం ‘ఉక్కు సత్యాగ్రహం’ ఈనెల 29న విడుదల



విశాఖ ఉక్కు తెలుగు వారి హక్కు నినాదం తో దర్శక, నిర్మాత, హీరో, జనం స్టార్ సత్యారెడ్డి నిర్మాణం లో ప్రజా యుద్ధనౌక, విప్లవ కవి గద్దర్ నటించిన ఆఖరి చిత్రం,”ఉక్కు సత్యాగ్రహం”. ఈ సినిమా కి సంబందించిన విడుదల తేదీ ని నేడు ప్రకటించారు. ఈ సినిమాని ఈ నెల 29న బ్రహ్మాండంగా విడుదల చేస్తున్నారు. గద్దరన్న మూడు పాటలు పాడి రెండు పాటల్లో మరియు కొన్ని సందేశాత్మక సీన్స్ లో నటించారు. గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ అద్భుతమైన సాహిత్యం అందించారు.

ఈ సందర్భంగా పెట్టిన ప్రెస్ మీట్ లో దర్శకులు సత్యారెడ్డి మాట్లాడుతూ, “విప్లవ కవి గద్దర్ అన్న గారు నటించిన ఆఖరి చిత్రం ఉక్కు సత్యాగ్రహం ఈ నెల 29 న విడుదల కానుంది. తన పదవి కి తృణప్రాయం గా రాజీనామా చేసిన లక్ష్మి నారాయణ గారి తో పాటు ఎంతో మంది ఉద్యమకారులని దృష్టి లో ఉంచుకొని ఈ సినిమా కథానాయకుడి పాత్ర గద్దర్ గారు తీర్చిదిద్దారు. ఈ సినిమా నిజ జీవితానికి దగ్గరగా ఉన్న ఉద్యమ చిత్రం” అని అన్నారు. ఎక్స్ సీబీఐ డైరెక్టర్ వీవీ లక్ష్మి నారాయణ గారు మాట్లాడుతూ, “ఉక్కు సత్యాగ్రహం చిత్రం ద్వారా, విశాఖ స్టీల్ ప్లాంట్ ని ఏ విధంగా ప్రయివేటీకరణ చేస్తున్నారు, అక్కడి ప్రజలు ఎలా అడ్డుకుంటున్నారు అనేది చూపించారు. కొన్ని సన్నివేశాలు చూసాను, ఈ సినిమా ఇన్స్పిరింగ్ గా ఉంది. ఈ సినిమా చూస్తుంటే, ఈ ప్రక్రియ లో మనం కూడ భాగస్వామ్యం అవ్వాలని అనిపిస్తుంది. గద్దర్ గారు కూడా ఈ సినిమా లో నటించడం మంచి విషయం. అయన నన్ను లచ్చన్న ఎట్లున్నావ్ అని పలకరించేవారు. అయన స్వయంగా నటించిన సినిమా ఇది. అయన స్ఫూర్తి ని ఈ సినిమా లో నింపారు. ఈ సినిమా బ్రహ్మాండమైన విజయం చవిచూస్తుందని, అందరూ సినిమా ని ఆదరిస్తారని, విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రయివేటీకరణ కాకుండా ఉంటుందని కోరుకుంటూ, ఈ సినిమా లో నటించిన అందరికీ విజయం దక్కాలని ఆశిస్తున్నాను. ఈ సినిమా దర్శకులు సత్యా రెడ్డి గారికి కూడా నా అభినందనలు.” అని తెలిపారు.

గద్దర్ కూతురు వెన్నెల మాట్లాడుతూ, “ఈ రోజు ఉక్కు సత్యాగ్రహం సినిమా విడుదల తేదీ ని అనౌన్స్ చేసేందుకు మీ ముందుకు వచ్చాను. గద్దర్ అన్న గారు హైదరాబాద్ నుంచి విశాఖ కు బయల్దేరి మళ్ళీ ఇంటికొచ్చే వాళ్ళు. ఈ సినిమా కోసం ఆయన చాలా సమయం కేటించారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ చేయకూడదు అనేది ఆయన ఉద్దేశ్యం. ఎవరైతే తమ రక్తం చిందించి స్టీల్ ప్లాంట్ ని డెవలప్ చేసారో, వాళ్ళని కోసం ఈ సినిమా చేసారు గద్దర్ గారు. ఆయన ఈ సినిమా లో నటించినట్టు లేదు, జీవించినట్టు ఉంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను,” అని అన్నారు.

నటీనటులు : గద్దర్ గారు, సత్యా రెడ్డి, ‘పల్సర్ బైక్’ ఝాన్సీ, ఎమ్మెల్యే ధర్మశ్రీ గారు, ఎం వి వి సత్యనారాయణ, ప్రసన్నకుమార్, వెన్నెల.
సాంకేతిక నిపుణులు: సంగీతం : శ్రీకోటి
ఎడిటర్ : మేనగ శ్రీను ప్రొడక్షన్ : జనం ఎంటర్టైన్మెంట్స్
కథ, స్క్రీన్ ప్లే, నిర్మాత మరియు దర్శకత్వం : పి. సత్యా రెడ్డి
పి ఆర్ ఓ : మధు వి ఆర్

# నవంబర్ 29న హీరో సిద్ధార్థ్ "మిస్ యు"

## గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్...

హీరో సిద్దార్థ నటించిన లేటెస్ట్ మూవీ మిస్ యు. ఎన్ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 29న గ్రాండ్ రిలీజ్ కి సిద్ధం అవుతోంది. ఈ మేరకు రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. 7మైల్స్ పర్ సెకండ్ సంస్థ నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా నటించారు.



ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. సిద్దార్థ్ తో పాటు హీరోయిన్ ఆశిక రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సిద్దార్థ మాట్లాడుతూ...నా తెలుగు ప్రేక్షకులకు నమస్కారం. మిస్ యు సినిమా నాకు చాలా ప్రేత్యేకం, డైరెక్టర్ రాజశేఖర్ వచ్చి ఈ కథ చెప్పినప్పుడు చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది, చాలా రోజుల తరువాత ఒక క్యూట్ లవ్ స్టోరీ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను. గిబ్రాన్ ఈ సినిమా కోసం ఎనిమిది సూపర్బ్ ట్యూన్స్ ఇచ్చారు. మ్యూజికల్ లవ్ స్టోరీ గా మిస్ యు సినిమా నవంబర్ 29న థియేటర్స్ లో రాబోతోంది. ఈ సినిమా మీద నాకు నమ్మకం ఉంది, ఆడియన్స్ తప్పకుండా ఈ సినిమాను బాగా రిసీవ్ చేసుకుంటారని అనిపిస్తుంది. ఈ చిత్ర నిర్మాత శామ్యూల్ మాత్యూస్ డైరెక్టర్ రాజశేఖర్ అడిగింది ఇచ్చారు, సినిమాను మంచి ప్రొడక్షన్స్ వాల్యూస్ తో నిర్మించారు, మంచి ప్యాషన్ ఉన్న నిర్మాత, ఈ జనరేషన్ లో ఉన్న యంగ్ స్టర్స్ కు ఈ మూవీ బాగా కనెక్ట్ అవుతారు, అన్ని ఎలిమెంట్స్ తో మిస్ యు సినిమా రాబోతోంది. ఈ సినిమా తరువాత నాకు మరిన్ని మంచి లవ్ స్టోరీస్ రాబోతున్నాయి. మిస్ యు సినిమాను తెలుగులో నవంబర్



29న రిలీజ్ చేస్తున్న ఏషియన్ సురేష్ సంస్థ కు ప్రేత్యేక కృతజ్ఞతలు. త్వరలో మరిన్ని మంచి సినిమాలతో మీముందుకు రాబోతున్నాను అన్నారు. లవ్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ చిత్రంలో సిద్దార్థ్ మునుపటిలా తనలోని రొమాంటిక్ వైబ్స్ చూపించబోతున్నాడు. అదే విధంగా ఈ చిత్ర కథ ఫీల్ గుడ్ కంటెంట్ తో ఉండబోతోంది. హీరో, హీరోయిన్ల మధ్య ప్రేమ.. ప్రేమలో ఉన్న బలహీనతల చుట్టూ ఈ చిత్ర కథ ఆకట్టుకునే విధంగా ఉంటుంది. బ్రేకప్ తర్వాత కూడా ప్రేమ ఎంత బలంగా మారుతుందో అని ఈ చిత్రంలో చూపించబోతున్నారు. ఈ చిత్రంలో జెపి, పోన్వన్నన్, బాల శరవణన్, కరుణాకరన్ లాంటి నటులు నటించారు.

జిబ్రాన్ సంగీతం అందించారు. కేజీ వెంకటేష్ సినిమా టోగ్రాఫర్ గా వ్యవహరించారు. సంగీతంతో పాటు సినిమాలోని విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉంటాయి అని చిత్ర యూనిట్ తెలిపింది. ప్రేమలో సెకండ్ ఛాన్స్ వస్తే ఎలా ఉంటుంది అనే విషయాన్ని ఎంటర్టైనింగ్ గా అదే సమయంలో ఎమోషనల్ గా చెప్పినట్లు చిత్ర యూనిట్ పేర్కొన్నారు. నవంబర్ 29న రిలీజ్ అవుతున్న మిస్ యు చిత్రాన్ని ఏషియన్ సురేష్ తెలుగు రాష్ట్రాల్లో డిస్ట్రిబ్యూషన్ చేస్తోంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# సిపిఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 27, (తెలంగాణ పత్రిక): ఉరివేసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని జగదేవపూర్ కానిస్టేబుల్ లింగం సిపిఆర్ చేసి కాపాడారు. జగదేవపూర్ మండల కేంద్రంలో బుధవారం వంటేరు సందీప్ రెడ్డి (32) తండ్రి సత్యనారాయణ రెడ్డి, వృత్తి వ్యాపారం, నివాసం జగదేవపూర్ నివాసి ఆర్థిక సమస్యలతో మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై జగదేవపూర్ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ లింగం వెంటనే సమాచారం అందుకొని లొకేషన్ ద్వారా అతని ఇంటికి వెళ్లి ఇంటి డోరు పగలగొట్టి ఉరి నుండి కిందికి దించి అతను అపస్మారక స్థితిలో ఉండగా వెంటనే సిపిఆర్ చేసి స్పృహ రాగానే గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి వారి బంధువులతో కలిసి పంపించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెతుగైన చికిత్స కోసం హైదరాబాద్ యశోద ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం సందీప్ రెడ్డి ఆరోగ్యం నిలకడగా ఉంది. లింగం కానిస్టేబుల్ సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడినందుకు సందీప్ రెడ్డి కుటుంబ సభ్యులు, పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ, గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి కానిస్టేబుల్ లింగమును అభినందించారు. త్వరలో పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా రివార్డు అందజేయడం జరుగుతుందని గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి తెలిపారు.

# గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసిన కత్తి కార్తీక





దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక): దుబ్బాక మున్సిపాలిటీ పరిధి 1 వ వార్డు మల్లాయిపల్లికి చెందిన బెల్లే కావ్య, బత్తుల శిల్ప గర్భిణిలకు టీమ్ కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీర సారెలతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక బుధవారం న్యూట్రిషన్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా కత్తి కార్తీక మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా ఉండాలని తల్లి ప్రసవ సమయంలో తల్లి బిడ్డ క్షేమంగా ఉండి తల్లి ఆరోగ్యంతో పండంటి బిడ్డకు క్షేమంగా ప్రసవించాలన్నారు. ఈ కార్యక్రమం గట్టి సంకల్పంతో చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేశం, మాజీ ఉప-సర్పంచ్ రాములు, చెరుకూరి రాజయ్య, నారాయణరెడ్డి, కామోజీ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 27ఢిల్లీ :తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి,కిషన్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రతినిధుల బృందం బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ని శాలువాతో సత్కరించించడం జరిగింది.సమావేశంలో కీలకంగా రాష్ట్రంలో ప్రజా సమస్యలు, తెలంగాణలో పార్టీ భవిష్యత్తు రాబోయే స్థానిక ఎన్నికల గురించి చర్చించడం జరిగిందన్నారు,భవిష్యత్ కార్యాచరణ పై ఎమ్మెల్యేలకు, ఎంపీలకు దిశనిర్దేశం చేసినట్లు తెలిపారు.తెలంగాణకు చెందిన 18 మంది బిజెపి ప్రతినిధులు ప్రధానమంత్రితో సమావేశం కావడం రాష్ట్ర అభివృద్ధి పథాన్ని బలోపేతం చేయడం మరియు కీలకమైన ప్రాంతీయ సమస్యలను పరిష్కరించడంపై బిజెపి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని తెలిపారు.

# ఇప్పటికీ.. ఎప్పటికీ..నిర్మల్ పోలీస్.. మీ పోలీస్-ఎస్పీ జానకి షర్మిల

**- మంత్రి సీతక్క చొరవతో సమస్య పరిష్కారం.**

**- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం సంతోషం..**

నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్ 27–తెలంగాణ పత్రిక:– ఎంత పెద్ద సమస్య అయినా సంయమనం పాటిస్తే పరిష్కరించుకోవచ్చని, ఆవేశాలకు పోతే నష్టం తప్ప ఎలాంటి లాభం ఉండదని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీషర్మిల పేర్కొన్నారు. దిలావర్పూర్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం, రైతులు ప్రజలకు అనుకూలంగా ఆదేశాలు జారీ చేయడం హర్షనీయమని తెలిపారు. ఈ సమస్య పరిష్కరించడం లో జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క చాలా చొరవ తీసుకోవటం వల్ల సమస్యకు పరిష్కారం లభించింది. బాధిత రైతులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు విద్రోహకారులకు అవకాశం ఇవ్వకుండా, ఎప్పుడు కూడా తమ సమస్యను సానుకూలంగా పరిష్కరించుకునేందుకే మొగ్గు చూపాలని సూచించారు. దిలావర్ పూర్ ఘటనలో పోలీసు శాఖ పూర్తి సంయమనం పాటించిందని స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి తన వాహనంలోనే ఘెరావ్ చేయడంతో ఆర్డీవో రత్న కళ్యాణి అస్వస్థతకు గురయ్యారని, ఈ నేపథ్యంలోనే రోప్ పార్టీతో వెళ్లి, ఆర్డీవోను బయటకు తీసుకొచ్చి ఆసుపత్రికి పంపించామని వివరించారు. ఈక్రమంలో కొంతమంది ఆర్డీవో వాహనాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని, వారి ప్రయత్నాన్ని నిలువరించామని చెప్పారు. మంగళవారం ఉదయం నుంచి పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించిందని చెప్పారు. 61వ జాతీయ రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా సిర్గాపూర్, నర్సాపూర్, కల్లూరు తదితర చోట్ల ట్రాఫిక్ మళ్లింపులను చేపట్టామన్నారు. బుధవారం కూడా పోలీసు శాఖ శాంతియుతంగా వ్యవహరించిందన్నారు. పరిస్థితులు చేయి దాటి పోకుండా ఉండేందుకే కొంతమందిని అదుపులోకి తీసుకున్నామన్నారు.గ్రామస్తులు పోలీసులపై రాళ్లు విసిరినప్పటికీ లాఠీచార్జి చేయకుండా.. శాంతియుతంగానే సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లామని స్పష్టం చేశారు. దిలావర్పూర్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, రైతులు, సమీప గ్రామాల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఫ్యాక్టరీ పనులను ఆపివేస్తామని ప్రకటించడం హర్షనీయమని ఎస్పీ జానకీషర్మిల



పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆయా గ్రామాల ప్రజలు సంయమనం పాటించి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఆమె కోరారు.ప్రస్తుతం పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నది కాబట్టి ఎవరూ ఏ రకమైన అసత్య వదంతులను నమ్మి చట్ట వ్యతిరేక చర్యలు చేయవద్దని ఎస్పి జానకి షర్మిల గ్రామస్తులకు విన్నవించారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ పనుల నిలిపివేత...

**- ప్రభుత్వం ప్రజలు, రైతుల తరపున తప్పకుండా ఉంటుంది..**

**- అసత్య ప్రచారాలు నమ్మవద్దు-కలెక్టర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్ 27–తెలంగాణ పత్రిక:– చాలా రోజుల నుండి తమ ప్రాంతంలో పరిశ్రమ పనులు నిలిపివేయాలని కోరుతూ దిలావర్పూర్ మండలంలోని నాలుగైదు గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ప్రజలు భారీ స్థాయిలో ఉద్యమాలు నిరాహార దీక్షలు చేసిన అనంతరం అధికారుల నుండి నాయకులనుండి ఎలాంటి హామీ రాకపోవడంతో మంగళవారం ఉదయం నుండి అర్ధరాత్రి వరకు బుధవారం సైతం నిర్మల్ బైంసా ప్రధాన రహదారిపై భారీ స్థాయిలో చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు ఇంటికి తాళం వేసి మరి రోడ్డుపై బైఠాయించి ఫ్యాక్టరీ పనులను నిలిపివేయాలని కోరుతూ పెద్ద మొత్తంలో ఆందోళన కార్యక్రమాలను చేయడం దాంతోపాటు నచ్చజెప్పడానికి వెళ్లిన ఆర్డీవో తో పాటు పోలీస్ అధికారి డిఎస్పీని సైతం బుధవారం గ్రామస్తులు నిర్బంధించడం పట్ల అటు పోలీసు వ్యవస్థ ప్రభుత్వ యంత్రాంగం ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకున్నట్లు తెలిసింది దాంతో మంగళవారం సాయంసమే జిల్లా కలెక్టర్ ఫ్యాక్టరీ పనులను నిలిపివేయాలని కోరుతూ చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి సంబంధించిన పూర్తి నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపడం జరిగిందని తెలియజేసినప్పటికీ రైతులు శాంతించకపోవడం వల్ల బుధవారం తిరిగి మళ్లీ దిలావర్పూర్ చుట్టుపక్క గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున రహదారిపై చేరుకొని మళ్లీ ఉధృతంగా రాకపోకలను నిలిపివేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ విషయం కాస్త ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అక్కడి ప్రాంత వాసులతో మాట్లాడి ఫ్యాక్టరీ పనులను పూర్తిగా నిలిపి వేస్తున్నట్లు ప్రకటించారు ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం తక్షణమే ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేయడంతో నిర్మల్ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఇదే విషయమై ఫ్యాక్టరీ యాజమాన్యం సైతం తనను సంప్రదించినట్లుగాను ఇటు ఆందోళన చేస్తున్న ఆ ప్రాంత రైతులు సైతం సంప్రదించినట్లు అను తెలిపారు బుధవారం వచ్చిన హామీ ద్వారా సంతోషంగానే ఉన్నట్లు దానికి తగ్గట్లుగానే ప్రభుత్వం తప్పకుండా రైతుల పక్షాన ఉంటుంది కాబట్టి ప్రజల కొరకు ఎలాంటి నిర్ణయమైనా తీసుకునే వీలుంది కాబట్టి ఎవరు ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకుండా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు ఆర్డీవోను నిర్బంధించిన విషయంలో గుండంపల్లి గ్రామానికి చెందిన పలువురిని పోలీసులు అరెస్ట్ చేస్తున్న నేపథ్యంలో గ్రామమంతా ఏకమై పోలీసులకు సహకరించకపోవడంతో భారీ బందోబస్తు మధ్య ఆందోళనకారులను నిలువరించే ప్రయత్నం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో జరిగింది మొత్తానికి రైతుల సంక్షేమం కోసం ఫ్యాక్టరీ పనులు తక్షణమే నిలిపివేస్తున్నట్లు తెలపడంతో ఎన్ని రోజులుగా చేస్తున్న నిరాహారదీక్షకు ఫలితం దక్కిందని చెప్పుకోవచ్చు అని పలువురు అంటున్నారు. దిలావార్ పూర్ మండలంలోని ఇథనాల్ ఫ్యాక్టరీ








నిర్మాణ పనులను నిలిపివేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలెవరు అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. అసత్య వార్తలు, పుకార్లు ప్రచారం చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

# డిసెంబర్ 1న సిపిఎం బహిరంగ సభ జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 27, (తెలంగాణ పత్రిక)డిసెంబర్ 1న గజ్వేల్ లో సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య పిలుపునిచ్చారు. బుధవారం మర్పడ్గ, సిరసనగండ్ల, కొండపాక, గ్రామాల హమాలి కార్మికుల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ డిసెంబర్ 1, 2 తేదీలలో సిపిఎం సిద్దిపేట జిల్లా 3వ మహాసభలు గజ్వేల్ పట్టణంలో జరుగుతున్నాయని 1వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, దానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి రానున్న కాలంలో పోరాటాలను ఉధృతం చేసేందుకు ఈ మహాసభ వేదిక కానున్నదని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టిస్తున్నారని, హామీల అమలు కోసం ప్రతి ఒక్కరు పోరాటాలకు రావాలని రానున్న కాలంలో ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. 1న బహిరంగ సభ, 2 తేదీన ప్రతినిధుల సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు, హాజరు అవుతున్నారని తెలిపారు. 1న జరిగే బహిరంగ సభకు ఉమ్మడి మండలం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తటోజు రవీంద్రచారి నాయకులు కొమురయ్య, గుమ్మడిదల లింగయ్య,



మల్లేశం, ఎల్లయ్య, నర్సయ్య, అయిలయ్య, కనకయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ లో ప్రియాంక గాంధీ గెలుపు సంబరాలు

వేములవాడ, తెలంగాణ పత్రిక,27..రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ వయనాడ్ ఉప ఎన్నికలలో భారీ మెజారిటీతో ప్రియాంక గాంధీ, గెలువడంతో సంబరాలు జరిపిన ప్రచార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్ . వయనాడ్ ఉప ఎన్నికలో ప్రియాంక గాంధీ ఘన విజయం సాధించాలని గతంలోనే రాజన్నను వేడుకున్నాం... కోరిన కోర్కెలు తీర్చే దేవుడు వేములవాడ రాజన్న ఆశీస్సులతో ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో విజయం సాధించింది . ఈ నమ్మకంతో ఈ రోజు స్వామివారికి మొక్కులు తీర్చుకున్నాం...త్వరలోనే దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు ప్రియాంక గాంధీ వస్తారనే ఆశాభావంతో ఉన్నాం...గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ%శీ% పదేళ్ల పాలనలో రాజన్న ఆలయం నిర్లక్ష్యానికి గురైంది, అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచింది...కానీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన పది నెలల కాలంలోనే రికార్డు స్థాయిలో 127కోట్ల రూపాయలు రాజన్న ఆలయానికి కేటాయించి, ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తుంది, ఇది కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం...ఇక గత పాలకుడు రమేష్ బాబు నిర్లక్ష్యంతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో వెనకబడిందని జగమెరిగిన సత్యం. ఈ క్రమంలోనే ఆయన వైఖరికి వ్యతిరేకంగా తాము అనేక పోరాటాలు చేసిన విషయం అందరికి తెలుసు..ముఖ్యంగా ఇక్కడే రాజన్న సాక్షిగా ఇదే వేదికగా భిక్షాటన కార్యక్రమం చేపట్టి రమేష్ బాబుపై ఒత్తిడి తీసుకువచ్చిన విషయం నాకు ఇప్పటికీ గుర్తుంది...బహుశా ఆనాటి పోరాటాల ఫలితమే అనుకుంటా ఈ రోజు వేములవాడ ప్రజలు దొరల పాలనకు చరమగీతం పాడి ప్రజా పాలనకు స్వాగతం పలికారు....ఇదే క్రమంలో నియోజకవర్గ ప్రజలు విదేశీ పాలనకు ముగింపు పలికి, నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల కష్టాల్లో పాలుపంచుకునే, జన హృదయ నేత ఆది శ్రీనివాస్,కి పట్టాం కట్టారు....ఈ రోజు ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన ఆది శ్రీనివాస్ కి ప్రభుత్వం విప్ గా అవకాశం కల్పించి గౌరవించింది....సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు , ఇతర మంత్రుల సహకారంతో విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ రాజన్న ఆలయం, పట్టణం, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందనే సంపూర్ణ నమ్మకం కలుగుతుంది...అధికారం చేపట్టిన అతి తక్కువ సమయంలోనే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గంతో పాటు యావత్ రాష్ట్రమంతటా కాంగ్రెస్ పార్టీ ఘన విజయానికి కృషి చేస్తాయి....ఈ కార్యక్రమంలో లీగల్ సెల్



కన్వీనర్ వివేక్, ఇమ్మడిశెట్టి విశాల్, నాగరాజు, రాజు, కిరణ్ ,టీపీసీసీ మెంబర్ సంగీతం శ్రీనివాస్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర దేవరాజు .జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కామిని వనిత. మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప. వెంగళ అశోక్. ఎండి హైమద్ ఖాన్. చిందం శ్రీనివాస్. ఆకెని సతీష్. షేక్ రియాజ్ .నడిమెట్ల శంకర్. అన్నల్దాస్ భాను .తదితరులు పాల్గొన్నారు

# అండర్ 14 నేషనల్ లెవెల్ వాలీబాల్ టీమ్‌కు సెలెక్ట్ అయిన కానిస్టేబుల్ కూతురు

**- కానిస్టేబుల్ కూతురు జయహాసినిని అభినందించిన పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 27, (తెలంగాణ పత్రిక):ఎస్జిఎఫ్ అండర్ 14 నేషనల్ లెవెల్ వాలీబాల్ టీమ్ కు సెలెక్ట్ అయిన గజ్వేల్ కానిస్టేబుల్ కూతురు జయహాసినిని పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ అభినందించారు. ఎస్జిఎఫ్ అండర్ 14 వాలీబాల్ నేషనల్ లెవెల్ టీమ్ కు సెలెక్ట్ అయిన గజ్వేల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సంతోష్ కుమార్ కూతురు



జయ హాసినిను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమీషనర్ అభినందించి దేశస్థాయిలో కూడా వాలీబాల్ టీంలో మొదటి స్థానంలో నిలిచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ డిపార్ట్మెంట్ పేరును నిలబెట్టాలని సూచించారు.

## ఇజ్రాయెల్ ప్రతీకార దాడి చేస్తే..

# పూర్తి బాధ్యత అమెరికాదే: ఇరాన్

వాజ్‌బొల్లా అధినేత నస్రల్లా మరణం తర్వాత ఈ ఏడాది అక్టోబరు 1న ఇరాన్.. ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకునేందుకు ఇజ్రాయెల్ సన్నద్ధమవుతుందనే వార్తలతో పశ్చిమాసియాలో పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. ఈ క్రమంలో ఇరాన్ దౌత్యవేత్త ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. నెతన్యాహు సర్కారు తమపై ప్రతీకార దాడులకు పాల్పడితే దానికి అమెరికానే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఐక్యరాజ్యసమితికి ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావని అన్నారు. ఈ మేరకు ఆయన ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్, భద్రతా మండలి స్విస్ ప్రెసిడెన్సీలకు లేఖ రాశారు. ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ దాడుల ప్రణాళికపై తనకు అవగాహన ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. దీంతో బైడెన్ వ్యాఖ్యలపై అమీర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'తమపై ఇజ్రాయెల్ చేసే చట్టవిరుద్ధమైన సైనిక దురాక్రమణపై అమెరికా మౌనంగా ఉంటుందంటే ఆ దేశానికి మద్దతివ్వడమే అవుతుంది. బైడెన్ తాజా ప్రకటన తీవ్ర ఆందోళనకరమైనది, రెచ్చగొట్టే విధంగా ఉంది. అంతర్జాతీయ చట్టాలు, ఐరాస ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘిస్తూ ఇరాన్‌కు వ్యతిరేకంగా



ఇజ్రాయెల్ చేసే దురాక్రమణ చర్యలకు అమెరికా పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది' అని ఇరావని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇక, అక్టోబరు 1వ తేదీన ఇరాన్ భారీ బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది. వీటిల్లో కొన్ని లక్ష్యాలకు అత్యంత సమీపంలో పడ్డాయి. మిగిలిన వాటిని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అడ్డుకొన్నాయి. దీనికి ప్రతీకార చర్య తప్పదని టెల్ అవీవ్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే టెహ్రాన్‌పై దాడులకు ఇజ్రాయెల్ సైన్యాన్ని సిద్ధం చేసిందనే వార్తలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి.

## భారత ఆర్థిక వ్యవస్థ ముందు అతిపెద్ద సవాలు

# ఉపాధి కల్పన- నిర్మలా సీతారామన్



భారత ఆర్థిక వ్యవస్థ ముందు ఉన్న అతి పెద్ద సవాలు ఉపాధి కల్పన అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న నిర్మలా సీతారామన్.. ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి సహా పలు అంశాలపై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ నూతన వృద్ధి అవకాశాలు అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందన్నారు. దేశీయంగా సమర్థత పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకునేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలను భావిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాల గురించి ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. "చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికివారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధవంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది" అని ఆర్థిక మంత్రి అన్నారు. సదస్సులో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్‌గురించి నిర్మలాసీతారామన్ ప్రస్తావించారు. ప్లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా దేశం మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వాడుతున్నామని అన్నారు. దీంతో, చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సోలార్ పవర్ వంటి రెన్యువబుల్ ఎనర్జీ వైపునకు భారత్ వేగంగా మారుతోందన్నారు.

# సీక్రెట్ బంకర్లను టార్గెట్ చేసుకున్న ఐడీఎఫ్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను హత్యతో ఈ దాడులు మరింత ఉద్రిక్తంగా మారాయి. హెజ్ బొల్లాకు చెందిన సీక్రెట్ బంకర్‌ను గుర్తించినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ ఒక వీడియో ప్రకటనను విడుదల చేశారు. "హెజ్‌బొల్లా ఆర్థిక మూలాలపై దాడులు కొనసాగుతున్నాయి. రాత్రి జరిపిన దాడుల్లో బంకర్‌ను ధ్వంసం చేశాం. అందులో భారీగా నగదు, బంగారాన్ని గుర్తించాం. ఇజ్రాయెల్‌పై దాడికి ఆ డబ్బునే వాడుతున్నారు. అంతేకాకుండా, బీరుట్ సిటీలో మరో సీక్రెట్ బంకర్ ఉంది. అల్-సాహెల్ ఆసుపత్రి కింద ఉన్న ఆ బంకర్‌లో వందల మిలియన్ల కొద్దీ డాలర్లు, బంగారం గుట్టలు ఉన్నట్లు తెలిసింది. దానిపై మేం ఇంకా దాడి చేయలేదు" అని హగారీ తెలిపారు. ఆ బంకర్‌లో 500 బిలియన్ డాలర్ల నగదు (భారత కరెన్సీలో దాదాపు రూ.4,200కోట్లకు పైమాటే), బంగారం గుట్టలు ఉన్నట్లు అంచనా వేస్తున్నామని హగారీ తెలిపారు. ఈ సందర్భంగా బంకర్ ఉన్న ప్రాంతం మ్యాప్‌ను కూడా చూపించారు. ఈ ప్రాంతంపై తాము దృష్టిపెట్టినట్లు తెలిపారు. అయితే, తమ యుద్ధం హెజ్‌బొల్లాతో మాత్రమేనని, లెబనీస్ పౌరులతో కాదని మరోసారి స్పష్టం చేశారు. ఇకపోతే,




సీక్రెట్ బంకర్ ఉన్న ప్రాంతంలోని ఆసుపత్రిపై తాము దాడి చేయబోమనని ఐడీఎఫ్ తెలిపింది. దీంతో, అక్కడి అధికారులు హాస్పిటల్ ను ఖాళీ చేయిస్తున్నారు. హెజ్ బొల్లా ఆర్థిక కార్యకలాపాలకు ఆర్థికంగా అండగా ఉండే ప్రజలు వెంటనే వెళ్లిపోవాలని ఐడీఎఫ్ ప్రకటించింది. లెబనాన్ వ్యాప్తంగా ఉన్న 'అల్ ఖర్ద్ అల్ హసన్' బ్రాంచీలను లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. కాగా.. అల్ ఖర్ద్ అల్ హసన్ గ్రూపు హెజ్ బొల్లాకు నిధులు సమర్పిస్తోంది. దానికి దాదాపు 30 బ్రాంచీలు ఉన్నాయి. అవన్నీ బీరూట్ లోని రద్దీ ప్రాంతంలో ఉండటంతో ఆందోళనలు నెలకొన్నాయి.

## ఆగని డ్రాగన్ కవ్వింపు చర్యలు.. తైవాన్ సమీపంలో ఫైర్ డ్రిల్..!



తైవాన్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇటీవల తైవాన్ చుట్టూ బీజింగ్‌కు చెందిన 153 యుద్ధ విమానాలు చక్కర్లు కొట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా చైనాలోని దక్షిణ ఫుజియాన్ ప్రావిన్స్ తీరంలో పీఎల్‌ఏ దళాలు లైవ్ ఫైర్- డ్రిల్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ ప్రాంతం తైవాన్‌కు అత్యంత సమీపంలో ఉండటం గమనార్హం. చైనాకు చెందిన మారిటైమ్ సేఫ్టీ అడ్మినిస్ట్రేషన్ దీనిపై సమాచారం ఇస్తూ.. "ఫుజియాన్ ప్రావిన్స్‌లోని పింగ్టాన్ దీవుల సమీపంలో ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు లైవ్ ఫైర్ డ్రిల్ జరుగనుంది. నౌకలు ఆ ప్రాంతానికి దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం" అని పేర్కొంది. అంతకు మించి ఎటువంటి వివరాలను వెల్లడించలేదు. ఇవి చైనా వార్షిక యుద్ధ విన్యాసాల్లో భాగమని, వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామని తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈ చర్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగే అవకాశాలను తోసిపుచ్చలేమని వెల్లడించింది. భాగమని బీజింగ్ ఎప్పటి నుంచో వాదిస్తోంది. ఇటీవల ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. గతవారం తమ దేశం చుట్టూ 153 చైనా సైనిక విమానాలు చక్కర్లు కొట్టినట్లు తైవాన్ రక్షణశాఖ వెల్లడించింది. ఇదే సమయంలో యుద్ధానికి సిద్ధం కావాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తమ దళాలకు పిలుపునిచ్చినట్లు అక్కడి మీడియా సంస్థలు పేర్కొన్నాయి.

## ఫోన్‌లో నెట్‌వర్క్ సరిగ్గా లేకపోవడానికి కారణాలు ఇవే.. ఇలా చేయండి



ప్రస్తుతం చాలా మంది స్మార్ట్‌ఫోన్‌లు వాడుతున్నారు. ఆఫీస్ వర్క్ దగ్గర్నుంచి పర్సనల్ వర్క్ వరకు ఫోన్ నే వినియోగిస్తున్నారు. దీని సహాయంతో మీరు కాల్స్‌లో మాట్లాడవచ్చు. అలాగే ఇంటర్నెట్‌ను బ్రౌజ్ చేయవచ్చు. కానీ, కొన్నిసార్లు ఫోన్‌లో నెట్‌వర్క్ సమస్య తలెత్తుతుంది. నెట్‌వర్క్ సమస్య నేడు చాలా మంది అనుభవిస్తున్నారు. అప్పుడు మీ ముఖ్యమైన పని ఆగిపోతుంది. నెట్‌వర్క్ లేకపోవడం ప్రధాన కారణాల గురించి తెలుసుకుందాం. మీ ఫోన్ నెట్‌వర్క్‌ను ఎలా పెంచుకోవాలో తెలుసుకుందాం. స్మార్ట్‌ఫోన్ నెట్‌వర్క్ సరిగ్గా లేకుంటే ఫోన్ యాంటెన్నా దెబ్బతిన్న కారణంగా సంభవించవచ్చు. దీంతో ఫోన్ సిగ్నల్ బలహీనపడుతుంది. ఇది కాకుండా, కొన్నిసార్లు లిఫ్ట్‌లో ఉండటం వల్ల కూడా ఫోన్‌లో నెట్‌వర్క్ సమస్యలు తలెత్తుతాయి. కొన్నిసార్లు ఫోన్ సాఫ్ట్‌వేర్‌లో ఒక బగ్ ఉంటుంది. ఇది నెట్‌వర్క్ సంబంధిత సమస్యలను కలిగిస్తుంది. మీ ఫోన్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కాకపోతే నెట్‌వర్క్ సమస్య ఉండవచ్చు. అందుకే ఎప్పటికప్పుడు అప్ డేట్ ఉందో లేదో చెక్ చేసుకోవాలి. కొన్నిసార్లు భవనాలు, మెటల్ వస్తువులు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల గోడలు నెట్వర్క్ సిగ్నల్‌తో జోక్యం చేసుకోవచ్చు. కొన్ని చోట్ల నెట్‌వర్క్ కవరేజీ సరిగా లేకపోవడంతో ఫోన్ సిగ్నల్ బలహీనంగా ఉంది. కార్డ్ కారణంగా ఫోన్‌లో నెట్‌వర్క్ సమస్యలు కూడా ఉండవచ్చు. మీ %హా×వీ% కార్డ్ వదులుగా లేదా దెబ్బతిన్నట్లయితే, నెట్‌వర్క్ సరిగ్గా ఉండదు. అటువంటి పరిస్థితిలో మీరు సిమ్ కార్డ్‌ని తనిఖీ చేసి, అదే నంబర్‌తో వేరే సిమ్‌ని కొనుగోలు చేయాలి.




## పిల్లల చావులకు కారణం ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం: బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్

హైదరాబాద్ నవంబర్ 27 తెలంగాణ పత్రిక,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కంటే ముందు పురుగులు, దోడ్డు బియ్యంతో అన్నం పెట్టారు. జెండా మారింది..ముఖ్యమంత్రి మారారు అధికారులు వాళ్లే ఉన్నారు..49 మంది పిల్లలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చనిపోయారు. ఇంత మంది చనిపోతే ముఖ్యమంత్రి,మంత్రులు చనిపోయిన ప్రభుత్వంలో చలనం లేదు.

పిల్లల చావులకు కారణం ముఖ్యమంత్రి ,కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ చేసిన హత్యలుగా మేము భావిస్తున్నాం.బయటి ఫుడ్ తినడం వాళ్ళ ఫుడ్‌పాయిజన్ అయ్యిందని కలెక్టర్,లోకల్ ఎమ్మెల్యే అంటున్నారు. విద్యార్థులు ఏమో మేము బయటకి వెళ్లలేదు ఎక్కడ ఏమి తినలేదని చెబుతున్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు ప్రశ్నిస్తే ప్రభుత్వం అప్పుడు స్పందిస్తుంది. గత ప్రభుత్వంలో పెట్టిన ఫుడ్ కూడా పెట్టడం లేదు. విద్యాశాఖ,శాంతి భద్రతలు చూడటానికి మంత్రి లేదు..ముఖ్యమంత్రి వద్ద ఉన్నా ఎందుకు స్పందించడం లేదు

## రైతు సభ.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో,జూమ్ సమావేశం

హైదరాబాద్,నవంబర్ 27: తెలంగాణ పత్రిక,మహబూబ్నగర్ లో 30వ తేదీన జరగ నున్న ప్రజాపాలన విజయోత్సవ సభలలో భాగంగా నిర్వహించనున్న రైతు సభజూమ్ సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ 30వ తేదీన సమావేశంలో చేపడుతున్న అంశాలపై చర్చిస్తున్న నేతలు




## రాహుల్ గాంధీ కులగనాన చేయాలని ప్రయత్నించాడు: మాజీ ఎంపీ వీ.హనుమంత్



హైదరాబాద్ నవంబర్ 27 తెలంగాణ పత్రిక, సమాజంలో చైతన్యం కోసం సావిత్రి బాయి పూలే తో పాఠశాలలు పెట్టించి చదువు చెప్పించడు. రాహుల్ గాంధీ ప్రజల మధ్య అసమానతలు చూసి.. కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అంబర్ పేట అలీ కేఫ్ పూలే విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు పూలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తాం. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా ముఖ్య అతిథి గా వస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పూలే జయంతి,వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి ఆయన్ను స్మారించుకోవాల్సిన భాధ్యత అందరి పైన ఉంది. పూలేఆలోచనలను ముందుకు తీసుకు వెళ్ళి అంబేద్కర్ రాజ్యాంగం రాశారు. ఎన్డీయే రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించాలని చూస్తుంది. కుల గణన చేయాలని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ కి అందరూ మద్దతు అందించాలి.

## తైవాన్ దిగ్బంధం లక్ష్యంగా

# చైనా సైనిక విన్యాసాలు



తైవాన్ దిగ్బంధం లక్ష్యంగా చైనా సైనిక విన్యాసాలుబీజింగ్ తైవాన్ ద్వీపం చుట్టూ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ) కి చెందిన సంయుక్త ఆర్మీ, నేవీ, వైమానిక, రాకెట్ ఫోర్స్ దళాల విన్యాసాలను ప్రారంభించినట్టు చైనా సైనిక ప్రతినిధి సోమవారం ప్రకటించాడు. ఈ మిశ్రమ విన్యాసాలు చైనా బలగాల ఉమ్మడి సామర్థ్యాలను పరీక్షిస్తాయని, తైవాన్ ద్వీపంలోని వేర్పాటువాద శక్తులకు హెచ్చరికగా ఉపయోగపడతాయని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ ప్రతినిధి సీనియర్ కెప్టెన్ లి జి చెప్పాడు. "అక్టోబర్ 14న, పీఎల్ ఏ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ తైవాన్ జలసంధి, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో 'జాయింట్ స్వోర్డ్-2024బి' కోడ్ పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహించడానికి దాని సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, రాకెట్ ఫోర్స్ దళాలను పంపుతోంది" అని లీ ప్రకటిం చాడు.నౌకలు, విమానాలు వివిధ దిశల నుండి తైవాన్‌కు చేరుకుని వివిధ శక్తులు సమన్వయాన్ని అభ్యసించడానికి వీలు కల్పిస్తాయి. ఈ విన్యాసాలు "సముద్ర-వాయు పోరాట-సన్నద్ధత పెట్రోలింగ్‌లు, కీలకమైన ఓడరేవులు, ప్రాంతాల దిగ్బంధనాలు, సముద్ర, భూ లక్ష్యాలపై దాడులు, అలాగే ఉమ్మడిగా సమగ్ర ఆధిపత్యాన్ని సాధించడం, థియేటర్ కమాండ్ దళాల ఉమ్మడి కార్యకలాపాల సామర్థ్యాలను పరీక్షించడం"పై దృష్టి పెడతాయని కెప్టెన్ జి ఆ ప్రకటనలో చెప్పాడు."ఈ డ్రిల్ 'తైవాన్ ఇండిపెండెన్స్' దళాల వేర్పాటువాద చర్యలకు వ్యతిరేకంగా కఠినమైన హెచ్చరికగా కూడా పనిచేస్తుంది," అని లి నొక్కిచెప్పాడు. "దేశ సార్వభౌమాధికారం, జాతీయ ఐక్యతను కాపాడటానికి" ఈ విన్యాసాలు అవసరమని ఆయన చెప్పాడు. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ తైవాన్ చుట్టూ "25 పిఎల్ ఏ విమానాలు, 7 పిఎల్ ఏ నేవీ నౌకలు, 4 అధికారిక నౌకలు" పని చేస్తున్నాయని ప్రకటించింది.

# 'విద్యుత్ యుగం' అగ్రగామిగా చైనా

ప్రపంచ ఇంధన మార్కెట్ చైనా నేతృత్వంలోని కొత్త 'విద్యుత్ యుగం'లోకి ప్రవేశిస్తోందని, దశాబ్దం చివరి నాటికి శిలాజ ఇంధన డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ) తెలిపింది. పరిశ్రమలు, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్ల ద్వారా బ్యాటరీలు, సోలార్ ప్యానెల్‌ల ఉత్పత్తి పెరగడంతో స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి 'అపూర్వమైన వేగం'తో పురోగమిస్తున్నదని బుధవారం ప్రచురించిన వార్షిక వరల్డ్ ఎనర్జీ ఔట్‌లుక్‌లో ఐఈఏ పేర్కొంది.ప్రపంచంలోని అగ్ర చమురు వినియోగదారుల్లో ఒకరిగా మిగిలిపోయినప్పటికీ, 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా వ్యవస్థాపించిన మొత్తం పునరుత్పాదక శక్తి సామర్థ్యంలో చైనా దాదాపు 60 శాతం వాటాను కలిగి ఉంటుందని ఐఈఏ పేర్కొంది. చైనా సౌర ఉత్పత్తి మాత్రమే రాబోయే దశాబ్దం నాటికి అమెరికా మొత్తం విద్యుత్ డిమాండ్‌ను అధిగమించే అవకాశం ఉంది. ఐఈఏ ప్రకారం, ఉక్రెయిన్, మధ్యప్రాచ్యంలోని సంఘర్షణలు ప్రపంచ ఇంధన వ్యవస్థపై ఒత్తిడిని పెంచటం వల్ల 'క్లీనర్, మరింత సురక్షితమైన సాంకేతికతల' అభివృద్ధిని వేగవంతం చేయడానికి పెట్టుబడి అవసరాన్ని బహిర్గతం చేశాయి."ఇందన చరిత్రలో, మేము బొగ్గు యుగం, చమురు యగాన్ని చూశాం" అని ఐఈఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాతిహ్ బిరోల్ వివరించాడు. 'మేము ఇప్పుడు విద్యుత్ యుగంలోకి వేగంగా కదులుతున్నాం. ఇది ప్రపంచ ఇంధన వ్యవస్థ ముందుకు సాగడాన్ని నిర్వచిస్తుంది. ఇది ఎక్కువగా విద్యుత్తు స్వచ్ఛమైన వనరులపై ఆధారపడి ఉంటుంది' అని ఆయన చెప్పాడు. గతేడాది ప్రపంచ వ్యాప్తంగా 560 గిగావాట్ల (జిడబ్ల్యూ) కంటే ఎక్కువ పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో సహా, రికార్డు స్థాయిలో క్లీన్ ఎనర్జీ



వచ్చిం దని ఐఈఏ తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏటా దాదాపు 2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నారని, శిలాజ ఇంధనాలపై పెట్టుబడి పెట్టే మొత్తం దాదాపు రెట్టింపు అవుతుందని పారిస్ ఆధారిత సంస్థ తెలిపింది."అనేక దేశాల్లో ఆసక్తిని పెంచుతున్న అణుశక్తితో కలిసి, తక్కువ ఉద్గారాల మూలాలు 2030కి ముందు ప్రపంచంలోని విద్యుత్‌లో సగానికి పైగా ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాయి" అని నివేదిక పేర్కొంది. అదే సమయంలో, ఐఈఏ ప్రకారం, శిలాజ ఇంధనాల కోసం డిమాండ్ ఇప్పటికీ దశాబ్దం చివరి నాటికి గరిష్ట స్థాయికి చేరుకోవచ్చని అంచనా వేయబడింది. ఎందుకంటే స్వచ్ఛమైన శక్తి విస్తరణ, సాంకేతికతలు దేశాల్లో ఏకరీతిగా లేదు.' 'క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్స్ వెనుక పెరుగుతున్న మొమెంటం' ఉన్నప్పటికీ, 2050 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా మారాలనే లక్ష్యంతో సాగుతున్న ప్రపంచం 'ఆ సదిశకు ఇంకా చాలా దూరంలో ఉంది' అని ఐఈఏ తెలిపింది.

## తప్పిపోయిన మహిళ ఆచూకీ తెలిస్తే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగలరు: - ధర్మసాగర్- పోలీసులు



ధర్మసాగర్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ఎలుక తుర్తి మండలం పెంచికల పేట గ్రామానికి చెందిన జన్ను కవిత భర్త శ్రీనివాస్ ధర్మసాగర్ పిఎస్ పరిధిలోని ముప్పారం గ్రామంలో గల కస్తూరిబా పాఠశాలకు ఆదివారం నవంబర్ 24 వ తేదీన వచ్చి అందులో చదువుతున్న కూతురును కలిసి ఆమె తిరిగి ఇంటికి వెళ్లకుండా ఎక్కడికో వెళ్లి పోయింది. అదే రోజు సాయంత్రం 4గంటల నుండి తన తల్లి ఆచూకీ లభించడం లేదని కుమారుడు జన్ను నిరంజన్ ధర్మసాగర్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా దరఖాస్తుపై ధర్మసాగర్ పిఎస్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించనైనది. ఎవరికైనా తప్పి పోయిన మహిళ ఆచూకీ తెలిసినచో ధర్మసాగర్ పిఎస్ కు సమాచార అందించవలసినదిగా ధర్మసాగర్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## మండల కేంద్రంలోని పంచాయితీ కార్యదర్శి కి వినతి పత్రం అందుచేత



(ఎల్లారెడ్డిపేట్,నవంబర్,27)లి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామం లో వివిధ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు రోడ్డుకు ఇరు వైపులా మరియు గ్రామ ప్రధాన కూడళ్ళలో ఏర్పాటు చేయడం జరిగింది వాటి వల్ల వాహనదారులకు మరియు పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి కావున వాటిని తొలగించాలి అని కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, మండల యువజన విభాగం నాయకులు ఎడ్ల లక్ష్మణ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మీసం రాజాం, పందిర్ల పరుశరాములు, ఎనగందుల నరసింహులు, జీడీ శ్రీనివాస్, ధర్వేష్, అజముద్దీన్, చందనం శివరామకృష్ణ,శ్రీకాంత్, ఖదీర్, జుబేర్, బన్నీ, తదితరులు ఉన్నారు.

## బోయినిపల్లి లో స్వచ్ఛభారత్






బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 27) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈరోజు హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో బోయినిపల్లి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ,పిలుపు మేరకు స్వచ్ఛభారత్ నిర్వహించడం జరిగింది.యూత్ అధ్యక్షుడు గంగిపల్లి రాజశేఖర్, మాట్లాడుతూ మహాత్మా గాంధీ, కలలు కన్నా పరిశుభ్ర భారతాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరు కూడా తన ఇంటిని బాధ్యతగా శుభ్రం చేసుకుంటారో పరిసర ప్రాంతాలను తమ గ్రామాన్ని కూడా బాధ్యతగా తీసుకొని కొంత సమయాన్ని (స్వచ్ఛభారత్) పరిశుభ్రతకు కేటాయించాలని యువత కూడా ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని మన గ్రామాలను మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచినట్లయితే మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతదేశాన్ని నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగిపల్లి స్వామి కుమార్, తెలంగాణ పత్రిక జిల్లా స్టాపర్ గూడ రమేష్ రెడ్డి, మైలారం మహేష్, సుమన్ ,నజీర్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఈవో ను సన్మానించిన యుటిఎఫ్ బాధ్యులు

పాలకుర్తి నవంబర్ 27(తెలంగాణ పత్రిక)జనగామ డిఈఓగా బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించిన రమేష్ ను టీఎస్ యుటిఎఫ్ పాలకుర్తి పక్షాన సంఘం బాధ్యులుకార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు ఉపాధ్యాయుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కోరగా డిఈఓ రమేష్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. పదవతరగతి ఫలితాలలో జనగామ జిల్లా ను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని డిఈఓ కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు వీరమల్ల బాబయ్య, తమ్మి మధు, దోకూరి రాములు, నేతి కొండయ్య, పెనుగొండ రమేష్, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## "మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి"

సిరిసిల్ల , తెలంగాణ పత్రిక నవంబర్ 27:రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బి వై నగర్ లో ఈరోజు మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్, ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో బి.వై. నగర్ లోని కార్మికులకు వారి కుటుంబాలకు మానసిక ఆరోగ్య ప్రాధాన్యత పై కౌన్సిలింగ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా పున్నంచందర్ మాట్లాడుతు మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షికోవడం ద్వారానే అనేక శారీరక రుగ్మతల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని అన్నారు. మానసిక ఆరోగ్య పరిరక్షణలో లైఫ్ స్టైల్ మేనేజ్మెంట్ ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. మంచి ఆరోగ్యపు అలవాట్లు శారీరక ఆరోగ్యంపైననే కాకుండా మానసిక ఆరోగ్యం పైన మంచి ప్రభావం చూపుతుందని అన్నారు. దురలవాట్లను అధిగమించే ప్రయత్నం చెయ్యాలని అన్నారు. మద్యపాన వ్యసనం, తంబాకు నమలడం, సిగరెట్ త్రాగడం ఆరోగ్యానికి అతి పెద్ద శత్రువులని అన్నారు.నిద్ర లేమి, నిరాశావాదం, చిన్న విషయాలకే అతిగా ఆవేశ పడడం, ఆందోళన చెందడం, నెగెటివ్ ఆలోచన విధానం మానసిక ఆనారోగ్యానికి కారణమౌతాయని అన్నారు. ఇలాంటి వాటిని తొలిదశలోనే గుర్తించి



తగిన కౌన్సెలింగ్ తీసుకోవాలని అన్నారు.మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ మానసిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని తెలుపుతు దాని సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో మనోవికాస కేంద్రం సిబ్బంది రాపెల్లి లత, వేముల అన్నపూర్ణ, బూర శ్రీమతి పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ మాభూమి పాదయాత్రను విజయవంతం చేయాలి

**- స్థానిక సంస్థల్లో పోటీ చేస్తాం-విద్య వైద్యం ఉపాధి ఇల్లు భూమి 5 గ్యారంటీలను అమలు చేయడానికి భారీ పోరాటానికి సిద్దం-ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్**




తెలంగాణ పత్రిక నవంబర్ 27:కరీంనగర్: ప్రజా సమస్యల పరిష్కరిం చడానికి 2025 జనవరి 5వ తారీకు న అదిలాబాద్ జిల్లాలో ప్రారంభమ య్యే మాభూమి పాదయాత్రను విజయవంతం చేయాలని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాభూమి పాదయాత్ర తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఈ బీసీ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు.ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలందరికీ విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి అని ఐదు డిమాండ్లను పరిష్కరించడానికి రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్లకు, ఎమ్మార్వోలకు వినతి పత్రాలు ఇవ్వడం. స్పందన రానందున భారీ జిల్లా,మండల ధర్నాలు చేపడుతున్నట్లు తెలిపారు. అయినా స్పందన రాకపోతే రిలే, ఆమర నిరాహార దీక్షలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. జనవరిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. పార్టీ సంస్థ గత నిర్మాణం కోసం కార్యకర్తల ముఖ్య సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిలువేలు శ్రీకాంత్, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాళ్ళ నరేష్, సిరిసిల్ల బాబు, జగిత్యాల శివ, పెద్దపల్లి గణేష్ ఉపాధ్యక్షుడు రవీందర్, బాబు, రాజేంద్రప్రసాద్, రాకేష్ , పరమేశ్వరి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్

పాలకుర్తి నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, కాంగ్రెస్ నాయకులను, విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకులు జలగం కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దరావత్ రాజేష్ నాయక్ తో కలసి మీడియా సమావేశంలో అన్నారు. 40 సంవత్సరాలుగా ఎటువంటి రాజకీయాలతో సంబంధం లేకుండా, విద్యా వైద్యం ఉపాధి రంగాలలో సేవలందిస్తున్న గొప్ప మనసున్న నాయకురాలు మా ఝాన్సీ రెడ్డి అన్నారు. మా నాయకురాలపై దురుసుగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. మీ నాయకుడు రెండు సార్లు ఎమ్మెల్యేగా ఒకసారి మంత్రిగా, గెలిచి పాలకుర్తిలో



వెలుగబెట్టిందేమీ లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖలో అవినీతికి పాల్పడిన మీ నాయకుడు త్వరలో జైలుకెళ్లడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలోబొమ్మగాని భాస్కర్ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘటన స్థలానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి జోగిపేట్ ఆస్పత్రిలో ఉండి పోస్టుమార్టం చేయించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు



బాన్సువాడ ఆర్ సి నవంబర్ 27 తెలంగాణ పత్రిక:నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యులు శివరాజ్ దేశాయ్, ఆయన కుమారుడు రాజశేఖర్,సంగారెడ్డి జిల్లా జోగిపేట్ వద్ద కారు అదుపుతప్పి బ్రిడ్జి ఢీకొనడంతో తండ్రి కొడుకులు అక్కడికక్కడే మృతి చెందారు. భార్య, కోడలు పరిస్థితి విషమంగా ఉ ంది.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ఘటన తెలియగానే వెంటనే ఏనుగు రవీందర్ రెడ్డి జోగిపేట్ కు చేరుకొని ప్రమాదం గల కారణాలను తెలుసుకున్నారు. అనంతరం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పోస్టుమార్టం చేయించారు. మృతదేహాలను శివరాజ్ దేశాయ్ స్వగ్రామమైన బస్వాపూర్ కు తీసుకు వస్తున్నారు.మాజీ జెడ్పిటిసి సభ్యులు శివరాజ్ దేశాయ్ ఎప్పుడు పేదల వైపు ఉండి వారికి అండగా నిలిచారని ఈ సందర్భంగా ఏనుగు రవీందర్ రెడ్డి గుర్తు చేశారు.ఇటీవల రెండు పడక గదుల నిర్మాణం లో స్థలం అవసరం ఉంటే తనకు చెందిన స్థలాన్ని రెండు పడక గదులకు కేటాయిం చారు.శివరాజ్ దేశాయ్ అంటే బాన్సువాడ నియోజకవర్గానికి కాకుండా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు సూపర్ చిత్తుడు.శివరాజ్ దేశాయ్,కుమారు డు రాజశేఖర్ కారు ప్రమాదంలో చనిపోవడం తనకెంతో బాధ కలిగిస్తుందని ఏనుగు రవీందర్ రెడ్డి కంటతడి పెట్టారు. తాను బాన్సువాడ కు వచ్చిన నాటి నుంచి తన వెంబటి ఉండి తనకు అండగా నిలిచారని ఏనుగు రవీందర్ రెడ్డి గుర్తు చేశారు.శివరాజ్ దేశాయ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అంటూ ఏనుగు రవీందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.తీవ్ర గాయాలు గురైన ఆయన భార్య, కోడలు క్షేమంగా ఆరోగ్యంగా ఇంటికి చేరాలని ఏనుగు రవీందర్ రెడ్డి ఆ భగవంతున్ని ప్రార్థించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## తెలంగాణ ప్రభుత్వం మహబూబ్ నగర్ లో జరిపే ప్రజాపాలన విజయోత్సవల్లో బాగంగా రైతు సభలను జయప్రదం చేయండి

### - కిసాన్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక :-షాద్ నగర్ నవంబర్ 28 :ఈ నెల 28,29,30 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి రైతు సదస్సులో భాగంగా రైతులకు వ్యవసాయ ఎగ్జిబిషన్ ఆధునిక పద్ధతులు, యాంత్రికరణ అక్కడ నిర్వహించే స్టాల్స్ ను చూసి వివిధ రకాలైన ఆధునిక యంత్రాలపై అవగాహన నిర్వహించబడుతుంది. కావున మన జిల్లా నుండి రైతులు ఈ రైతు సదస్సుకు తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి.. అదేవిదంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 30న మహబూబ్నగర్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ శ్రేను లను మరియు రైతులను కోరారు మహబూబ్ నగర్ లో జరిగే బహిరంగ సభకు రంగారెడ్డి జిల్లా నుండి రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని రైతు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల్ని సమకూర్చడమే ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తున్నదని, ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుం దని అదేవిధంగా రైతు భరోసా కూడా త్వరలోనే ఇస్తామని వ్యవసాయ యాంత్రికరణకు మరియు రైతు వ్యవసాయ సంక్షేమ అభివృద్ధి కోసం భారతదేశంలో మన రాష్ట్రంలోనే తొలిసారిగా రైతు వ్యవసాయ సంక్షేమ



కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున బోనస్ ఇస్తున్నామని కమిషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు కట్టి లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని నీటి పాలు చేశారని రాష్ట్రన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని వడ్డీకే నెలకు 6500 కోట్ల రూపాయలు కట్టాల్సి వస్తుం దని అన్నారు ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వం ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని అందుకు ప్రతి ఒక్క రైతు ఈ కార్యక్రమాలకు విచ్చేసి విజయవంతం చేయాలని కిసాన్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి కోరారు.

## ఆర్ డి ఓ ఎస్సీ కళాశాల బాలుర వసతిగృహం ఆకస్మిక తనిఖీ



జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 27 జహీరాబాద్ ఆర్డీవో రామ్ రెడ్డి ఎస్సీ కళాశాలబాలుర వసతి గృహాన్ని అస్మికంగా తనిఖీ చేశారు. వసతి వసతి గృహ పరిసరాలను, వంటగదిని,సామాగ్రి గదిని మరియు మరుగుదొడ్లను పరిశీలించినారు. సామాగ్రి గది యందు విద్యార్థులకు అందజేస్తున్న భోజన సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న అన్నం పప్పు కూరగాయలు గుడ్లు మరియు మజ్జిగ యొక్క నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు నివసిస్తున్న ప్రతి గదిని సందర్శించి రూమ్లలో ఉన్న విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వసతి గృహం యందు వర్షాకాలంలో రూఫ్ లీకేజ్ గురించి విద్యార్థులు తెలియజేయడం జరిగింది. వసతి గృహం యందు రిపేర్లకు కావలసిన ఎస్టిమేషన్ గురించి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిస్తానని తెలియజేయడం జరిగింది.అనంతరం విద్యార్థులు ఆరోగ్యం గురించి మాట్లాడుతూ వైద్య పరీక్షలు నెలవారీగా జరుగుతున్నాయా లేదు తెలుసుకోవడం జరిగింది. అనంతరం వసతి గృహ సంక్షేమ అధికారి కృష్ణవంశీ మరియు వసతి గృహ వంట సిబ్బందితో మాట్లాడి పిల్లలకు వండే ఆహారాన్ని పూర్తి పరిశుభ్ర వాతావరణంలో వండి, వేడిగా ఉన్నప్పుడే విద్యార్థులకు అందజేయవలసిందిగా ఆదేశించడం జరిగింది.

## అయ్యప్ప స్వామికి అవమానం



తెలంగాణ దినపత్రిక ప్రతినిధి :27ь11ь2024ఆర్టీసీ ఖమ్మం డిపోలో పెంటయ్య అనే డ్రైవరు అయ్యప్ప మాల ధారణ వేశారు. విధి నిర్వహణకు వచ్చిన ఆ స్వామిని బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయాలని సెక్యూరిటీ వారు అన్నారు. నేను అయ్యప్ప మాల లో ఉన్నాను ఉదయం పీఠం వద్ద పూజ చేసుకుని వచ్చాను బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయడం స్వాములకు అవమానంగా ఉంటుంది అన్నారు అయినా సెక్యూరిటీ వారు ఒత్తిడి చేయడంతో బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేశారు. అయ్యప్ప స్వామిని మద్యం సేవించారనే ఉద్దేశంతో బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయడం మత విశ్వాసాలను అపహాస్యం చేయడమే కాకుండా హిందూ ధర్మాన్ని అవమానించారని ఆవేదన వ్యక్తం చేస్తూ విధులకు వెళ్లారు.

## ఊరూరా... కళాకారుల ప్రదర్శన... ప్రజా పాలన విజయోత్సవాలపై ప్రదర్శనలు



కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 27( తెలంగాణ పత్రిక):మండలంలోని ఉప్పరపల్లి అర్పణ పెల్లి, పెనుగొండ, గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వం చేపట్టిన చేపట్టబోతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాలలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మెరుగు రవీందర్ గౌడ్, కళాబృందం పాల్గొని ప్రజా పాలన పథకాల మీద ఆట పాట మాటలతో ప్రతి ఊరూరా కలే తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ ప్రజా పాలన పథకాల విజయోత్సవాలపై కళాకారుల ప్రదర్శనలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో టీం లీడర్ రవీందర్ గౌడ్, సత్యనారాయణ, దర్శనం యుగంధర్, నగేష్, ప్రవీణ్ కుమార్, యాకూబ్ షావలి, రోజా, రాజ్యలక్ష్మి, కీర్తి ఉన్నారు.

## అంజలి మీడియా గ్రూప్ తెలంగాణ ప్రోగ్రాం ఈవెంట్స్ హెడ్ గా శ్రీమతి కూచన నాగజ్యోతి నియమాకం

తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 27ь11ь2024- వరంగల్ అంజలి మీడియా గ్రూప్ సంస్థలోని పలు విభాగాలలో నిర్వహించే ఈవెంట్స్ మరియు కార్యక్రమాల కు సంబంధించిన హెడ్ గా వరంగల్ శివనగర్ కు చెందిన శ్రీమతి కూచన నాగజ్యోతి ని గ్రూప్ చైర్మన్ కామిశెట్టి రాజు పటేల్ నియమించారు కావున వారు సంస్థ చేపట్టే కార్యక్రమాలు మరియు ఈవెంట్స్ విజయవంతం కోసం కృషి చేయాలనీ కోరారు .కావున అంజలి మీడియా కుటుంబ సభ్యులు అందరూ వారికీ సహకరించాలని సూచించారు.ఈ సందర్భంగా శ్రీమతి కూచన నాగజ్యోతి అంజలి మీడియా కు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక



యాచారం నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):-మండల కేంద్రంలో బుదవారం రోజు డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ ఆవరణలో మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన యాచారం మండల కమిటీ వేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ,మహాజన సోషలిస్ట్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాళ్ల బాబు మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అధ్యక్షులు మూలిమహేష్,అదికారప్రదినితి మస్క యాదగిరి,ఉపాధ్యక్షులు మంద లింగం,ప్రధాన కార్యదర్శి కందుకూరి కొండల్ ,కార్యదర్శులు కొమ్ము విక్రం,సహాయ కార్యదర్శి మస్కు శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో బండిమీద కృష్ణ,చింతల సాయిలు,బోడ ముత్యాలు,కొండాపురం యాదగిరి,చిన్నోళ్ల యాదయ్య,నల్లవెల్లి జంగయ్య, కంబాలపల్లి సాయిలు,మూలి వెంకటయ్య,మస్కు యాదగిరి,తొట్ల బాలరాజ్,శంకర్,మస్కు మహేష్,కంబాలపల్లి తరుణ్,గణేష్ పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించిన స్పెయిన్ బృందం





గంగాధర తెలంగాణ పత్రిక నవంబర్ 27: గంగాధర మండలంలోని కాచిరెడ్డి పల్లె గ్రామంలో.గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సేవలను అందిస్తున్న మానస్ యూనిదాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి.మాజీ సర్పంచ్ జోగు లక్ష్మిరాజం(సాగర్)కోరారు.పాతిమనగర్ అడోరేషన్ సంస్థ వారు కాచిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చేతిపంపు మరియు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం స్పెయిన్ దేశం నుండి వచ్చిన మానస్ యునిదాస్ ప్రతినిధులు రోషియో.ఆల్బర్ట్ లు సందర్శించారు.మహిళలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం బతుకమ్మ ఆటలలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎవరికి సహాయం అవసరం పడుతుందో వారికి మానస్ యునీదాస్ సంస్థ సహాయం అందిస్తుందని అన్నారు.స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు మహిళలకు పిల్లలకు సహాయం అందించి అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు మహిళలకు కష్టపడి ఎదగడానికి వృత్తి నైపుణ్యాన్ని పెంపొదించి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సహకరిస్తుందని అన్నారు మా సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ జోగు లక్ష్మిరాజం(సాగర్). పాతిమా నగర్ అదోరేషన్ సంస్థ డైరెక్టర్ అనీష్.ప్రీత.కోఆర్డినేటర్ దీప్తి.సంస్థ ప్రతినిధులు వెలంకిని.మల్లేశం.శ్రీనివాస్ రెడ్డి.స్రవంతి.రమేష్. మౌనిక.జమున. తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నా భోజన కార్మికుల బకాయిలను విడుదల చేయాలి

-సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్



యాచారం నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):-మధ్యాహ్నా భోజన కార్మికులకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ అన్నారు.బుధవారం రోజు మధ్యాహ్నా భోజన పథకం కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు,వేతనాలు ఇవ్వాలని,వీటిపై ఈ నెల 28,29 తేదీలలో మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహిస్తున్నామని యాచారం ఎం ఈ ఓ ఆఫీసులో వినతి అందజేయడం జరిగింది.మధ్యాహ్నా భోజనం పథక యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు నరేందర్,పద్మ మధ్యాహ్నం భోజనం కార్మికులు అంశమ్మ,నరసమ్మ,లక్ష్మమ్మ,నాగమ్మ,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా జవ్వాజి హరీష్

రామడుగు నవంబర్ 27 (తెలంగాణ పత్రిక) :కరీంనగర్ జిల్లా రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వన్నారం గ్రామానికి చెందిన జవ్వాజి హరీష్ ని నియమిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.హరీష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అందరినీ కలుపుకుంటూ కార్యక్రమాలు చేపడతామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

# పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ ల ప్రత్యేక దృష్టి

### వీడియో కాన్ఫరెన్స్లో భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి-ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష

జగిత్యాల,నవంబర్ 27(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టు చేసే విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించామని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని నీటి ప్రాజెక్టుల స్థితిగతులు, పెండింగ్ ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చెల్లింపులు తదితర అంశాలపై రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయా శాఖల ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవార సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీసీకి మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టుల భూసేకరణ విషయమే ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తమను సంప్రదించాలని సూచించారు. దీనికోసం ప్రత్యేక అధికారులను నియమించామని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని చిన్న కాళేశ్వరం, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఇచ్చిన మాట ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్- 9,10,11, 12 మిగితా పని పూర్తి చేసేందుకు కావలిసిన నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని, డాటా



ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల బ్యాంక్ ఖాతాలో రెండు రోజుల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర అవసరాల మేరకు సన్న రకం ధాన్యం సేకరణ పకడ్బందీగా చేయాలని రైతుల ఖాతాల్లో రూపాయిల 500 బోనస్ పడేలా ఏర్పాటు చేయాలని సూచించారు.సంక్షేమ హాస్టల్ లకు, రెసిడెన్షియల్హా పాఠశాలలు, చౌక ధరల దుకాణాలకు సన్న రకం బియ్యం అందిస్తామని చెప్పడం జరిగిందని, అందు కు గాను 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం అవసరం ఉంటుందని, ధాన్యం సేకరణ తక్కువ కాకుండా చూడాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పాటు అదనపు కలెక్టర్ బిఎస్ లత డిఆర్డిఓ రఘువరన్ , డీఎస్ఓ, జిల్లా మార్కెటింగ్ మేనేజర్,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికలకు రక్షణ, సంరక్షణ పై అవగాహన సదస్సు



మేడిపల్లి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక) మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో, జగిత్యాల జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేసు వర్కర్ అరుట్ల రజిత చైల్డ్ హెల్ప్ లైన్ అనేది 0 నుండి 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు రక్షణ, సంరక్షణ కొరకు 24 గంటలు పని చేస్తున్నదని, బాల్య వివాహాలు, బాల కార్మికులు ఎక్కడన్న బిక్షాటన చేస్తూ కనబడిన టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరటం జరిగింది. తరువాత చైల్డ్ మ్యారేజ్ చట్టం 2006, ప్రకారం 18 సంవత్సరాలు నిండా కుండా అమ్మాయికి గాని, 21 సంవత్సరాలు నిండా కుండా అబ్బాయికి గాని మ్యారేజ్ చేయకూడదు. అలా చేస్తే చట్ట పరమైన శిక్షలు ఉంటాయి అని పూర్తిగా వివరిచడం జరిగింది. విద్యార్థులకు చైల్డ్ మ్యారేజ్ ప్రతిజ్ఞ చేయచడం జరిగింది. ఉచిత నిర్బంధా విద్యా హక్కు చట్టం 2009 లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (ఫోక్సో చట్టం) 2012 పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారు అందించే సేవలు గురించి, ఐసీడీఎస్ పైని మాట్లాడుతూ సఖి 181 గురించి లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ ఒ సాహెదా, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్స్, బాలికలు పాల్గొనడం జరిగింది.

## సాంస్కృతిక కళాకారులచే ప్రజాపాలన విజయోత్సవాలా కార్యక్రమాలు

కొడిమ్యాల నవంబర్ 27. (తెలంగాణ పత్రిక) కొడిమ్యాల మండల కేంద్రంలో అలాగే హిమ్మత్రావు పేట, నాచుపెల్లి గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా బుధవారం రోజున ప్రజలకు చైతన్య పరిచేందుకై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజా పాలన, కుటుంబ సర్వే పైన ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగే విధంగా ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలను చైతన్యపరచడంలో అగ్రగామిగా ఉన్నారని ఇలాంటి అవగాహన కార్యక్రమాలతోని ప్రజలకు ఉన్నటువంటి అనుమానాలను నివృత్తి చేసి చక్కటి కార్యక్రమాలను రూపొందిస్తున్నారని ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులను అభినందించారు.కొడిమ్యాల అంగడిబజార్లో కార్యక్రమం జరిగే సమయంలో కొందరు గ్రామ ప్రజలు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామని ఇచ్చిన హామీలు అందరికి అందడం లేదని, కొందరికి మాత్రమే అందుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రెండు, మూడు హామీలు తప్ప ఏమి అమలు కాలేవని



హామీలు అమలు చేయలేని ప్రభుత్వం విజయోత్సవ వారోత్సవాలు ఎలా చేస్తున్నారని కళాకారులను, పార్టీ నాయకులను అడ్డుకొని వాగ్వివాదనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయితీ సెక్రటరీ లు, సాంస్కృతిక సారధి కళాకారులు రాగుల పరుశురాం, మహిపాల్, పలిగిరి రాజేందర్, పంచరి ప్రవీణ్, భోగే అశోక్, కారం రాజ్ కుమార్, సురేష్, నాయక్ కోట, రమ్య, రాజేశ్వరి, రామడుగు పోచయ్య పాల్గొన్నారు

# పట్టుపురుగులకు రోగాలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

– పట్టు పరిశ్రమ శాఖ ఏడి ఇంద్రసేనారెడ్డి

చిన్నకోడూరు/ సిద్దిపేట, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక): పట్టుపురుగులు పెంచే రైతులు వాటికి రోగాలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకుంటే పంట దిగుబడి అధికంగా వస్తుందని పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం రైతు దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామంలో పెద్దోళ్ల నరసింహులు వ్యవసాయ క్షేత్రం వద్ద ములుగు పట్టు పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలోని పట్టు రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పట్టుపురుగులకు రోగాలు రాకుండా నాణ్యమైన ఆకును అందివ్వాలని తెలిపారు. మల్బరీ తోటలకు పచ్చిరొట్ట పశువుల పేడ తదితర సేంద్రియ ఎరువులను వేయడం వల్ల ఆకు నాణ్యతగా వస్తుందన్నారు. పట్టుపురుగుల షెడ్ లో పురుగులకు అవసరమైన ఉష్ణోగ్రత ఉంచాలని, వాటికి పెంపకానికి సరిపోయేంత స్థలం కేటాయించాలని, రోగాల నివారణకు విజేత, బ్లీచింగ్ పౌడర్, సున్నం, అస్త్ర, ఫార్మా లిన్ వంటి మందులను అధికారులు సూచించిన మోతాదులోనే



వాడాలని తెలిపారు. ప్రముఖ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్, సెంట్రల్ సిల్క్ బోర్డు టెక్నికల్ అధికారి డాక్టర్ రాఘవేందర్ లు మాట్లాడుతూ పాలపురుగు, సున్నం కట్టు రోగం, నాన్ స్పిన్నింగ్ తదితర రోగాలు రాకుండా ఎలాంటి మందులు వాడాలో వివరించారు. మల్బరీ తోటకు ఎరువులు ఏవేవి ఏ మోతాదులో వాడాలో తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ అధికారి శర్మ, మల్లేశం, జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షులు పెద్ద ఐలయ్య, గౌరవ అధ్యక్షులు పెద్దోళ్ల నరసింహులు, రంగదాసు, బి. నర్సింలు, పిల్లి శీను, బి. మహేష్, రామచంద్రం, యాదగిరి, జిల్లాలోని వివిధ ప్రాంతాల పట్టు రైతులు పాల్గొన్నారు

## షాక్ సర్క్యూట్ తో ద్విచక్ర వాహనాలు దగ్ధం,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక) ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు దారు గాడే రాజు సుధాకర్ 28 సంవత్సరాలు ప్రైవేట్ ఉద్యోగం ఫిర్యాదు కేసుకు సంబంధించిన వాస్తవాలు ఏమిటంటే, తాను గత ఐదేళ్లుగా హెచ్.నెం. 3-4-36/18/15/ఎ/1, వివేక్ నగర్, స్ట్రీట్ నెం. 08, రామాంతపూర్లో నివసిస్తున్నట్లు ఫిర్యాదుదారు పేర్కొన్నాడు. అతను నివసించే భవనం మూడు అంతస్తులు కలిగి ఉంది మరియు అతను పెంట్ హౌస్లో నివసిస్తున్నాడు. వారు తమ ద్విచక్ర వాహనాలను గ్రౌండ్ ఫ్లోర్లో పార్క్ చేస్తారు. 26-11-2024న, ఎప్పటిలాగే, వారు తమ ద్విచక్ర వాహనాలను గ్రౌండ్ ఫ్లోర్లో పార్క్ చేశారు. అనంతరం అర్ధరాత్రి 1:30 గంటల ప్రాంతంలో ఇంటి బయట పెద్ద శబ్ధం వినిపించింది. లేచి బయటకు చూసే సరికి గ్రౌండ్ ఫ్లోర్ నుంచి పెద్ద ఎత్తున మంటలు, పొగలు వస్తున్నాయి. హడావుడిగా కిందికి దిగి విచారించగా గ్రౌండ్ ఫ్లోర్లో పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలు,



మొత్తం తొమ్మిది వాహనాలు దగ్ధమైనట్లు గుర్తించారు. ఈ వాహనాల్లో రెండు ఎలక్ట్రిక్ బైక్లు ఛార్జింగ్లో ఉన్నాయి. ఓవర్లోడ్తో కూడిన విద్యుత్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇతర బైక్లకు వ్యాపించడంతో అవన్నీ దగ్ధమయ్యాయి. బైక్ ల వివరాలు ఒక సుజుకి జిక్సర్, ఒక యాక్టివా 6జి, ఒక పల్సర్ 150, ఒక టీవీఎస్ రైడర్ డిస్క్, ఒక హెూండా యూనికాన్, రెండు తెలియని బైకులు, పోలీసులు తెలిపారు

## రూ.2లక్షల నగదు-అమలు చేయాలి.. గొల్లకురుమలు ఉపతహసిల్దార్ కు వినతి..



( తెలంగాణ పత్రిక)) ఇనుగుర్తి నవంబర్ 27:గొర్లకు బదులు గొల్ల కురుమలకు రూ.2లక్షల నగదు బదిలీ వెంటనే అమలు చేయాలని జి.ఎం.పి.ఎస్ మండల అధ్యక్షులు చిన్న ముప్పారం కు చెందిన చిన్నాల కట్టమల్లు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ మండల కేంద్రం ఇనుగుర్తి ప్రహసిల్దార్ కార్యాలయంలో డిటి ఆకుల రవికి బుధవారం గొల్ల కురుమలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కట్టమల్లు మాట్లాడుతూ.. పశువుల ఆసుపత్రులకు ప్రభుత్వం మందులు సరఫరా చేయకపోవడంతో ప్రైవేటు వైద్యం చేసుకోవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేయించాలన్నారు.50 సం.లు నిండిన గొల్ల కురుమలకురూ5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు చిన్నాల కట్టయ్య,బొబ్బల ముత్తయ్య, చిరబోయిన సతీష్, ఉమేష్, సుధాకర్, వర్దోలు అశోక్,కట్ల అనిల్ ,మహేష్,రాజు,పరశురాములు,శ్రీను, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో కేజీబీవీ ఎదుట ధర్నా



కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 27( తెలంగాణ పత్రిక): కేసముద్రం మండల కేజీబీవీ పాఠశాల ఎదుట ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అరుణ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని కేజీబీవీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు.రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దశల వారీగా జరిగే పోరాటంలో బాగంగా నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమదోపిడికి గురి చేస్తున్నారన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,హెల్త్ కార్డ్ మంజూరు చేయాలని,కేర్ టేకర్ ను నియమించాలని,ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## టిటిడి నూతన చైర్మన్ ను కలిసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి,నవంబర్27(తెలంగాణ పత్రిక):తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మన్ గా నియమించబడిన బొల్లినేని రాజగోపాల్ నాయుడుని బుదవారం హైదరాబాద్ కార్యాలయంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు విజయ్ రెడ్డి (అమర్), సోలిపేట ప్రసాద్ రెడ్డి, పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మంద పాండు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మంద పాండును నియమిస్తూ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంద పాండు మాట్లాడుతూ కష్టపడే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి సరైన సమయంలో అవకాశం కల్పిస్తుందని అన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జీ పూజల హరికృష్ణ, దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, తమ వెన్నంటే ఉండి ముందుకు నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బోయినిపల్లి లో స్వచ్ఛభారత్






బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 27) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈరోజు హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో బోయినిపల్లి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ,పిలుపు మేరకు స్వచ్ఛభారత్ నిర్వహించడం జరిగింది.యూత్ అధ్యక్షుడు గంగిపల్లి రాజశేఖర్, మాట్లాడుతూ మహాత్మా గాంధీ, కలలు కన్నా పరిశుభ్ర భారతాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరు కూడా తన ఇంటిని బాధ్యతగా శుభ్రం చేసుకుంటారో పరిసర ప్రాంతాలను తమ గ్రామాన్ని కూడా బాధ్యతగా తీసుకొని కొంత సమయాన్ని (స్వచ్ఛభారత్) పరిశుభ్రతకు కేటాయించాలని యువత కూడా ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని మన గ్రామాలను మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచినట్లయితే మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతదేశాన్ని నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగిపల్లి స్వామి కుమార్, తెలంగాణ పత్రిక జిల్లా స్టాపర్ గూడ రమేష్ రెడ్డి, మైలారం మహేష్, సుమన్ ,నజీర్,మోహన్ పాల్గొన్నారు.

# ఎస్పీ మేడం జిందాబాద్..!!

## ప్రభుత్వ నిర్ణయంతో హర్షించిన రైతులు-గ్రామాల ప్రజలు-సమస్య పరిష్కారానికి చేసిన కృషి అమోఘం..

నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్ 27-తెలంగాణ పత్రిక:- నాయకులు రాజకీయ ప్రముఖులు కనిపించడం లేదు అని నిన్న.. నేడు ప్రభుత్వ అధికారికి జిందాబాద్ అని నినదించిన రైతులు.... ఇదంతా ఎక్కడో కాదు నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం లో ఏర్పాటుకు సన్నద్ధమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీ ని వద్దు అంటూ గత యడాదిన్నర నుండి రైతులు ఆందోళన చేతున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మల్-భైంసా రహదారిపై ధర్నా చేసిన వారిని అరెస్టు చేయడం పొల్యూషన్ బోర్డ్ ద్వారా ఎలాంటి ముప్పు ఉండదని చెప్పించి యధావిధిగా ఫ్యాక్టరీ పనులు సాగించారు. అప్పట్లో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తరపున మంత్రిగా అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఇథనాల్ ప్రాజెక్ట్ పనులకి శంకుస్థాపన జరిపిన నేపథ్యంలో బీజేపీ తరపున నేతృత్వం వహించిన ఇప్పటి బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆ ఫ్యాక్టరీ పనులను నిలిపివేయాలని కోరుతూ పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడమే కాకుండా ఫ్యాక్టరీ చేపడితే ఎలాంటి నష్టాలు కలుగుతాయో స్వయంగా తనే ప్రజల్లోకి వచ్చి ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన సందర్భాలు ఉన్నాయి. గత సంవత్సరం డిసెంబర్లో ఎన్నికలు రావడంతో ఈ విషయంపై నాయకులు అటువైపుగా ఆలోచించకపోగా అధికారంలోకి వచ్చిన నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, అధికార పార్టీలో కొనసాగుతున్న మాజీ మంత్రి ఐకే రెడ్డి లతోపాటు నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావు లు ఈ విషయంపై ఎలాంటి హామీని ఇవ్వకపోగా, స్పష్టమైన వైఖరిని తెలుపలేదనే కోపంతో కనిపించడం లేదు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ఫ్యాక్టరీ పనులు పూర్తయితే కలిగే నష్టానికి బాధ్యులు ఎవరనే అంశంపై దాదాపు నెలల తరబడి చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు చుట్టుపక్క గ్రామాల ప్రజలు ప్రతిరోజు అధికారులకు నాయకులకు చాలాసార్లు ఫిర్యాదులు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ న్యాయం జరగకపోవడంతో ప్రభుత్వాలు మారి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో ఈ విషయంపై ఏ నాయకులు సరిగా స్పందించలేదని దిలావర్పూర్ మండలకేంద్రానికి సంబంధించిన రైతులతో పాటు చుట్టుపక్క గ్రామాల రైతులు సైతం పెద్ద ఎత్తున దిలావర్పూర్ మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. విను తరితిలో ప్రతిరోజు ఏదో ఒక రకంగా తమ నిరసనను తెలిపినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో అటు నాయకులు సైతం కనిపించడం లేదంటూ నవంబర్ 26వ తేదీన నిర్మల్-భైంసా రహదారిని దాదాపు 6 గ్రామాల ప్రజలు అష్టదిగ్బంధనం చేసినట్లు చేయడంతో ఒక్కసారిగా రాకపోకలకు అంతరాయం కలిగింది దీంతో అధికార యంత్రాంగం వారి దగ్గరికి వెళ్లి నచ్చ చెప్పడానికి ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ క్రమంలోనే నిర్మల్ జిల్లా అధికారులు ఒకవైపు కలెక్టర్ ఇదే అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక సమర్పించడం మరోవైపు ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు నెలకొల్ప వద్దు అంటూ ప్రజలకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల. అయినప్పటికీ ఆర్డిఓ రత్న కళ్యాణి వాహనాన్ని గ్రామస్తులు నిర్వహించడంతో దాదాపు 5 గంటల పాటు ఆర్డీవో అదే వాహనంలో ఉండాల్సి వచ్చింది. బుధవారం తాజాగా మళ్లీ రహదారిపై వంటవార్పులతో మళ్లీ రాస్తారోకో చేయడంతో పరిస్థితి కాస్త ఉద్రిక్తంగా మారినప్పటికీ 700 మంది పోలీసులతో గట్టి బందోబస్తు మధ్య పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు శతవిధాల ప్రయత్నం చేయడంలో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల సఫలమయ్యారు. కారణం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా సీతక్క ఉన్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి నష్టం కలగదని చెబుతూనే మంత్రితో మాట్లాడించే ప్రయత్నం చేశారు. ఒకవైపు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి నివేదిక పంపడం మరోవైపు పోలీస్ ఉన్నతాధికారి జానకి షర్మిల ఒకానొక సందర్భంలో ఆందోళనకారులు రాళ్లు విసిరినప్పటికీ ఎలాంటి లాఠీచార్జి చేయకుండానే ఆందోళనకారుల అంశాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులతో అటు నాయకులతో మాట్లాడి ప్రజలను శాంతింప చేసే అంశంలో సఫలీకృతమయ్యారని చెప్పవచ్చు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి నివేదిక సమర్పించడం మరోవైపు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆందోళన కార్యక్రమం ఉధృతమవుతున్నప్పటికీ ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని వారి తరపున నిలబడి వారి సమస్యకి పరిష్కారం చూపేలా కృషి చేశారని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. నెలల తరబడి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఫ్యాక్టరీ పనులు కొనసాగుతున్నాయని అలాంటి నేపథ్యంలోనే తాము రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు అక్కడి ప్రజలు. కానీ జిల్లా ఎస్పీ జానకి షర్మిల మంత్రి సీతక్కకు సమాచారం అందించడం మరోవైపు ముఖ్యమంత్రి








రేవంత్ రెడ్డి సైతం ప్రాజెక్టు పనులను నిలిపివేయాలని సూచించడంతో రైతులు ఇంతకాలంగా ఎదురుచూస్తున్న మాట రాష్ట్ర ముఖ్యమంత్రి నోట రావడంతో ఒకసారి గా తమ కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసిందని చెబుతూ.. ఎస్పీ మేడం జిందాబాద్.. ఎస్పీ మేడం జిందాబాద్ అంటూ ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ఉన్నతాధికారికి ప్రజలే ఒక రక్షణ కవచం లాగా ఏర్పడి తమ గ్రామంలోకి సాదరంగా ఆహ్వానించడం మరియు ప్రభుత్వ ఉద్యోగిగా తమ అభివృద్ధి ధర్మానికి న్యాయం చేస్తున్నారన్న ఉద్దేశంతో అక్కడి రైతులు సైతం ఎస్పీ మేడం జిందాబాద్ అనడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఒకవైపు జిల్లా కలెక్టర్ మరోవైపు జిల్లా ఎస్పీ ఇద్దరి చొరవ వల్ల తమ ప్రయత్నం ఫలించిందని ఆయా గ్రామాల ప్రజలు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. నాయకులు కనిపించడం లేదంటూ మంగళవారం ప్ల కార్డులు ప్రదర్శించిన ప్రజలు ప్రభుత్వ అధికారులకు మాత్రం జిందాబాద్ అని నినదించడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేయడమే కాకుండా అధికారుల పనితీరుకి అద్దం పట్టేలా ఉందని తెలుపుతోంది.

# నిందితునికి జీవిత ఖైదు శిక్ష విధించిన జిల్లా కోర్టు

## నిందితునికి ఖైదు శిక్షతోపాటు రూ.20,000/- జరిమానా

### జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 తెలంగాణ పత్రిక: బుధవారం జిల్లా ఎస్పీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టేక్మాల్ పోలిస్ స్టేషన్ పరిధిలో పాల్వంచ గ్రామానికి చెందిన సావిత్రి తన భర్తతో విబెదాలతో తన భర్తను వదిలేసి మా గ్రామానికే చెందిన బర్ల రమణయ్య అనే వ్యక్తిని రెండవ వివాహం చేసుకున్నానని నాకు మొదటి భర్తతో ఉండాగా ఒక పాప వర్షిని (03) ఉన్నదని ప్రస్తుతము తాను గర్భవతినని మా పాప ఆరోగ్యం బాగాలేక తేది:30.11.2021 నాడు టేక్మాల్ హాస్పటల్ కీ 10.30 గంటలకు చెకప్ కీ వేల్లినామని చెకప్ అయిన తర్వాత నా భర్త నన్ను వేరే బైక్ పై ఇంటికి పంపించినాడని అందాద 03.00 గంటలకు నా భర్త మా పాపను తన భుజాలపై ఎత్తుకుని వచ్చి చాపపై పడుకోబెట్టినాడని నేను పాపకు ఏమైందని అడగగా వర్షిని వాంతులు చేసుకుని చనిపోయిందని చెప్పినాడు. నేను వర్షిని కడుపు చూడగా కడుపు పై, మెడ చుట్టూ, వీపు పై కమిలిన గాయాలు ఉన్నాయి. పొంతనని సమాధానం చెప్పాడని అంతేకాకుండా గతంలో నా భర్త రమణయ్య వర్షిని తీవ్రంగా కొట్టేవాడు. రమణయ్యను చూడగానే మా కూతురు బయపడేదని తనకు ఈ బిడ్డ పుట్టలేదని ఈర్ష్యతో నా బిడ్డ వర్షిని కొట్టి చంపినాడని కావున నా భర్తపై చట్టరిత్యా చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించిన టేక్మాల్ పోలీసులు విచారణ జరిపి అతనిపై కేసు నమోదు చేసి సాక్షాదారాలను కోర్ట్ కి నివేదించడమైనదని అన్నారు. పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి పి లక్ష్మీ శారద బుధవారం ఇట్టి కేసులో నిందితుడైన



నేరస్థుడు బర్ల రమణయ్యకు జీవిత ఖైదు శిక్ష విధించి అతనికి రూ.20,000/- జరిమానా విదించినారని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. నిందితుని పూర్తి వివరాలు బర్ల రమణయ్య నారాయణ, వయస్సు 27 సంవత్సరాలు, కులం:మాల మెదక్ జిల్లా టేక్మాల్ మండలం పాల్వంచ గ్రామం చెందిన వ్యక్తికి శిక్షపడేలా జిల్లా మెదక్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షేక్ ఫజల్ అహ్మద్ కేసు విచారణ అధికారులు.ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎం జార్జ్ సి.ఐ. అల్లాదుర్గ్ ప్రస్తుత అధికారి అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి, కోర్ట్ లైజనింగ్ కానిస్టేబుళ్లు. 1).బి.విట్టల్ ఎస్.ఐ కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ , 2) జి. మధు కోర్ట్ కానిస్టేబుల్. 3). పి.రవీందర్ గౌడ్ కానిస్టేబుల్. కేసు యొక్క పూర్తి సాక్షాదారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు.

# ఆఫీసర్స్ బీ అలర్ట్...!

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు- కొత్తగూడెం జిల్లా అధికారులకు మంత్రి పొంగులేటి స్వీట్ వార్నింగ్
- పలు శాఖల అధికారుల పనితీరు పై ఫిర్యాదులొస్తున్నాయ్
- పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరిక
- సీఎస్ఆర్ నిధులు నిర్వీర్యం కాకుండా సీపీవో బాధ్యతయుతంగా వ్యవహరించాలి
- పంచాయతీ సెక్రటరీలపై డీపీవో, ఎమ్మార్వోలపై ఆర్డీవో పర్యవేక్షణ తప్పనిసరి
- అన్ని శాఖల అధికారులను అడిషనల్ కలెక్టర్ సమన్వయం చేసుకోవాలి
- కొత్తగూడెం జిల్లా అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 27(తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం జిల్లా అధికారులపై ఫైర్ అయ్యారు. కొత్తగూడెం జిల్లా పర్యటనకు బుధవారం వచ్చిన ఆయన అప్పటికప్పుడు పలు శాఖల అధికారులతో చుంచుపల్లిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై వేటు తప్పదని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడంలో, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలుంటాయన్నారు. పలు శాఖల అధికారులపై ఫిర్యాదులొస్తున్నాయని, అవి పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... సీఎస్ఆర్ ద్వారా వచ్చే నిధులు నిర్వీర్యం అవుతున్నట్లు తన దృష్టికి వచ్చింద వాటిని మంచి పనులకు వినియోగించాలని లేకపోతే శాఖపరమైన చర్యలుంటాయని సీపీవోను హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో జరిగే రోడ్డు అభివృద్ధి పనులకు అటవీ శాఖ నుంచి అవసరమైన అనుమతులను అలస్యం లేకుండా పొంది పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈఈలకు సూచించారు. గ్రామాల్లో పనిచేసే వంచాయతీ సెక్రటరీలు నివాసం ఓ చోట విధులు మరో చోట నిర్వహిస్తుండటంతో ఆయా గ్రామాల్లో వారికి పట్టు ఉండటం లేదని వెంటనే ఆయా గ్రామాల సెక్రటరీలు వారు పనిచేస్తున్న గ్రామాలకు నివాసం మారాలని సూచించారు. వారిపై డీపీవో పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో వీధిలైట్లు, మంచినీరు ఇతరత్రా సమస్యలేవీ లేకుండా



చూడాలన్నారు. అలాగే జిల్లాలోని పలు మండలాల్లో ఎమ్మార్వోలపై వరుస ఫిర్యాదులందుతున్నాయని తెలిపారు. ఎమ్మార్వోలను పర్యవేక్షించే బాధ్యత ఆర్ డీ వో లదేనని సూచించారు. వారి పనితీరు ఎప్పటికప్పుడు తనకు అప్ డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. వాటి ఆధారంగా వారిపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్లో మెరుగైన పనితీరు కోసం ఒక్కరికే రూ.50లక్షల ఆ పై టెండర్లు ఇవ్వాలన్నారు. తద్వారా అతని పై ఒత్తిడి పెంచి పనిని త్వరగా పూర్తి చేయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆర్ డ బ్ల్యూఎస్ అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఆకస్మిక తనిఖీ చేస్తానని నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గమనిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వరిపాలన సజావుగా సాగేందుకు లోకల్ బాడీస్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకోని విధులు నిర్వర్తించాలన్నారు.

# బాల్య వివాహాల ముక్తి భారత అవగాహన సమావేశం

## ఆశ్రిత ఎన్జిఓ ఆధ్వర్యంలో శంషాబాద్ జూనియర్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం




రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక) : దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "బాల్య వివాహాల ముక్తి భారత" కార్యక్రమం, బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి ఉంది. ఈ కార్యక్రమం భాగంగా, రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్షిత ఎన్జీవో ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించబడింది.పోలీసు అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాలు నేరమని, ఈ దారుణాలు జరగడంపై సమగ్ర అవగాహన కల్పించారు. ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుంటే, షీ టీమ్, ఎన్జీవోలు లేదా కాల్స్ సెంటర్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. బాల్య వివాహాలను జరిపే వారికి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉత్సాహపరిచారు, వారు మంచి ఉద్యోగాలు సాధించి, సాఫల్యవంతమైన జీవితాన్ని జీవించాలని కోరారు. చెడు అలవాట్లను బేరీజు పెట్టి, మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలని సూచించారు.ఎన్జీవో ప్రతినిధి రాధిక మాట్లాడుతూ: రాధిక విద్యార్థులను తల్లిదండ్రులతో తమ జీవిత సమస్యలు పంచుకోవాలని, మంచి బంధాన్ని స్థాపించుకోవాలని కోరారు. ఆమె బాల్య వివాహాలు ఆరోగ్య సంబంధి సమస్యలు, చదువుకు అడ్డంకులు, ఆర్థిక ఇబ్బందులు కలిగిస్తాయని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి విద్య అందించి, భవిష్యత్తు కోసం ప్రోత్సాహాన్ని కల్పించాలని తెలిపారు.కార్యక్రమ ఉద్దేశ్యం:ఈ అవగాహన కార్యక్రమం బాల్య వివాహాల ప్రతికూల ప్రభావాలను వివరించడమే కాకుండా, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను చైతన్యవంతులను చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రభుత్వం ఆదేశాలు: బాల్య వివాహాల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేస్తామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. విద్యార్థులకు పిలుపు:బాల్య వివాహాలను గుర్తించినప్పుడు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, దీని ద్వారా సమాజం, ఆరోగ్య, ఆర్థిక నష్టాలను అంగీకరించి, బాల్య వివాహాల నిర్మూలన కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు స్థానిక సంస్థల ప్రతినిధుల మధ్య అవగాహన పెంచి, సమాజాన్ని బాల్య వివాహాల నిర్మూలన కోసం ఒక నిర్దిష్ట దిశగా నడిపించే లక్ష్యాన్ని సాధించింది.



# పాఠశాల వంటగది పరిశుభ్రత పాటించాలి

## -అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల తనిఖీ:కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 27: రెసిడెన్షియల్ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు ,పాఠశాలల్లో వంటగదులను శుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తనిఖీ చేశారు. ముందుగా మండలంలోని జమస్తాపల్లి గ్రామంలో నర్సరీని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ నర్సరీలో పండ్ల మొక్కలతోపాటు, ఔషధ మొక్కలు, అన్ని రకాల మొక్కలను పెంచాలని ఆదేశించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కేంద్రానికి వచ్చిన దాన్యం తేమశాతాన్ని పరిశీలించారు.సరైన తేమశాతంతో వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు.రైతులు నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు తీసుకువచ్చేలా వ్యవసాయ అధికారుల అవగాహన కల్పించాలని చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి వంట గదిని డైనింగ్ హాల్ ,స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు.వంటగదిలోనే పాత్రలను శుభ్రం చేయకుండా ఇతరచోట పాత్రలను శుభ్రం చేయాలని, ఎప్పటికప్పుడు వంటగది శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని,ఎట్టి పరిస్థితులలో ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ ను వంటవారిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ కేంద్రాన్ని తనిఖీ చేసి డేటా ఎంట్రీ ని పరిశీలించారు. కాగా ఇప్పటివరకు 55% డేటా ఎంట్రీ పూర్తికాగా ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, తహసిల్దారు నరేందర్, ఎంపీడీవో విజయభాస్కర్ ,వ్యవసాయ అధికారిని పద్మ ,మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.



# సామ్రాజ్యవాద,కార్పొరేట్ శక్తులకు వ్యతిరేక పోరాటమే భగత్ సింగ్ కు నివాళి

## భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 27, (తెలంగాణ పత్రిక) ప్రపంచ దేశాలపైన ఆధిపత్యం కొనసాగిస్తున్న సామ్రాజ్యవాదం పై, దేశంలో ప్రజల సొమ్ముతో ఆర్థిక ఆధిపత్యం కొనసాగిస్తున్న కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా కొనసాగించే పోరాటమే షాహిద్ భగత్ సింగ్ కు అర్పించే నిజమైన నివాళి అని భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ అన్నారు. హైదరాబాదులో వివిధ ప్రాంతాలలో రెండు రోజుల కార్యక్రమాలలో భాగంగా కుత్బుల్లాపూర్ మండలం గాంధీనగర్ పారిశ్రామిక వాడలలో గల ఏఐసిటియు, ఏ ఐ ఎఫ్ డి వై ల నేతృతంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ విగ్రహాన్ని ఆయన సందర్శించి పూలమాల వేసినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచ దేశాలను చూస్తే వివిధ దేశాల మధ్య విభిన్న అంశాలతో జరుగుతున్న యుద్ధాలు రెండవ ప్రపంచ యుద్ధాన్ని తలంపించే విధంగా ఉన్నాయని దీనివలన మా నవాళి నివారణ కావడమే కాకుండా అభివృద్ధి అవుతున్న దేశాలపైన ఆర్థిక రాజకీయ ప్రభావం ఉంటదని అన్నారు. అలాంటి యుద్ధాలను ప్రేరేపిస్తున్న సామ్రాజ్యవాదులకు మన దేశ పాలకవర్గాలు యుద్ధ సామాగ్రిని పంపించడం, వారికి మద్దతు ఇవ్వడం క్షమించరానిదని అన్నారు. వివిధ దేశాల పైన ఏ అంశమైనా యుద్ధాలు చేసే సామ్రాజ్యవాదులు వారి ఆధిపత్యాన్ని కొనసాగించుకొని వివిధ దేశాలపైన సంపదను దోచుకోవడమే ప్రధాన కర్తవ్యం అని ఆరోపించారు.వీటిని ప్రజలు వ్యతిరేకించాలని శాంతిని కాంక్షించాలని కోరినారు. మన దేశంలో ఏ పాలకవర్గాలు పరిపాల చేసిన మత విధానం బలపడుతుందని సెక్యులరిజం ప్రకటనలకే పరిమితమై ఉన్మాదాలు మరింత పెరుగుతుందని ఆరోపించారు. ప్రజలను మత విశ్వాసాల వైపు నడిపించి ఉన్మాద చర్యలకు ఉసిగొలిపేటట్టు మత రాజకీయాలు పెరుగుతున్నాయని వీటిని అరికట్టే బాధ్యత నేటి యువతరపై ఉన్నదని తెలియజేశారు. కార్పొరేట్ శక్తులకు దేశ ఆర్థిక సంపదను ధారధత్వం చేసే పాలకవర్గాలకు వ్యతిరేక పోరాట శక్తిని పెంపొందించాలని దేశాన్ని కాపాడుకునే దిశగా ప్రజలు ముందుకు రావాలని కోరినారు. దేశంలో జరుగుతున్న దోపిడీ అవినీతి అరాచకత్వాలు మరింత పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో షాహిద్ భగత్ సింగ్ ఆశ స్ఫూర్తితో యువత మరో స్వాతంత్ర పోరాటానికి సంసిద్ధం కావలసిన ప్రస్తుత పరిస్థితులు నెలకొని ఉన్నాయని ఆయన యువతకు పిలుపునిచ్చారు. తమ తమ ఆధిపత్యాలు వేరువేరు అయిన వాటి పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలు ఒకటే కాబట్టి సామ్రాజవాదానికి కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా వారి విధానాలను వ్యతిరేకిస్తూ బలమైన పోరాటాల నిర్మాణం చేయడమే షాహిద్ భగత్ సింగ్ అర్పించే ఘనమైన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు డి మధుసూదన్, ఇ.దశరథ్ నాయక్, ఎం.డి.సుల్తానా బేగం, డి.శ్రీనివాసులు, డి నరసింహ, ఏఐసీటియు రాష్ట్ర అధ్యక్షులు టి.అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు ఎం.ఆర్ స్వామి, బిర్జు సింగ్, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు సత్యనారాయణ, రాజు,రవీందర్ గౌడ్, జన విజ్ఞాన వేదిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె బురాన్, ఠాగూర్ హై స్కూల్ స్కూల్ కరెస్పాండెంట్ బి.సాయికుమార్,మరియు దశరథ్ సింగ్, ఐలయ్య,శంకర్, డి రేణుక, కేతావత్ రవి తదితరులు పాల్గొన్నారు..

# సమాచార హక్కు చట్టంపై ప్రభుత్వం భరోసా కల్పించాలి



హైదరాబాద్ నవంబర్ 27 తెలంగాణ పత్రిక :సమాచార హక్కుచట్టంపై ప్రభుత్వం సామాన్య ప్రజలకు భరోసా కల్పించాలని బత్తుల మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాల క్రమేణ ఆర్టీఐ యాక్ట్ చట్టం అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సమాచారాన్ని వెల్లడించరు కారణం సక్రమంగా జరగాల్సిన పనులు అడ్డదారిలో జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవాబుదారి తనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల కాలంలో సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయా శాఖల పౌరసమాచార అధికారులతో జిల్లా కేంద్రంగా కమిషన్ కోర్టును ఏర్పాటుచేసి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కేసుల విచారణ ప్రక్రియ నిర్వహించి దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా ప్రియ రెడ్డి,లక్ష్మి ప్రియ యాదగిరి గౌడ్,వి.దయాకర్ రెడ్డి,జి.కుమార్ యాదవ్, లగ్గొని శ్రీనివాస్ గౌడ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధిత కుటుంబానికి ఎక్స్ గ్రేషియా అందజేసిన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం



గంగాధర టౌన్, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన పేద దళిత వర్గానికి చెందిన సందరగిరి రమేష్ బతుకు దెరువు కోసం గల్ఫ్ దేశానికి వెళ్లి ఇటీవలే గుండెపోటుతో మరణించారు. భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు వారిది చాలా నిరుపేద కుటుంబం స్థానిక నాయకులు వారి కుటుంబ పరిస్థితిని ఎంఎల్ఏ దృష్టికి తీసుకు వెళ్ళగా స్పందించిన ఎంఎల్ఏ మృతుని కుటుంబానికి కరీంనగర్ క్యాంప్ కార్యాలయంలో ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియ ప్రొసిడింగ్ అందేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి, అనివార్య కారణాలతో అక్కడే మృతి చెందిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎన్నారై పాలసీని అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ఆపదలో ఉన్న తమ కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు బాదిత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుమల్ల మనోహర్, దొమకొండ మహేష్,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మ్యాక వినోద్, సురేష్, కార్తిక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ లో ప్రియాంక గాంధీ గెలుపు సంబరాలు



వేములవాడ, తెలంగాణ పత్రిక,27.. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ వయనాడ్ ఉప ఎన్నికలలో భారీ మెజారిటీతో ప్రియాంక గాంధీ, గెలువడంతో సంబరాలు జరిపిన ప్రచార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్ . వయనాడ్ ఉప ఎన్నికలో ప్రియాంక గాంధీ ఘన విజయం సాధించాలని గతంలోనే రాజన్నను వేడుకున్నాం... కోరిన కోర్కెలు తీర్చే దేవుడు వేములవాడ రాజన్న ఆశీస్సులతో ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో విజయం సాధించింది . ఈ నమ్మకంతో ఈ రోజు స్వామివారికి మొక్కులు తీర్చుకున్నాం...త్వరలోనే దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు ప్రియాంక గాంధీ వస్తారనే ఆశాభావంతో ఉన్నాం...గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ%శీ% పదేళ్ల పాలనలో రాజన్న ఆలయం నిర్లక్ష్యానికి గురైంది, అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచింది.... కానీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన పది నెలల కాలంలోనే రికార్డు స్థాయిలో 127కోట్ల రూపాయలు రాజన్న ఆలయానికి కేటాయించి, ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తుంది, ఇది కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం...ఇక గత పాలకుడు రమేష్ బాబు నిర్లక్ష్యంతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో వెనకబడిందని జగమెరిగిన సత్యం. ఈ క్రమంలోనే ఆయన వైఖరికి వ్యతిరేకంగా తాము అనేక పోరాటాలు చేసిన విషయం అందరికి తెలుసు..ముఖ్యంగా ఇక్కడే రాజన్న సాక్షిగా ఇదే వేదికగా భిక్షాటన కార్యక్రమం చేపట్టి రమేష్ బాబుపై ఒత్తిడి తీసుకువచ్చిన విషయం నాకు ఇప్పటికీ గుర్తుంది... బహుశా ఆనాటి పోరాటాల ఫలితమే అనుకుంటా ఈ రోజు వేములవాడ ప్రజలు దొరల పాలనకు చరమగీతం పాడి ప్రజా పాలనకు స్వాగతం పలికారు.... ఇదే క్రమంలో నియోజకవర్గ ప్రజలు విదేశీ పాలనకు ముగింపు పలికి, నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల కష్టాల్లో పాలుపంచుకునే, జన హృదయ నేత ఆది శ్రీనివాస్,కి పట్టాం కట్టారు....ఈ రోజు ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన ఆది శ్రీనివాస్ కి ప్రభుత్వం విప్ గా అవకాశం కల్పించి గౌరవించింది....సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు , ఇతర మంత్రుల సహకారంతో విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ రాజన్న ఆలయం, పట్టణం, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందనే సంపూర్ణ నమ్మకం కలుగుతుంది...అధికారం చేపట్టిన అతి తక్కువ సమయంలోనే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గంతో పాటు యావత్ రాష్ట్రమంతటా కాంగ్రెస్ పార్టీ ఘన విజయానికి కృషి చేస్తాయి....ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ వివేక్, ఇమ్మడిశెట్టి విశాల్, నాగరాజు, రాజు, కిరణ్ ,టీపీసీసీ మెంబర్ సంగీతం శ్రీనివాస్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర దేవరాజు .జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత. మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప. వెంగళ అశోక్. ఎండి హైమద్ ఖాన్. చిందం శ్రీనివాస్. ఆకెని సతీష్. షేక్ రియాజ్ .నడిమెట్ల శంకర్. అన్నల్దాస్ భాను .తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ ల ప్రత్యేక దృష్టి..

## వీడియో కాన్ఫరెన్స్లో భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష



సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ -27: ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టు చేసే విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించామని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని నీటి ప్రాజెక్టుల స్థితిగతులు, పెండింగ్ ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చెల్లింపులు తదితర అంశాలపై రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయా శాఖల ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీసీకి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టుల భూసేకరణ విషయమే ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తమను సంప్రదించాలని సూచించారు. దీనికోసం ప్రత్యేక అధికారులను నియమించామని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని చిన్న కాళేశ్వరం, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఇచ్చిన మాట ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్- 9,10,11, 12 మిగితా పని పూర్తి చేసేందుకు కావలిసిన నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని, డాటా ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల బ్యాంక్ ఖాతాలో రెండు రోజుల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర అవసరాల మేరకు సన్న రకంధాన్యం సేకరణ పకడ్బందీగా చేయాలని రైతుల ఖాతాల్లో రూపాయిల 500 బోనస్ పడేలా ఏర్పాటు చేయాలని సూచించారు.సంక్షేమ హాస్టల్ లకు, రెసిడెన్షియల్హా పాఠశాలలు, చౌక ధరల దుకాణాలకు సన్న రకం బియ్యం అందిస్తామని చెప్పడం జరిగిందని, అందుకు గాను 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం అవసరం ఉంటుందని, ధాన్యం సేకరణ తక్కువ కాకుండా చూడాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,జిల్లాలో ఇప్పటివరకు 248 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, జిల్లాలో 25,012 మంది రైతుల నుండి 1,57, 879 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. అలాగే ప్యాకేజీ 9,10, 11,12 పెండింగ్ పనులు, భూ సేకరణ తదితర పనులు వేగంగా పూర్తి చేస్తామని వివరించారు. ఇక్కడ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, డీటీఓ లక్ష్మణ్, డీసీఓ రామకృష్ణ, డీఏఓ అఫ్జల్ బేగం, డీసీఎస్ఓ వసంత లక్ష్మి, డీఎం రజిత, డీఆర్డీఓ శేషాద్రి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమలను విస్మరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే

## - జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్



కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 27( తెలంగాణ పత్రిక) గొల్ల కురుమలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు.బుధవారం రోజు జిఎంపిఎస్ కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ సౌజన్య కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది.అనం తరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న బొల్లం అశోక్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేస్తుందని,ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ లో గొల్ల,కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని వాటికి బదులుగా రెండు లక్షల రూపాయల తో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని అన్నారు.హామీ ఇచ్చి కూడా సంవత్సరం గడుస్తున్నప్పటికీ గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎలాంటి ముందుచూపుగా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గొర్రెలకు నట్టల మందులు,వెటర్నరీ హాస్పటల్లకు సరిగా మందులు సరఫరా చేయడం లేదని దానివల్ల ప్రైవేట్ వైద్యం మీద గొల్ల కురుమల ఆధార పడాల్సిన అవ సరం వచ్చిందని దానివల్ల వేలాది రూపాయలు నష్టపోతున్నారని వారు అన్నారు.50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని,రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు.గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని వాటిని ప్రభుత్వం నివారించాలని,కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె కాపరుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కన్నెబోయిన రామకృష్ణ,కార్యదర్శి తండా మహేష్,బట్టు నాగన్న,నూకల లింగస్వామి,వెంకన్న,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ..చలో హైదరాబాద్లిమాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ ..

## ..మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో ..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరందోసల చంద్రం మాట్లాడుతూ డిసెంబర్ 1 తేదీన హైదరాబాద్ ఫేర్రేడు గ్రౌండ్స్ లో జరిగే సభ విజయవంతం చేయాలని మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది కొనకాలను పిలుపును ఇస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఉంటే చూస్తూ ఊరుకోవద్దు మన హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించుదాం బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగ హక్కులు కాపాడుతూనే మాలల ఆత్మగౌరవాన్ని కాపాడుకునే ఉద్యమంలో భాగస్వామ్యం అవుదాం.1 ఆగస్టు 2024న సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చింది దక్షిణ భారతదేశంలో దళితుల ఓట్లను రెండు భాగాలుగా చీల్చి అధికారంలోకి రావడం కోసం బిజెపి కుట్ల చేసి వర్గీకరణ చేసింది అంతేకాదు నిత్యం బిజెపి ఆర్ఎస్ఎస్ చెప్తున్నట్లుగా బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తొలగించాలని కుట్రలో భాగంగానే సుప్రీంకోర్టు తీర్పులో క్రిమిలేయర్ కూడా చేర్చారు మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా ఆర్థిక అసమాన తల పేరిట తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను క్రిమిలేయరు పెట్టలేదు కానీ 3000 వేల సంవత్సరాల నుంచి కుల వివక్ష అంటరానితనం అనుభవిస్తున్న దళితులకు మాత్రం అమలు చేయాలని అంటున్నారు.ఉద్యోగులు విద్యార్థులు కర్షకులు కార్మికులు మహిళలు మేధావులు న్యాయవాదులు డాక్టర్లు ఇంజనీర్లు జర్నలిస్టులు వ్యాపారవేత్తలు రండి కదలిరండి మేల్కొండి కదం తొక్కండి దళితులు సామాజిక ఆర్థిక స్వేచ్ఛ సమానత్వంతో ప్రతి ఒక్కరు జీవించాలని అనుక్షణం తపించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందుకే భారతదేశంలో ఉన్న 1267 షెడ్యూల్ కులాలను ఒక జాబితాలో సమూహంగా చేర్చి ఇతరులతో సమానంగా జీవించే స్థాయిని కల్పించారు అందరితో సమానంగా జీవించాలంటే ముందుగా కుల వివక్ష అంటరానితనాన్ని అంతం చేయాలని అంబేద్కర్ భావించారు అందుకే విద్య ఉద్యోగ ఉపాధి సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో 15% రిజర్వేషన్ల హక్కును కల్పిస్తూ భారత రాజ్యాంగంలో పొందుపరిచారు ఈ నేపథ్యంలో వచ్చిన రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో 75 ఏళ్లుగా పాలకులు విఫలమవుతూనే ఉన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును జాతీయస్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి బి.ఎస్.పి (మాయావతి )లోక్ జనశక్తి ( కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్) ఏ ఎస్ పీ (చంద్రశేఖర్ ఆజాద్) ఆర్ పి ఐ (రాందాస్ అత్వాలే) సమాజ్ వాదీ పార్టీ (అఖిలేష్ యాదవ్) వంచిత్ బహుజన్ అగాడి (ప్రకాష్ అంబేద్కర్) వి సి కె పార్టీ (ఎంపీ తిరుమల వలన్) ఇలా దేశంలో అత్యధిక రాజకీయ పార్టీలు వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్ వంటి ఉద్యమాలను చేపట్టాయి రాజ్యాంగ వ్యతిరేకమైన సుప్రీంకోర్టు తీర్పును అత్యధిక రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రతిబింబించేలా దీక్షదివస్



గంగాధర టౌన్, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక) : కరీంనగర్ అల్లునూర్ లో ఈ నేల 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని,చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం బూరుగుపల్లి బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో దీక్షా దివస్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్ మాట్లాడుతూ 2009 నవంబరు 26న దీక్ష చేసేందుకు కేసీఆర్ కరీంనగర్కు వచ్చారన్నారు.ఆనాడు వలస పాలకుల వివక్షపై స్వరాష్ట్రం కోసం తెలంగాణ పోరాటం చేశామని, ఇప్పుడు మరో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అసమర్థ పాలన చేస్తుందని విమర్శించారు . కేసీఆర్ నామస్మరణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మీటింగ్ జరుగడం లేదని, రేవంత్‌రెడ్డి ప్రతి సభలో కేసీఆర్ స్మరణనే చేయడం తప్ప ఆయన ఏమి చేస్తాడో చెప్పడం లేదని విమర్శించారు.దీక్షా దివస్‌ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అక్రమ మట్టి దందా !

**100 కి సమాచారం ఇచ్చిన కట్టడి శూన్యం**
**మట్టి మాఫియా తో అధికారులు లాలూచీలు**
**అంటూ ప్రచారం**
**నాయకులు పేర్లు చెప్పి దందగిరిలు**
**కంచే చేను మేసిందన్నట్లు యంత్రాంగమా !**
**అర్ధరాత్రి రవాణా వల్ల నిద్రపోని గ్రామస్తులు**
**ప్రభుత్వాలు మారిన ప్రజలకు తప్పని తిప్పలు**



**అశ్వారావుపేట ఆర్‌సి నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని కొందరు అర్ధరాత్రి అక్రమ మట్టి దందా కొనసాగిస్తునా సందర్భంలో అధికారులకు సమాచారం ఇచ్చిన ఫలితం మాత్రం శూన్యమేనని తెలుస్తుంది. పట్టణంలో ఉన్న కొందరు నాయకులతో పరిచయాలు ఉన్నాయంటూ ప్రచారాలు సాగిస్తున్న సందర్భంలో కొందరు అధికారులు సైతం తప్పును ఖండించలేని పరిస్థితిలో ఉన్నట్లు తెలుస్తుంది. దీనివల్ల అర్ధరాత్రి మట్టి రవాణా వల్ల గ్రామాలలో ప్రజలు నిద్రపోయే పరిస్థితి లేదని వాదనలు వినిపిస్తున్నాయి. అశ్వరావుపేట పట్టణంలోని పేరాయి గూడెం పంచాయతీ పరిధిలోని 1228 సర్వే నెంబర్లు ప్రభుత్వం భూములు. ఇటువంటి వాటిలో మంగళవారం అర్ధరాత్రి 11 గంటల సమయం నుండి గ్రామానికి అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలను యదేచ్ఛగా జరిపించి దంధాలను కొనసాగిస్తున్నారు. ఇటువంటి సందర్భంలో నియోజకవర్గం ప్రధాన నాయకుల పేర్లు చెబుతూ మాకు పరిచయస్తులు ! మా మాట వినాల్సిందే ! మేము ఏది చెప్పినా అదే శాసనం ? మాకు ఎదురేలేదు. అంటూ ప్రచారాలు నిర్వహిస్తున్న సందర్భంలో సంబంధిత అధికారులు సైతం వారిని కట్టడి చేయలేని పరిస్థితి దీనివల్ల ఆ అధికారికి తమ ఉద్యోగ రీత్యా ఇబ్బందులు గురి అయ్యే అవకాశం ఉందని చర్యలు కూడా తీసుకోలేని పరిస్థితి బుధవారం నాడు కనిపించింది. ఇటువంటి వాటికోసం మట్టి మాఫియా లీడర్లు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ఫలానా కార్యకర్త అని గుర్తింపు పొందిన పిమ్మట ఇసుక దందాలు. మట్టి దందాలను ప్రారంభించి యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. మంగళవారం రాత్రి ఇటువంటి పట్టణానికి చెందిన కొందరు మట్టి మాఫియా అక్రమ తవ్వకాలు జరుపుతున్నారని ప్రభుత్వ చరవాణి 100. కీ సమాచారం ఇచ్చినప్పటికీ అధికారి యంత్రాంగం స్పందించడం జరిగింది కానీ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వారితో ఒప్పందాలను కుదుర్చుకొని రవాణా జరుపుతున్న ట్రాక్టర్లు గాని జెసిపిని గాని కస్టడీలోకి తీసుకోలేదన్నట్లు తెలుస్తుంది. ఇటువంటి సంఘటన జరిగిన మరికొన్ని గంటలలో అట్టి మట్టి మాఫియా లీడర్లు యదేచ్ఛగా బుధవారం రాత్రి మట్టి తవ్వకాలు జరిపిస్తున్న తీరును గ్రామంలో అందర్నీ ఆశ్చర్యాన్ని గురి చేసింది ప్రభుత్వ సమాచార 100. చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడం స్థానిక పోలీస్ స్టేషన్ లో అధికారుల స్పందించటం సంఘటనా స్థలానికి అధికారులు చేరుకోవడం ఓ అర్థగంట మట్టి రవాణాకు విరామం జరగటం తదుపరి మరలా కొనసాగించడం ఇటువంటి సన్నివేశాలను యావత్తు గ్రామంలో కుదిపేస్తుంది పోలీస్ స్టేషన్లో తప్పును తప్పుగా చెప్పటం గాని నేరానికి సాక్ష్యం కాబటం గాని రెండు నేరం కిందే ఉంటుందని మంగళవారం రాత్రి జరిగిన సంఘటన పేరాయి గూడెం గ్రామస్తుల్లో ఆలోచింపజేసింది ఏది ఏమైనా సామాన్యుడు చిన్న తప్పు చేస్తే పదేపదే పోలీస్ స్టేషన్ కి రావాలంటూ అధికారులు చరవాణి ద్వారా సమాచారం ఇస్తూ అనేక ఇబ్బందులను గురిచేస్తున్న యంత్రాంగం అర్ధరాత్రి అక్రమ మట్టి తవ్వకాలు జరిపే సమయంలో సమాచార ఇచ్చిన అధికారులు ఎందుకు వదిలేస్తున్నారు. వారు చేసేది తప్పు కాదా ! ఇటువంటి వారికి అధికారులు సహకరిస్తున్నారా ! ఇంత




తప్పుడు పనులు చేస్తుంటే సమాచారం కస్టడీలోకి తీసుకోలేదు తెలియని పరిస్థితి అంతేకాకుండా అధికారులు విధుల్లో భాగంగా సంఘటనా స్థలానికి చేరుకొని వారితో లాలూచీపడి వాహనాల లేని ప్రదేశాన్ని చిత్రికించి అటువంటి దృశ్యాన్ని ఫిర్యాదు చేసిన వారికి సమాచారం ఇవ్వటం సర్వసాధారణమైంది. పగలు మట్టి రవాణా జరిపితే ఆ నోట ఈ నోట తెలిసి మీడియా కథనాలు ప్రచురిస్తారని గ్రహించిన మట్టి మాఫియా లీడర్లు అర్ధరాత్రి సమయం నందు అక్రమ మట్టి దందా కొనసాగించుటకు ప్రయత్నిస్తున్నారని గ్రామంలో భారీ ప్రచారాలు కొనసాగుతున్నాయి ఇప్పటికైనా ఉన్నతస్థాయి అధికారులు స్పందించి రాత్రి సమయంలో అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్న వారిపై పిడి యాక్ట్ నమోదు చేసే విధంగా కార్యచరణ రూపకల్పన చేయాలని అలాగే మాఫియాకు సహకరిస్తున్న అధికారుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుకుంటున్నారు

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**హుజురాబాద్ నవంబర్ 27 (తెలంగాణ పత్రిక)**ఈనెల 29,30 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరుప తలపెట్టిన సిపిఎం పార్టీ జిల్లా 10వ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రోజున జమ్మికుంటలో ఆయన మాట్లాడుతూ కష్టజీవుల పక్షాన నికరంగా నిలబడుతూ, జిల్లాలో ప్రజా సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ జిల్లా పదవమాహాసభలు జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ లో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభల్లో మూడు సంవత్సరాల ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకుంటామన్నారు. మహాసభలో ప్రజా సమస్యలపై తీర్మానాలు చేస్తామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందన్నారు. నాటి నుండి నేటి వరకు పేద ప్రజల పక్షాన కష్టజీవుల పక్షాన దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్నది ఎర్రజెండానే అన్నారు. భారత జాతీయ ఉద్యమంలో, క్రియాశీలకంగా పాల్గొన్నది ఎర్రజెండా పార్టీ అని అన్నారు, భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించింది కమ్యూనిస్టు లేనన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశభక్తి పేరుతో దేశసంపదను కార్పొరేట్లకు పప్పు బెల్లాల్ల అమ్ముతూ ఆర్థిక అసమానతలను పెంచి పోషిస్తున్నారన్నారు. స్విస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని బయటకి తెచ్చి జనధన్ ఖాతాలలో 15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నల్లధనం రాకపోగా ప్రభుత్వ రంగ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేకమంది కార్పొరేట్ పారిపోయారని అన్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్న అరికట్టడంలో కేంద్రం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు రాకపోగా పది సంవత్సరాల కాలంలో కాలంలో సుమారు 18 లక్షల ఉద్యోగాలను తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యం చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు అవుతున్న పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం పేద ప్రజల పట్ల పాలకుల చిత్తశుద్ధి ఏమిటో స్పష్టమవుతుందని అన్నారు. ఉండడానికి ఇల్లు లేక, చేసుకోవడానికి చేతినిండా పనులు దొరక్క అద్దె ఇళ్ళలో ఉ ంటూ అనేక అవమానాలు భరిస్తున్నారని అన్నారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు కల్పించాలనే భారత రాజ్యాంగ స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి



రూ.15 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న పేదోడు సొంతింటి కల కలగానే మిగిలిపోయింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో అతి ముఖ్యమైన గ్యారంటీ సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్న హామీ నేటికీ అమలు కావడం లేదన్నారు. రేషన్ కార్డు లేక అనేక మంది కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయడానికి మార్గదర్శకాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి శీలం అశోక్, కమిటీ సభ్యులు జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి చేయూత

**- ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్**



దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక): దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో నిరుపేద యువతి వివాహానికి మానవత్వంతో చేయూత నివ్వడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరికంతో కొట్టు మిట్టాడుతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సూరంపల్లి గ్రామానికి చెందిన గంగాధరి స్వరూప–సైదయ్య దంపతులకు ముగ్గురు కూతుళు కాగా రెండవ కూతురు స్వాతి వివాహం చేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి రావడంతో తమ వంతు సహకారంగా ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా మానవతావాదులు వీరి వివాహానికి సహాయం చేసి ఆడబిడ్డ పెళ్లి ఘనంగా జరగడానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు, ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జర్నలిస్ట్ పుట్ట రాజు, స్వాతి, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ..ప్రభుత్వం పోగానే కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడు..

**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్..**

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో బుధవారం రోజున కాంగ్రెస్ నాయకులతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు. హమీద్ మాట్లాడుతూ అధికారం కోల్పోగానే కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయాడు అనే ఎద్దేవా చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తూ వస్తుంది అది ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు రైతులకు తగిన న్యాయం చేస్తూ రెండు లక్షల వరకు రుణమాఫీ చేశాం రెండు లక్షల పైన ఉన్న వారికి కూడా రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంది, గతంలో ఎన్నడు లేనివిధంగా కాళేశ్వరం నీళ్లు లేకుండా భారతదేశంలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది అన్నారు వడ్ల కొనుగోలు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం అన్నారు. జిల్లా కలెక్టర్ ఎంతో చిత్తశుద్ధితో నిత్యం ప్రజలతో మమేకమైతు ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నారు వారిని దూషించడం కేటీఆర్ కు తగదు కెసిఆర్ కాళ్లు మొక్కితేనే మంచి



కలెక్టర్ అవుతారా? లేకపోతే కాంగ్రెస్ కార్యకర్త అవుతారా మతి భ్రమించి మాట్లాడడం ఇకనైనా మానుకోవాలని కేటీఆర్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, విట్టల్ నాయక్, అజా%శీ%, కొత్తపల్లి రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్, సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్, ప్రసాద్ రావు, అక్కపల్లి బాలయ్య, లచ్చయ్య, నల్ల రాజకుమారు, బంగ్లా రాజు గౌడ్, జంగం రాజు, ప్రవీణ్, లక్కం నాంపల్లి, మాదుగుల మల్లయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు మద్దతు ధర కల్పించాలి.!

**తెలంగాణ పత్రిక ఖమ్మం: తల్లాడ (నవంబర్ 27)**మండల కేంద్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ?7200 ధర రావాలి అని నిర్ణయించారు ఆ ఆధారాలు కూడా రావడం లేదు ఈ సిసిఐ కొనుగోలు కేంద్రాలు రైతుల కోసం కాకుండా దళారుల కోసం ఏర్పడిన ఒక సంస్థల యొక్క తయారైనది అందుకుగాను ఏ ఉద్దేశంతోనే రైతులకు గిట్టుబాటు ధర రావాలని నిర్ణయించబడిందో ఆ రకంగా రావాలని విజ్ఞప్తి చేస్తూ సి సి ఐ అధికారులు జిల్లాలో ఎక్కడైతే ఓపెనింగ్ చేశారో అన్నిటిని ఆన్లైన్ చేశారా వాటన్నిటిని మ్యాన్ రైటింగ్ చేయాలి గతం మూడు రోజుల నుంచి ఆన్లైన్ పనిచేయకపోతే రైతులు ఇబ్బందులకు గురయ్యారు, జిల్లాకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న సీసీఐ అధికారులకు తెలియక పోవడం శోచనీయం ఏప్పుడైతే ఈ సమస్య వచ్చిందో దాన్ని సరి చేయకపోవడం అధికారులు తప్పిదం, అదేవిధంగా వరంగల్ లో ఏదైతే డిక్లరేషన్ ప్రకారం అనేక పంటలకు మద్దతు ధర బోనస్, ఇస్తామని హామీ ఇచ్చారో ఆ విధంగా ఇవ్వాలని



విజ్ఞప్తి చేశారు ఈ సంవత్సరం వర్ష భావం పరిస్థితి తీవ్రమైన వర్షాలు ఉండటం వలన పత్తి రైతుల నష్టం జరిగింది వీరందరికీ బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డం వీర మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవరావు వెంకట్ లాల్, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు జివిఆర్, వి డి సి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు

# గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ప్రజాపాలన కళా యాత్ర..



**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27)** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర తేది 19-11-2024 నుండి 07-12-2024 వరకు 19 రోజులు చేపట్టిన కళా యాత్ర బుధవారం రోజు గ%శీ%భిరావుపేట్ మండల కేంద్రం, సముద్రాలింగాపూర్, నాగంపేట 3 గ్రామాల్లో జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుంది గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది, రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణి%శీ%చాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణి%శీ%చాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరిగింది ప్రభుత్వం ఏర్పడిన మొదటి స%శీ%వత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర, ఈకార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్ , పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలతో కాలనీవాసుల ఆందోళన

**చేగుంట నవంబర్ 27: తెలంగాణ పత్రిక :** చేగుంట మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్ జి ఓ కాలనీకి తోడు సౌకర్యం ఉండేది. రోడ్డును కబ్జా చేశారు. కాలనీవాసులకు వెళ్లడానికి రోడ్డు లేక తమ వాహనాలకు రాక పోకలకు ఇబ్బంది ఏర్పడిందని కాలనీ వాసులు తెలిపారు . కాదని వాసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, చేగుంట లో ఎన్ జి ఓ కాలనీ కి వెల్లే రోడ్డును దౌర్జన్యంగా ఒక వ్యాపారవేత్త లోకల్ లీడర్ల అండదండతో ఆక్రమించి మురికి కాలువపై ఇటీవల అక్రమ నిర్మాణం చేపట్టారు. ఇట్టి విషయం పై కాలనీ వాసులందరూ చేగుంట మేజర్ గ్రామపంచాయతీ ఈవో దృష్టికి తీసుకెళ్లి కాలనీవాసులు రాత పూర్వకంగా రాసి ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణం చేసిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని రోడ్డు మార్గం చూపించాలని పంచాయతీ ఈవో ను కాలనీవాసులు కోరారు. అక్రమార్కులు రోడ్డును ఆక్రమించి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. పంచాయతీ సెక్రటరీ




నరేష్ ఈవో వివరణ కోరగా ,గత పంచాయతీ ఈవోగా పనిచేసిన అధికారి అట్టి నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చారు, ఇప్పుడు నేను కొత్తగా వచ్చాను దీని పైన ఎన్ జి ఓ కాలనీ వాసులు పిర్యాదు మేరకు, సమగ్ర విచారణ జరిపి సంబంధిత మండల అధికారులతో మాట్లాడి ఆక్రమించిన వారిపై తగుచర్యలు తీసుకుంటానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

# పట్టణంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు

బాన్సువాడ ఆర్ సి నవంబర్ 27 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో నిజామాబాద్ నగరంలో న్యాయవాదిపై జరిగిన దాడిని నిరసిస్తూ బుధవారం బాన్సువాడ న్యాయవాదులు విధులను బహిష్కరించారు.

న్యాయవాదిపై జరిగిన దాడి హేయమైన చర్యగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి, రమాకాంత్,లక్ష్మారెడ్డి,అయ్యాల ఆనంద్,మొగులయ్య, ఖలీల్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు పురుగుల అన్నం గతి అవుతుంది

### చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

బాన్సువాడ ఆర్ సి నవంబర్ 27 తెలంగాణ పత్రికనారాయణపేట జిల్లా మగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురైన సంఘటన చాలా బాధాకారం వారం రోజుల్లోనే మూడుసార్లు ఒకే పాటల శాలలో జరగడం మొదటిసారిగా ఫుడ్ పాయిజన్ అయినప్పుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎంఈఓ,మధ్యాహ్నం భోజనం పెట్టె వారిని తొలగించడం జరిగింది మరలా అదే పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో నారాయణపేట జిల్లా కలెక్టర్ డీఈవో మరియు సంబంధిత అధికారులపై చర్య తీసుకోవడం జరిగింది. ఇలాంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు హాస్టల్లో,గురుకులాలలో తరచుగా జరుగుతున్నాయి ఈ విషయంపై స్వయంగా తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి వేములవాడలో జరిగిన బహిరంగ సభలో ప్రభుత్వ పాఠశాలలో,గురుకులాలలో,హాస్టల్లో నాణ్యమైన భోజనం అందడం లేదని చెప్పారు నాసిరకం బియ్యం,కూరగాయలు పెట్టడం వల్లనే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ వార్తలు ప్రతిరోజు పేపర్లో మరియు టీవీల్లో చూస్తున్నానని అంగీకరించారు ఇలాంటి సంఘటన తరచుగా జరుగుతున్నప్పటికీ విద్యాశాఖ మాత్రం సీఎం రేవంత్ రెడ్డి దగ్గరే ఉండడం ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా ఏర్పాటు చేయలేదు రాష్ట్రంలో విద్యార్థులకు ఉడకని అన్నం,బియ్యం లో తెల్లా పురుగులు,కుళ్లిపోయిన కూరగాయలు,కోడి గుడ్లు,పసిపోయిన పప్పు,పాడైపోయిన సాంబారు,ఉకుమ్మ లో ఈగలు,చేట్నీలో బోద్దింకలు కాలం చెల్లిన పదార్థాలు తెలంగాణ లో ఇలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి వంట గదిలో శుభ్రంగా ఉండవు,వంట పాత్ర లు సరిగా కడగారు ఏటుచేసిన అపరిశుభ్రత,దుర్గదం మమ్మల్ని ఎవరు అడుగుతారు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు మేము పెట్టిందే తినాలి



అన్నం పెట్టడమే గొప్పగా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు పేద పిల్లలు కదా పట్టించుకునే వారు కరువయ్యారు విద్యార్థుల ప్రాణాలు పోతున్న అధికారులు మాత్రం కదలడం లేదు వందల సంఖ్యలో విద్యార్థులు హాస్పిటల పాలవుతున్నారు ఇప్పటివరకు కొంత మంది విద్యార్థులు కూడా చనిపోయారు ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తున్న అధికారుల నిర్లక్ష్యం మాత్రం క్లియర్ గా కనిపిస్తా ఉంది పేద విద్యార్థులకు భోజనం పెట్టని ప్రభుత్వం ఎందుకని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు ప్రభుత్వ అధికారుల పిల్లలు,ముఖ్యమంత్రి మరియు మంత్రుల పిల్లలకు ఇలాంటి భోజనమే తింటూన్నారా ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలపై అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాను

## నవాబుపేట స్కూల్ లలో చదువులో తలబడుతున్న విద్యార్థులు.

### అసహనం వ్యక్తం చేసిన కేంద్ర ట్రైని ఐపీఎస్ ఐఏఎస్ అధికారులు.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 28 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల కేంద్రం ఐపీఎస్ ఐఏఎస్ శిక్షణ అధికారులు నవాబుపేట కేంద్రంలోని స్కూళ్లలో పిల్లల నైపుణ్యాన్ని అడిగి తెలుసుకుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల చదువుల తీరును వారు పరిశించి అసహనం వ్యక్తం చేశారు. స్కూళ్లలో పిల్లలకు నాణ్యమైన బోధన అందడం లేదని వారికి సరైన సిద్ధాంతంలో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు చదువులో కూడా చాలా తడబడుతున్నారని వారి హావభావాలు మరియు వారిని అడిగిన చిన్నపాటి ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేకపోతున్నారని బాధపడ్డారు. ఉపాధ్యాయులు శ్రద్ధగా చర్య తీసుకుని పిల్లల భవిష్యత్తు కొరకైన వారు దేశ గౌరవం మరియు విద్యార్థుల,జీవితాలపై ఉపాధ్యాయులు వారి బోధన విధానం పై ఆధారపడి ఉంటుందని విద్యార్థులు కూడా ఇంకాస్త కష్టపడి చదువుకోవాలని మంచి స్థానంలో వారు జీవితంలో స్థిరపడాలని తెలియజేశారు. అటు హైస్కూల్లో గాని ఇటు కేజీబీవీ స్కూల్లో గాని విద్యార్థుల విద్య అంతంత మాత్రంగానే కనిపిస్తుందని వాళ్లకు అర్థమైందని అసహనం వ్యక్తం చేశారు.

# ఓ ఎమ్మెల్యే గారు తులం బంగారం ఏది...!

### సీఎంఆర్ చెక్కుల పంపిణీలో ఓ మహిళ నుండి ఎదురైన ప్రశ్న

### దృశ్యం కవర్ చేస్తున్న విలేకరిపై దుర్భాసులాడిన ఓ కాంగ్రెస్ జిల్లా నాయకుడు..

**తెలంగాణ పత్రిక: ఖమ్మం: కొనిజర్ల (నవంబర్ 27)** ఓ ఎమ్మెల్యే గారు తులం బంగారం ఏది... తనికళ్లలో ఓ మహిళ ప్రశ్నించింది ఎన్నికలకు ముందు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారు ఏడాది గడిచినా ఇప్పటివరకు ఇవ్వలేదు ఎప్పుడు ఇస్తారు చెక్కుల పంపిణీదేముంది ఈ చెక్కులు కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఇచ్చారు మీ గొప్పతనం ఏముంది అని ఓ మహిళ ప్రశ్నించింది. కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామంలో రైతు వేదిక వద్ద మంగళవారం జరిగిన సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఓ మహిళ ఎమ్మెల్యేను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మహిళలకు 2500 పెన్షన్ ఇవ్వాలని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నిలదీసినట్టుగా మాట్లాడారు మహిళలు అడక్కపోయినా ఉచిత బస్సుపాస్ పెట్టారని రద్దీ పెరిగినప్పటికీ బస్సులు పెంచకుండా మహిళలు నిత్యం ఘర్షణ పడే విధంగా చేశారని అన్నారు. గర్భిణీ స్త్రీలకు పసిపిల్ల తల్లులకు వృద్ధులకు వికలాంగులకు తీవ్ర అంతరాయం



కలుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఒక్కసారిగా మహిళ నుండి ఎదురైనా పరిణామంతో ఎమ్మెల్యే విస్తుపోయారు ఆ మహిళలను సముదాయిస్తూ అన్ని హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని త్వరలోనే ఇచ్చిన అన్ని హామీలు ప్రభుత్వ నెరవేరుస్తుందని చెపుతుండగా కొనిజర్ల%జ% కాంగ్రెస్ నాయకుడు మహిళను పక్కకు నెట్టారు ఈ మొత్తం దృశ్యాలను కవర్ చేస్తున్న తెలంగాణ పత్రిక విలేకరిని వీడియోలు తీయొద్దంటూ కొనిజర్ల ఓ నాయకుడు అతని అనుచరులు దుర్భాషలాడుతూ వ్యవహరిస్తూ విడియో డిలీట్ చెయ్ నీ బెదిరించారు%స్త్ర% వ్యవహరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ మండల అధ్యక్షులు వద్ద నారాయణ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కోసూరు శ్రీనివాసరావు మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి,ఏనుగు రవీందర్ రెడ్డి

## చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 27 తెలంగాణ పత్రికనిజామాబాద్** జిల్లా బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండల్ లక్ష్మా పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రైతులకి 500 రూపాయల బోనస్ ఇవ్వడం వల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి సీఎం రేవంత్ రెడ్డి బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి చిత్రపటాలకి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోసుల మల్లయ్య,ఎం నర్సింలు, ఎస్.కె ఉ మర్,వి.కృష్ణ,ఎన్ సుమన్,కుర్లెపు సాయిలు,చింత శ్రీనివాస్,చింత గోపాల్,ఎన్ బాలయ్య,గుల్ల పెద్ద రాజు,ఎస్కే కాజ్ గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# మానవత్వాన్ని చాటుకున్న నర్మాల మాజి సర్పంచ్ ఏడబోయిన రాజు..

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు మానవత్వాన్ని చాటుకున్నారు. దుబ్బాక మాచారెడ్డి ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదంలో దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామానికి చెందిన సాయి రోడ్డు ప్రమాదంలో బుధవారం రోజున గాయపడగా స్థానికులు నర్మాల మాజీ సర్పంచ్ రాజుకు సమాచారం అందించడంతో హుటాహుటిన అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించి 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి వెంటనే దుబ్బాక ఏరియా హాస్పిటల్ కు క్షతగాత్రుని తరలించారు. వీరి వెంట నర్మాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరగంటి నర్సింలు గుండెల్లి రాజనర్సు వల్లెపు అనిల్ గోగుల రాజు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 27 తెలంగాణ పత్రిక** కరకగూడెం మండలం నీలాద్రి పేట వలస గిరిజన గుత్తికొయ గ్రామంలో కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను ఏర్పాటు చేయడం జరిగింది.ఆదర్శ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నీలాద్రి పేట గ్రామంలో నివసించే గ్రామస్తులకు దుస్తులు,బెడ్ షీట్స్,చాపలు,వాటర్ బాటిల్స్,డోర్ కర్టెన్స్,బ్యాగులను కరకగూడెం పోలీసులు పంచడం జరిగింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే వలస గుత్తి కోయ గ్రామస్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం,అభివృద్ధి కొరకు పాటుపడాలనే ధ్యేయంతో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ లను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏడూళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు తెలియజేశారు .గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు. అభివృద్ధి



నిరోధకులైన నిషేధిత సిపిఐ మావోయిస్టులకు ఎలాంటి సహాయ,సహకారాలు అందించకూడదని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు వారికి తెలియజేసి ఆ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు తో పాటు కరకగూడెం ఎస్సై రాజేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మంచిర్యాలలో నేడు మినీ జాబ్ మేళా

### - జిల్లా ఉపాధి అధికారి ఎ. రవికృష్ణ

**నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 27 (తెలంగాణ పత్రిక):** మంచిర్యాల పట్టణంలోని మెన్స్ డిగ్రీ కళాశాలలో ఈనెల 28వ తేదీ ఉదయం 10:30 గంటలకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి ఎ. రవి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. హెటెరో ల్యాబ్స్ లిమిటెడ్ - హైదరాబాద్ సంస్థలో ప్రొడక్షన్ విభాగంలో 30 జూనియర్ కెమిస్ట్ / ట్రైనీ (బిఎస్సి కెమిస్ట్రీ / బిఎ / బికాం), 30 జూనియర్ ఆపరేటర్ / ట్రైనీ (ఎస్ ఎస్ సి /ఇంటర్మీడియట్ 30 జూనియర్ ఇంజనీర్ / ట్రైనీ (ఐ.టి.ఐ. -ఫిట్టర్, డిప్లొమా - మెకానికల్ / కిమికల్ / ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్) పోస్టులను భర్తీ చేసేందుకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, 18-26 సంవత్సరాల వయసు కలిగి విద్యార్హత కలిగిన పురుష అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా మున్సిపల్

# అధికారులారా,ఆర్టీసీ అధికారులు పట్టించుకోరు..?

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 27 తెలంగాణ పత్రికకామారెడ్డి** జిల్లా బాన్సువాడ పట్టణ పరిధిలోని బస్టాండ్ లో మాన్ హొూల్ దాదాపు సంవత్సరం నుండి తెరుచుకొని ఉండడం భయాందోళన గురిచేస్తుంది.వేలాది ఆర్టీసీ బస్సులు అటువైపు స్కూల్ కి,కాలేజీ కి వెళ్లే విద్యార్థులు,పాదాచారులు,ద్విచక్ర వాహనాలు ప్రయాణించే రోడ్డు పక్కన మాన్ హొూల్ తెరిచి ఉన్న మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది.రాత్రి సమయంలో మరింత ఇబ్బందికరంగా మారింది మ్యాన్ హొూల్ తీర్చుకుని ఉందన్న విషయం ద్విచక్ర వాహనాలు గమనించక పోతే అంతే సంగతి కాలినడకన వెళ్లే స్థానికులు తరచూ ప్రమాదాలకు గురి అవుతున్నారు ఇటు ఆర్టీసీ అధికారులు కానీ అటు మున్సిపల్ అధికారులు కానీ ఎలాంటి చర్యలు



చేపట్టకుండా చూసీచూడనట్టు వ్యవహరించడం ప్రయాణికులకు గుదిబండగా మారింది తక్షణమే మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## గంభీరావుపేట లో ముఖ్యమంత్రి

# సహాయనిది చెక్కుల పంపిణీ ..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో బుధవారం రోజున కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దేవస్తాని సంతోష్ 60 వేల రూపాయల చెక్కును ఈరవేణి దేవయ్య కు 20వేల చెక్కును పంపిణీ చేశారు చెక్కులు అందుకున్న వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు రాజనర్సు ఎడబోయిన ప్రభాకర్, మల్యాల రాజ్ వీర్ జంగం రాజు అక్క పెల్లి బాలయ్య బంగ్లా రాజు గౌడ్ పెద్దవిని మల్లయ్య ఖలీల్ గౌరీ శంకర్ జంగం రాజు దేశెట్టి రాజశేఖర్, లక్కం నాంపల్లి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన జార్ఖండ్, బిహారకు చెందిన ట్రైని ఐఏఎస్ ల బృందం..

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను జార్ఖండ్, ,బిహారుకు చెందిన ట్రైని ఐఏఎస్ ల బృందం సందర్శించి కళాశాలలో ఉన్నటువంటి ప్రయోగశాలలను, తరగతి గదులను పరిశీలించి విద్యార్థిని విద్యార్థులతో ఇంట్రాక్టై వారి భవిష్యత్తుకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఇంగ్లీష్,కంప్యూటర్ తో పాటు సాంకేతిక పరిజ్ఞానం ఉండాలన్నారు. కళాశాలలో జరిగే జాబు మేళాల గురించి అడిగి ఎన్నికైన విద్యార్థుల వివరాలు తెలుసుకొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ట్రైని ఐఏఎస్ లు ఐదుగురు,వైస్ ప్రిన్సిపల్ డా,,ఎం. ప్రభాకర్ , ఐక్యూ ఏసీ, కోఆర్డినేటర్ డాక్టర్.వై. ఆంజనేయులు,టీఎస్ కేసి కన్వీనర్ డాక్టర్. జె. శ్రవణ్ కుమార్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వి.వాణి,డాక్టర్ ఆదివిష్ణు,



డాక్టర్ కె. వి బిక్షమయ్య, మనోహర్,కృష్ణ ప్రసాద్,శైలజ,దీపిక, భార్గవి,రాములు,మహేష్, జగన్నాథం,శ్రీనివాస్, లక్ష్మీ, లావణ్య, నదీముద్దీన్, కవిత తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో

# యువకుడు ఆత్మహత్య..

(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 27) కామారెడ్డి జిల్లా ఎల్పికొండ మండలం చెందిన నందగిరి భరత్ కుమార్ తండ్రి సత్యనారాయణ వయస్సు 31 సంవత్సరం భరత్ కుమార్ అనే అతడికి 11 నెలల క్రితం పెళ్లి అయింది అయిన కొద్ది రోజుల నుండి అప్పులు మరియు ఆరోగ్య విషయంలో మానసికంగా మనోవేదనకు గురై తరచూ బాధపడుతుండేవాడు అట్టి బాధను భరించలేక నిన్నటి మంగళవారం రోజున పగలు రెండు గంటల సమయంలో మానేరు డ్యామ్ లో దూకి ఆత్మహత్య చేసుకుని పోయాడని మృతిని తల్లి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు

